ఆదివారం
9•6•2019
కరీంనగర్
• వెల. రూ. 8.00
• సంపుటి 8 • సంచిక 345
• పేజీలు : 16 + 16 + 32 పేజీల ఆదివారం అనుబంధం

# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం • మన పత్రిక

WWW. NTNEWS.COM
/NTDAILYONLINE

PUBLISHED FROM KARIMNAGAR I HYDERABAD I WARANGAL I KHAMMAM I NALGONDA I MAHABUBNAGAR I NIZAMABAD





# రైళ్లలో మసాజ్ సేవలు

15-20 రోజుల్లో ప్రారంభం.. దేశ రైల్వే చరిత్రలో ఇదే తొలిసారి



**న్యూఢిల్లీ, జూన్ 8:** రైళ్లలో ప్రయాణించేవారికి త్వరలో మసాజ్ (మర్దన) సేవలు లభించనున్నాయి. భారతీయ రైల్వేల చరిత్రలో ఈ సేవలు అందుబాటులోకి రానుండటం ఇదే తొలిసారి. డెహ్రాడూన్-ఇండోర్ ఎక్స్‌ప్రెస్ (నం. 14317), న్యూఢిల్లీ-ఇండోర్ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ (12416), ఇండోర్-అమృత్‌సర్ ఎక్స్‌ప్రెస్ (19325) సహా ఇండోర్ నుంచి బయలుదేరే 39 రైళ్లలో ఈ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్టు రైల్వే శాఖకు చెందిన ఓ అధికారి శనివారం వెల్లడించారు. పశ్చిమ రైల్వే జోన్‌లోని రత్లాం డివిజన్ నుంచి వచ్చిన ప్రతిపాదన మేరకు 15 నుంచి 20 రోజుల్లో ఈ సేవలు ప్రారంభం కావచ్చని, దీంతో రైల్వేల ఆదాయం పెరుగడంతోపాటు ప్రయాణికుల సంఖ్య కూడా పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి రైలులో మూడు నుంచి ఐదుగురు మసాజ్ చేసే నిపుణులు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఈ సేవలను అందజేస్తారని, తల, పాదాల మసాజ్‌కు రూ.100 చార్జీ వసూలు చేస్తారని ఆ అధికారి వివరించారు.

స్వల్పంగా పెరుగనున్న

# విమాన టికెట్లు

జూలై 1వ తేదీనుంచి అమలు

**న్యూఢిల్లీ:** విమాన ప్రయాణ టికెట్ల ధరలు స్వల్పంగా పెరుగనున్నాయి. విమానయాన భద్రతా రుసుమును (ఏఎస్‌ఎఫ్) స్వల్పంగా పెంచాలని పౌర విమానయాన మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. దేశీయ ప్రయాణికుల నుంచి ప్రస్తుతం రూ.130 వసూలు చేస్తుండగా, ఈ మొత్తాన్ని జూలై 1వ తేదీ నుంచి రూ.150కి పెంచనున్నట్టు అధికారవర్గాలు వెల్లడించాయి. అంతర్జాతీయ ప్రయాణికుల నుంచి ఏఎస్‌ఎఫ్ ప్రస్తుతం రూ.225 (భారత కరెన్సీ ప్రకారం) వసూలు చేస్తుండగా, ఆ మొత్తాన్ని రూ.336కు పెంచాలని నిర్ణయించింది. దేశీయ ప్రయాణికులకు భద్రతా రుసుం వచ్చేనెల 1వ తేదీ నుంచి రూ.150 విధించాలని పేర్కొంటూ శనివారం పౌరవిమానయాన మంత్రిత్వశాఖ ఆదేశాలు జారీచేసింది.

# ధోనీ గ్లోవ్స్.. ఆయన వ్యక్తిగతం

మాకు సంబంధం లేదు ■ భారత సైన్యం స్పష్టీకరణ..



**డెహ్రాడూన్, జూన్ 8:** ఐసీసీ ప్రపంచకప్ – 2019 లో భాగంగా దక్షిణాఫ్రికాతో బుధవారం జరిగిన ఆరంభ మ్యాచ్‌లో టీమిండియా క్రికెటర్ ఎంఎస్ ధోనీ ధరించిన గ్లోవ్స్‌పై భారత ప్యారా రెజిమెంటల్ చిహ్నం (బలిదాన్ బ్యాడ్జ్) ఉండటం వివాదాన్ని సృష్టించిన విషయం తెలిసిందే. ఈ వివాదంపై భారత సైన్యం స్పందించింది. భారత సైన్యం తాలూకు చిహ్నాన్ని కలిగి ఉన్న గ్లోవ్స్‌ను ధరించడం ధోనీ వ్యక్తిగత నిర్ణయమని, ఈ విషయంలో సైన్యం ఏమీ చేయలేదని జీఓసీ ఇన్ చీఫ్, లెఫ్టినెంట్ జనరల్ చెరిశ్ మాథ్‌సన్ శనివారం తెలిపారు. దీనిపై అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసీసీ) మాత్రమే నిర్ణయం తీసుకోగలదని ఆయన స్పష్టం చేశారు. రాజకీయం, మతం, జాతికి సంబంధించిన చిహ్నాలను ఈ విధంగా ప్రదర్శించవద్దని.. ఆ చిహ్నం ఉన్న గ్లోవ్స్‌ను ధోనీ ధరించకుండా చూడాలని ఐసీసీ.. బీసీసీఐని కోరింది.

**ధోనీ నిజమైన దేశభక్తుడు: గిరిరాజ్ సింగ్**

కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్ ధోనీకి అండగా నిలిచారు. 'ధోనీ నిజమైన దేశభక్తుడు. మిగతా సెలబ్రిటీల్లా ఆయన దేశంపై అస్థిరమైన ప్రేమను చూపట్లేదు. దేశ గౌరవం కోసం కట్టుబడి ఉన్నారు' అని పేర్కొన్నారు.



కేరళ గురువాయూర్‌లోని శ్రీకృష్ణుడి ఆలయంలో ప్రధాని మోదీకి పూలతో తులాభారం నిర్వహిస్తున్న దృశ్యం



# ప్రపంచానికి ముప్పుగా.. రాజ్య ఉగ్రవాదం

ఉగ్రవాదంపై ప్రపంచ సదస్సు నిర్వహించాలి ■ మాల్దీవుల పర్యటనలో ప్రధాని మోదీ ఉద్ఘాటన

పలు అంశాలపై ఆ దేశంతో ఒప్పందాలు ■ కొచ్చి-మాల్దీవుల మధ్య తొలిసారిగా నౌకాయానం

**మాలే, జూన్ 8:** మానవాళి ఎదుర్కొంటున్న అతిపెద్ద ముప్పు ప్రభుత్వ ప్రాయోజిత ఉగ్రవాదమని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. పాకిస్థాన్‌పై పరోక్ష విమర్శలు చేసిన మోదీ.. ఉగ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు ప్రపంచ నాయకులందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. ప్రధానిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన మోదీ.. తొలి విదేశీ పర్యటనలో భాగంగా శనివారం మాల్దీవులను చేరుకున్నారు. ఆ దేశపు పార్లమెంట్ 'మజ్లిస్'ను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ భారత్, మాల్దీవుల మధ్యనున్న సంబంధాలు చరిత్రకన్నా పురాతనమైనవని చెప్పారు. మాల్దీవుల్లో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు జరిగిన ప్రయత్నాలకు ప్రతి భారతీయుడు మద్దతిచ్చారని తెలిపారు. ఉగ్రవాదం వల్ల ఏదో ఒక దేశానికి కాకుండా మొత్తం నాగరిక ప్రపంచానికే ముప్పు పొంచి ఉన్నదన్నారు. వాతావరణ మార్పుల వంటి సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రపంచ దేశాలు సదస్సులు, సమావేశాలను నిర్వహించాయని, ఇప్పుడు ఉగ్రవాదం విషయంలో కూడా అలాగే ఒక్కటి కావాలని అన్నారు. ఉగ్రవాదంపై ప్రపంచ సదస్సును నిర్వహించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఉగ్రవాదం అనే ముప్పు మెడ లోతున కాకుండా తలపై నుంచి ప్రవహిస్తున్నదని వ్యాఖ్యానించారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడం, యువత పెడతోవ పట్టకుండా నివారించటం నేడు ప్రపంచ నాయకత్వం ఎదుర్కొంటున్న అసలైన సవాలు అని మోదీ చెప్పారు. హిందూ మహాసముద్రం ప్రాంతంలోనే కాకుండా ఎక్కడైనా సరే ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా రాజీ లేకుండా ఎదుర్కోవాలని ఉభయ దేశాలు విడుదల చేసిన ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నాయి.



మాల్దీవుల పార్లమెంట్‌లో మాట్లాడుతున్న మోదీ

**ఉభయ దేశాల మధ్య ఆరు ఒప్పందాలు**

మాల్దీవుల అధ్యక్షుడు ఇబ్రహీం మొహమ్మద్ సోలీహ్‌తో విస్తృత స్థాయిలో చర్చలు జరిపిన ప్రధాని మోదీ.. ఉభయ దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకునేందుకు ఆరు ఒప్పందాలను చేసుకున్నారు. ఆరోగ్యం, హైడ్రోగ్రఫీ (సముద్రం, దీవుల అధ్యయనం) రంగాల్లో సహకారంపై అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. సముద్ర మార్గంలో ఉభయ దేశాల మధ్య సరుకులు, ప్రయాణికుల రవాణా, మాల్దీవులు, భారత కస్టమ్స్ విభాగాల మధ్య సామర్థ్యం పెంపునకు సహకారం, మాల్దీవుల పౌర అధికారులకు శిక్షణ, సామర్థ్యం పెంపు, భారత నౌకాదళం, మాల్దీవుల జాతీయ రక్షణ దళం మధ్య వైట్ షిప్పింగ్ (వాణిజ్య, సైనికేతర నౌకల)కు సంబంధించిన సమాచారం చేరవేత అంశాలపై ఒప్పందాలు కుదిరాయి. ఇరు దేశాల అధినేతలు మోదీ, సోలీహ్‌లు మాల్దీవుల రక్షణ దళాల కోసం రూపొందించిన శిక్షణ కేంద్రాన్ని, తీర ప్రాంత రాడార్ నిఘా వ్యవస్థను ఆవిష్కరించారు. రాడార్ నిఘా వ్యవస్థను భారత్ నిర్మించింది. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, మాల్దీవుల దక్షిణ భాగంలోని చారిత్రక 'ఫ్రైడే మసీదు' పరిరక్షణకు భారత్ సహకరిస్తుందని తెలిపారు. కొచ్చి (కేరళ), మాల్దీవుల మధ్య ప్రయాణికుల నౌకను నడిపేందుకు అంగీకారం కుదిరిందన్నారు. మాల్దీవుల్లో రుపే కార్డును ప్రారంభించామని, దీంతో ఆ దేశంలో పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. 'సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్' అన్న నినాదం కేవలం భారత్‌కు పరిమితం కాదని, ఇది ప్రపంచమంతటి కోసమని పేర్కొన్నారు. తమ విదేశాంగ విధానానికి ఈ నినాదనమే మూలమని, అందులో భాగంగానే మాల్దీవులకు ప్రాధాన్యమిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా సోలీహ్ మాట్లాడుతూ, 'భారత్‌కు ప్రథమ ప్రాధాన్యం' అన్న తమ దేశ విధానాన్ని పునరుద్ఘాటించారు. భారత్ తమకందించిన ఆర్థిక సహకారం పట్ల ఆయన ధన్యవాదాలు తెలిపారు.



మోదీకి 'రూల్ ఆఫ్ నిషాన్ ఇజ్జుద్దీన్' పురస్కారాన్ని అందజేస్తున్న మాల్దీవుల అధ్యక్షుడు ఇబ్రహీం సొలీహ్

## మోదీకి అత్యున్నత పురస్కారం

మాల్దీవుల అత్యున్నత పురస్కారం 'రూల్ ఆఫ్ నిషాన్ ఇజ్జుద్దీన్'ను ప్రధాని మోదీకి అందజేశారు. విదేశీ ప్రముఖులకు అందజేసే ఈ పురస్కారాన్ని మాల్దీవుల అధ్యక్షుడు ఇబ్రహీం సొలీహ్ మోదీకి బహూకరించారు. కాగా మాల్దీవుల్లో క్రికెట్ అభివృద్ధికి సహకరిస్తామని తెలుపుతూ ప్రధాని మోదీ భారత జాతీయ క్రికెట్ జట్టు సభ్యులు సంతకం చేసిన ఒక బ్యాట్‌ను సొలీహ్‌కు అందజేశారు. ఆ దేశంలో ఒక క్రికెట్ స్టేడియాన్ని నిర్మించే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నామని భారత విదేశాంగ శాఖ తెలిపింది. రెండు రోజుల పర్యటన నిమిత్తం మాల్దీవులకు చేరుకున్న ప్రధాని మోదీకి ఘన స్వాగతం లభించింది. మాలే విమానాశ్రయంలో ఆ దేశ విదేశాంగ మంత్రి అబ్దుల్లా షాహిద్ ప్రధాని మోదీకి స్వాగతం పలికారు. అనంతరం ఆ దేశ సైనిక వందనాన్ని మోదీ స్వీకరించారు. ఇంతకుముందు 2018లో అధ్యక్షుడు సొలీహ్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మోదీ హాజరయ్యారు.

# అంతుబట్టని ప్రజానాడి

లోక్‌సభ ఎన్నికల్లో ప్రజాభిప్రాయాన్ని ఎవరూ సరిగ్గా అంచనా వేయలేకపోయారు

ప్రజలు సానుకూలతకు ఓటేశారు

నాకు వారణాసి, కేరళ రెండూ సమానమే

కేరళలో బీజేపీ అభినందన సభలో మోదీ వ్యాఖ్యలు

**గురువాయూర్, జూన్ 8:** లోక్‌సభ ఎన్నికలకు ముందు ప్రజల మనోభావాలను అంచనా వేయడంలో రాజకీయ పార్టీలు, పండితులు విఫలమయ్యారని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కాషాయ పార్టీపై మరోసారి విశ్వాసముంచిన ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. రెండోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన మోదీ శనివారం మొదటిసారి కేరళ పర్యటనకు వచ్చారు. బీజేపీ కేరళ శాఖ నిర్వహించిన అభినందన సభలో మోదీ మాట్లాడుతూ, ఇటీవల ముగిసిన లోక్‌సభ ఎన్నికలను 'ప్రజాస్వామ్య పండుగ'గా అభివర్ణించారు. ప్రజలు ఏం ఆలోచిస్తున్నారో ఇటు రాజకీయ పార్టీలు, పండితులే కాకుండా సర్వే సంస్థలు కూడా అంచనా వేయలేకపోయాయని చెప్పారు. కానీ ప్రజలు బీజేపీకి సంపూర్ణ మెజారిటీని కట్టబెట్టారని కొనియాడారు. 'ప్రజలు ప్రతికూలతను తిరస్కరించారు.. సానుకూలతను స్వాగతించారు' అనడానికి లోక్‌సభ ఎన్నికలే నిదర్శనమని మోదీ చెప్పారు. ఈ స్ఫూర్తితోనే అందరూ కలిసి నవభారత నిర్మాణానికి కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రధాని, ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ.. దేశంలో ద్వేషాన్ని, అసహనాన్ని వ్యాపింపజేస్తున్నాయంటూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ తాజాగా విమర్శించిన నేపథ్యంలో మోదీ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. 'కేరళ నుంచి పార్లమెంట్‌లో బీజేపీకి ప్రాతినిధ్యం లేకపోయినప్పటికీ నేను ఈ రాష్ట్రంలో పర్యటించడంపై కొందరు ఆశ్చర్యపోయి ఉండవచ్చు. నేను కేరళ వాసులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపేందుకు వచ్చాను. మా పార్టీ ఇక్కడి నుంచి ఒక్క సీటును కూడా గెలువలేదు. అయినప్పటికీ ఎంతో నిబద్ధతతో ఈ రాష్ట్రానికి నా సేవలందిస్తాను.. ఇక్కడి పౌరులతో బంధాన్ని బలపరుచుకుంటాను. నాకు వారణాసి, కేరళ రెండూ సమానమే' అని మోదీ వ్యాఖ్యానించారు.

**నిపా నియంత్రణకు సహకరిస్తాం..**

నిపా వ్యాధి నియంత్రణకు కేంద్రం కేరళతో కలిసి పనిచేస్తున్నదని ప్రధాని తెలిపారు. కేరళ ప్రభుత్వానికి కావల్సిన అన్ని రకాల సహాయాన్ని అందిస్తామని చెప్పారు. మత్స్యకారులు, పశు సంరక్షకుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా ఒక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసిందని చెప్పారు. పశువులలో గాలికుంటు వ్యాధి వంటి వాటిని నిర్మూలించేందుకు దేశవ్యాప్తంగా పశువులకు టీకాలు వేసే కార్యక్రమాన్ని చేపడుతామని ప్రధాని వెల్లడించారు. కేరళ సంప్రదాయ దుస్తులను ధరించి వచ్చిన మోదీ.. అంతకుముందు ప్రముఖ శ్రీకృషుడి (గురువాయూర్) ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయంలో ఆయనకు తులాభారం జరిపారు.ఇందు కోసం ఆలయ అధికారులు క్వింటాలు కమలం పూవులను సమకూర్చారు. అనంతరం మోదీ మాల్దీవుల పర్యటనకు వెళ్లారు.

# 'యోగా' వేదిక రాంచీ

ఈ నెల 21న జార్ఖండ్ రాజధానిలో అంతర్జాతీయ యోగా దినోత్సవం



**నూఢిల్లీ, జూన్ 8:** జార్ఖండ్ రాజధాని రాంచీ ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ప్రధాన వేదిక కానున్నది. ఈ నెల 21న ఇక్కడ జరిగే అధికారిక కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొంటారని ఆయూష్ మంత్రిత్వ శాఖ అధికారులు శనివారం వెల్లడించారు. రాంచీలోని ప్రభాత్ తారా మైదానంలో జరిగే యోగా దినోత్సవంలో సుమారు 30,000 మంది ప్రజలు పాల్గొనున్నట్లు తెలిపారు. జూన్ 13న నిర్వహించే యోగా డే సన్నాహక కార్యక్రమానికి పలువురు ఉన్నతాధికారులతోపాటు పలు యోగా సంస్థలు, శిక్షకులు హాజరవుతారని చెప్పారు. ఇక దేశ రాజధాని ఢిల్లీలోని రాజ్‌పథ్ వద్ద జరిగే యోగా డే ముఖ్య కార్యక్రమాన్ని న్యూఢిల్లీ మున్సిపల్ కౌన్సిల్ ఆయూష్ మంత్రిత్వశాఖతో కలిసి నిర్వహించనున్నది. ఎర్రకోట, నెహ్రూ పార్క్, లోధీ గార్డెన్, తలక్‌తోరా గార్డెన్ వంటి ప్రాంతాల్లోనూ యోగా దినోత్సవాన్ని నిర్వహించనున్నారు. 2015లో ప్రారంభమైన అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ప్రతి ఏటా ఆయూష్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ప్రజా ఆరోగ్యం, సంక్షేమం కోసం నిర్వహించే యోగా దినోత్సవాన్ని సమన్వయంతో భారీ ఎత్తున విజయవంతం చేయాలని అన్ని మంత్రిత్వ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆయూష్ శాఖ సూచించింది. అలాగే 45 నిమిషాల వ్యవధి ఉండే యోగా సాధారణ నియమావళిని తప్పక పాటించాలని పేర్కొంది. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా వేలాది వేదికల్లో నిర్వహించే సామూహిక యోగా కార్యక్రమాల్లో కోట్ల సంఖ్యలో ప్రజలు పాల్గొని యోగా ప్రాముఖ్యాన్ని చాటాలని పిలుపునిచ్చింది. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని యోగా ద్వారా ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని ప్రోత్సహించే మీడియా సంస్థలను 33 అవార్డులతో సత్కరించనున్నట్లు కేంద్ర మంత్రి ప్రకాశ్ జవదేకర్ వెల్లడించారు.

# 2047 వరకు బీజేపీదే అధికారం

కాంగ్రెస్ రికార్డును మోదీ బద్దలుకొడతారు:రామ్‌మాధవ్



**అగర్తలా, జూన్ 8:** ప్రధాని మోదీ కాంగ్రెస్ పాలన రికార్డును బద్దలుకొడతారని, 2047 వరకు బీజేపీదే అధికారమని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రామ్ మాధవ్ అన్నారు. త్రిపురలో శుక్రవారం నిర్వహించిన ఓ సభలో ప్రసంగించిన ఆయన జాతీయవాదం బీజేపీ డీఎన్‌ఏలోనే ఉందన్నారు. ఎన్నికలు జరుగుతున్నా జరగకపోయినా బీజేపీ అంటే జాతీయవాదం, జాతీయవాదం అంటే బీజేపీ అని రామ్ మాధవ్ అభివర్ణించారు. దేశంలో ప్రస్తుతం మోదీ నాయకత్వంలోని బీజేపీ అధికారంలో ఉందని, భవిష్యత్తులోనూ మోదీజీ బీజేపీదే అధికారమన్నారు. 2022 నాటికి నవ భారత నిర్మాణం సాధ్యమవుతుందని, దేశంలో ఇండ్లు, ఉద్యోగాల సమస్య అనేది ఉండదన్నారు. శత స్వాతంత్ర్య దినోత్సవమైన 2047 వరకు బీజేపీ అధికారంలో కొనసాగుతుందని, ప్రపంచ గురువుగా భారత్ అవతరిస్తుందని రామ్ మాధవ్ జోస్యం చెప్పారు.

# ఏబీసీడీ తరహాలో ఓబీసీ వర్గీకరణ!

అత్యంత వెనుకబడిన వర్గాలకు లబ్ధి చేకూర్చడమే లక్ష్యం

జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కేటాయించే అవకాశం

కేంద్ర ఓబీసీ జాబితాను సవరించనున్న రోహిణి కమిషన్

**న్యూఢిల్లీ, జూన్ 8:** వెనుకబడిన వర్గాల్లో (ఓబీసీల్లో) సామాజికంగా అభివృద్ధి చెందిన లేక ఇంకా వెనుకబాటులో ఉన్న కులాలను గుర్తించేందుకు రోహిణి కమిషన్ వాటిని ఏ,బీ,సీ,డీలుగా విభజించే అవకాశం కనిపిస్తున్నది. కేంద్ర జాబితాలోని బీసీలలో ఉప కులాలను వర్గీకరించేందుకు ఏర్పాటైన రోహిణి కమిషన్ ఆయా వర్గాల నుంచి నిరసనలను లేదా అభినందనలను ఎదుర్కోకుండా ఉండేందుకు ఈ మార్గాన్ని ఎంచుకున్నట్టు తెలుస్తున్నది. రిజర్వేషన్లలో సింహభాగాన్ని పొందుతున్న కొన్ని కులాల కారణంగా మరింత వెనుకబాటుకు గురవుతున్న ఇతర బీసీ కులాలను గుర్తించి, వారికి కోటాను నిర్దేశించడమే రోహిణి కమిషన్ లక్ష్యం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఓబీసీలను 'ఏ, బీ, సీ, డీ, ఈ'గాను కర్ణాటకలో '1, 2ఏ, 2బీ, 3ఏ, 3బీ'గా విభజించారు. ఉప కులాలను వర్గీకరించే విషయంలో రోహిణి కమిషన్ ఇదే విధానాన్ని అనుసరించవచ్చని తెలుస్తున్నది.

**అధిక లబ్ధి పొందే కులాల కోటాకు కోత**

ఓబీసీల్లోని అత్యంత వెనుకబాటుకు గురైన కులాలను గుర్తించి, వాటిని గ్రూపులుగా వర్గీకరించి, బీసీలకు కేటాయించిన మొత్తం 27 శాతం రిజర్వేషన్లను ఆయా కులాల జనాభా ప్రాతిపదికన సమానంగా పంపిణీ చేయడం ఈ కసరత్తు వెనుకనున్న లక్ష్యం. ఈ ప్రయత్నం ఫలవంతమైతే జనాభాతో నిమిత్తం లేకుండా రిజర్వేషన్ల పరంగా అధిక లబ్ధి పొందుతున్న కొన్ని కులాల కోటాకు కోత పడే అవకాశం ఉంది. 27 శాతం కోటాలో వీరికి ఒక భాగం మాత్రమే రిజర్వేషన్లు లభించవచ్చు. మిగిలిన కోటాను అత్యంత వెనుకబడిన గ్రూపుల మధ్య విభజించవచ్చు. తద్వారా ఈ అత్యంత వెనుకబడిన గ్రూపులు అభివృద్ధి చెందిన బీసీలతో పోటీ పడరు. ఉపకులాల వర్గీకరణ అభివృద్ధి చెందిన బీసీలలో ఆగ్రహాన్ని కలిగించవచ్చని భావిస్తున్నారు. రాజకీయంగా, ఆర్థికంగా పలుకుబడి కలిగిన ఈ వర్గాల నుంచి వ్యతిరేకత ఎదురుకావచ్చని సమాచారం. ఓ విశ్లేషణ ప్రకారం.. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు, బ్యాంకులు తదితర సంస్థల్లో బీసీలలోని కేవలం పది కులాలకు చెందిన వారే 25 శాతం సదుపాయాలను పొందుతున్నారు. ఇతర 38 కులాలు మరో 25 శాతం, 506 కులాలకు 22 శాతం సదుపాయాలు దక్కుతున్నాయి. 994 కులాలకు కేవలం 2.68 శాతం సౌకర్యాలు లభిస్తుండగా, 983 కులాలకు ఎటువంటి లబ్ధి అందడం లేదు. ఇలా కొన్ని కులాలు మాత్రమే రిజర్వేషన్ కోటా సదుపాయాలను పూర్తిగా పొందుతున్న నేపథ్యంలో రోహిణి కమిషన్ ఆయా కులాల జనాభా ప్రాతిపదికన కేంద్ర జాబితాలోని ఓబీసీలను వర్గీకరించనుంది.



జస్టిస్ రోహిణి

## 'చావు' తెలివితేటలు

- ప్రియుడితో కలిసి స్నేహితురాలిని హత్యచేసిన వివాహిత
- భర్త వేధింపులతో తానే చనిపోయినట్టు నమ్మించేందుకు యత్నం

**ఔరంగాబాద్, జూన్ 8:** భర్తను వదిలేసి ప్రియుడితో వెళ్లాలని ఓ మహిళ నిర్ణయించుకుంది. ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు ప్రియుడితో కలిసి స్నేహితురాలిని హత్యచేసింది. ఆ మృతదేహం తనదేనని, అది ఆత్మహత్య అని అందరినీ నమ్మించి భర్తను ఈ కేసు లో ఇరికించాలని ప్రయత్నించింది. ఇన్ని 'చావు' తెలివితేటలు ప్రదర్శించినా.. చివరికి పోలీసులకు చిక్కింది. ఈ ఘటన మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌లో జరిగింది.. ఔరంగాబాద్‌లోని జాధవ్‌వాడి ప్రాంతానికి చెందిన సోనాలి షిండే (30) కొన్నాళ్లుగా ఛబదాస్ వైష్ణవ్ (26) అనే యువకుడితో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నది. భర్త సదాశివ్ షిండేను అడ్డుతొలిగించుకొని, ప్రియుడితో కలిసి వెళ్లిపోవాలనుకుంది. ప్రణాళిక ప్రకారం.. సోనాలి, వైష్ణవ్ కలిసి గత నెల 24వ తేదీన స్నేహితురాలు రుక్మిన్‌బాయ్ మాలి (31)ని హత్య చేశారు. మృతదేహంపై కిరోసిన్ పోసి నిప్పంటించారు. భర్త వేధింపుల వల్లే తాను ఆత్మహత్య చేసుకుంటున్నట్టు ఓ లేఖను రాసి పెట్టి వెళ్లిపోయారు. సూసైడ్ నోట్ ఆధారంగా సోనాలి భర్త సదాశివ్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే పోలీసులకు సూసైడ్ నోట్‌పై అనుమానం మొదలైంది. మృతదేహం లభించిన రోజు నుంచే రుక్మిన్‌బాయ్ కనిపించడం లేదంటూ ఫిర్యాదు రావడంతో.. పోలీసులు లోతుగా దర్యాప్తు చేయగా అసలు సంగతి బయటపడింది.

# 80 ఏండ్ల అత్తపై కోడలి దాడి!

హర్యానాలో ఘటన.. సీఎం ఆగ్రహం.. నిందితురాలి అరెస్ట్



**మహేంద్రగఢ్ (హర్యానా):** కుటుంబానికి భారంగా మారిందన్న కారణంతో మంచంపై పడుకున్న 80 ఏండ్ల అత్తను జుట్టు పట్టి ఈడ్చి, కొట్టి, దూషించిన ఓ కోడలి దారుణ ప్రవర్తనకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. హర్యానాలోని మహేంద్రగఢ్ జిల్లాలోని నివాజ్‌నగర్ గ్రామానికి చెందిన చాంద్‌బాయిని ఆమె కోడలు కాంతాదేవి దారుణంగా కొడుతున్న దృశ్యాల్ని పొరుగున ఉన్న ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థిని ఫోన్‌తో చిత్రీకరించి సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసింది. ఈ వీడియో రాష్ట్ర ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ దృష్టికి కూడా వెళ్ళింది. 'నాగరిక సమాజంలో ఇలాంటి ప్రవర్తనను సహించేది లేదు. బాధ్యులపై కేసు నమోదుచేసి అరెస్ట్ చేయాలి' అంటూ ఆయన అన్నారు. గాయపడిన చాంద్‌బాయిని పోలీసులు దవాఖానకు తరలించి చికిత్స అందించారు. అలాగే, కాంతాదేవిని అదుపులోకి తీసుకున్నారు. కుటుంబానికి అత్త భారంగామారిందనే కాంతాదేవి ఇలా ప్రవర్తించిందని ఓ పోలీసు అధికారి తెలిపారు.

# నైరుతి వచ్చేసింది



శనివారం ముంబై తీరంలో కమ్ముకున్న మేఘాలు

## వారం రోజుల్లో తెలంగాణకు రుతుపవనాలు

**ప్రత్యేక ప్రతినిధి, నమస్తే తెలంగాణ:** రుతుపవనాలు ఈ నెల 11న తెలుగు రాష్ట్రాల్లోకి ప్రవేశిస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారి రాజారావు తెలిపారు. 11న రాయలసీమ మీదుగా ఏపీలోకి వస్తాయని, 13 లేదా 14న తెలంగాణకు విస్తరిస్తాయని వెల్లడించారు. మరోవైపు శనివారం రాష్ట్రవ్యాప్తంగా వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. తెలంగాణ, ఉత్తర ఇంటీరియర్ కర్ణాటక ప్రాంతాల్లో సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. దీని ప్రభావంతో శనివారం తెల్లవారుజాము నుంచి రాష్ట్రవ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. హైదరాబాద్, సిద్దిపేట, మెదక్, కరీంనగర్, జనగామ, రంగారెడ్డి, నల్లగొండ, గద్వాల, మహబూబ్‌నగర్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం వరకు 5-8 సెం.మీ.ల వరకు వాన కురిసిందని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. మూడు రోజుల పాటు పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వానలు కురుస్తాయన్నారు. గంటకు 30 నుంచి 40 కి.మీ.ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పారు. ఉపరితల ఆవర్తనం వల్ల పలు జిల్లాల్లో పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా తక్కువగా నమోదయ్యాయి. భద్రాచలంలో గరిష్ఠ ఉష్ణోగ్రత 39.2, హన్మకొండలో 38.5, హైదరాబాద్‌లో 34 డిగ్రీలుగా నమోదుకాగా, ఆదిలాబాద్‌లో మాత్రం 44.3 డిగ్రీలు నమోదైంది. అయితే.. నైరుతి రుతుపవనాలు విస్తరించే వరకు ఉత్తర తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వడగాడ్పులు వీచే అవకాశం ఉన్నదని నిపుణులు చెప్తున్నారు.

మూడోపేజీ తరువాయి...

ఈ ఏడాది సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నదని స్పష్టంచేశారు. భారీ వర్షాల నేపథ్యంలో కేరళ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ పలు జిల్లాల్లో ఆరెంజ్ అలర్ట్‌ను జారీ చేసింది. అతిభారీ వర్షాలు కురిసే సమయంలో ఆరెంజ్ అలర్ట్ జారీచేస్తారు. ఆదివారం కొల్లం, అలప్పుళ జిల్లాలకు, సోమవారం తిరువనంతపురం, కొల్లం, అలప్పుళ, ఎర్నాకుళం జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న సమయంలో జారీ చేసే 'ఎల్లో అలర్ట్'ను ఆదివారం ఏడు జిల్లాలకు, సోమవారం ఐదు జిల్లాలకు జారీ చేశారు. ప్రస్తుతం కేరళతోపాటు లక్షదీవులు, మాల్దీవులు, దక్షిణ తమిళనాడులోని కొన్ని ప్రాంతాల్లో రుతుపవనాలు విస్తరించాయని మహాపాత్ర వెల్లడించారు. దీంతో ఆయా ప్రాంతాల్లో శనివారం మంచి వర్షాలు కురిశాయని చెప్పారు. కర్ణాటకలో సోమవారం నుంచి భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే అవకాశం ఉన్నదని పేర్కొన్నారు.

**రైతులకు శుభవార్త..**

నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని దాటి దేశవ్యాప్తంగా ఉన్న రైతులకు శుభవార్తను అందించాయి. మన దేశ వ్యవసాయ రంగానికి అవసరమైన సాగు నీరులో 75 శాతం వర్షాకాలంలోనే సమకూరుతుంది. ప్రత్యామ్నాయ నీటి వనరులు లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ అత్యధికశాతం మంది రైతులు వర్షాధార పంటలే వేస్తుంటారు. ఈ నాలుగు నెలల కాలంలో మంచి వర్షాలు పడితే పంటలు బాగా పండుతాయి. పంట పొలాలు, రైతుల ముఖాలు కళకళలాడుతాయి. అంతేకాదు.. వర్షాకాలం మన దేశ ఆర్థిక వ్యవస్థపై నేరుగా ప్రభావం చూపుతుంది. మన జీడీపీలో వ్యవసాయ రంగానిది ప్రధాన పాత్ర. మంచి వర్షాలు పడి పంటలు బాగా పండితే సంపద సృష్టి జరిగి.. దేశ ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**జూలైలో ఢిల్లీకి..**

రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలతో అల్లాడుతున్న ఉత్తర భారతదేశ రాష్ట్రాల ప్రజలకు మరికొన్ని రోజులు కష్టాలు తప్పేలా లేవు. ప్రస్తుతం రాజస్థాన్‌లో దాదాపు 50 డిగ్రీలు.. మిగతా రాష్ట్రాల్లో 45 డిగ్రీలకు పైనే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. సాధారణంగా దేశరాజధాని ఢిల్లీకి ఏటా జూన్ 29లోగా రుతుపవనాలు చేరుకుంటాయి. అయితే ఈ సారి మరో రెండు రోజులు ఆలస్యం కావొచ్చని ఐఎండీ తెలిపింది. ప్రైవేట్ వాతావరణ అంచనా సంస్థ స్కైమెట్ మాత్రం రుతుపవనాలు వారం ఆలస్యంగా ఢిల్లీకి చేరుకుంటాయని పేర్కొన్నది. దేశ ఆర్థిక రాజధాని ముంబైకి ఈ నెల 14 నాటికి రుతుపవనాలు విస్తరించే అవకాశం ఉన్నదని అంచనావేసింది. మరోవైపు మధ్యప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర, హర్యానా, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌ల్లో రెండురోజులపాటు వడగాడ్పులు వీస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఐఎండీ హెచ్చరించింది.

ఆదివారం
9•6•2019
కరీంనగర్

# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం • మన పత్రిక
WWW. NTNEWS.COM
/NTDAILYONLINE

PUBLISHED FROM KARIMNAGAR | HYDERABAD | WARANGAL | KHAMMAM | NALGONDA | MAHABUBNAGAR | NIZAMABAD




# జెడ్పీలపై గులాబీ జెండా

## మొత్తం 32 జిల్లా పరిషత్ అధ్యక్షస్థానాల్లోనూ టీఆర్ఎస్ అభ్యర్థుల ఎన్నిక



నిజామాబాద్‌లో జెడ్పీ చైర్మన్, వైస్ చైర్‌పర్సన్‌ను ఎన్నుకున్న తరువాత నిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో నృత్యాలు చేస్తున్న టీఆర్ఎస్ కార్యకర్తలు

### అన్నిస్థానాల్లోనూ ఏకగ్రీవాలే

- వైస్ చైర్మన్లు, కో ఆప్షన్ సభ్యులుకూడా
- పరిషత్ చరిత్రలో రికార్డు
- మూడోసారి జెడ్పీచైర్‌పర్సన్‌గా సునీతామహేందర్‌రెడ్డి రికార్డు
- రాష్ట్రంలో ముగిసిన ఎన్నికల కోడ్

**టీఆర్ఎస్** విజయాల పరంపర జెడ్పీ ఎన్నికలతో ఉన్నత శిఖరాన్ని చేరింది. జిల్లా పరిషత్ చైర్మన్ల ఎన్నికల్లో గులాబీ జెండా రెపరెపలాడింది. అన్నీ జెడ్పీలను ఏకగ్రీవంగా గెల్చుకున్న గులాబీదండు సరికొత్త రికార్డు సృష్టించింది. శనివారం నిర్వహించిన జెడ్పీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కో ఆప్షన్ సభ్యుల ఎన్నికలో ప్రతిపక్షాలు పూర్తిగా చేతులెత్తేశాయి. తమ అభ్యర్థులను పోటీకి కూడా నిలబెట్టలేకపోయాయి. ఈ ఎన్నిక కోసం ఉదయం నిర్వహించిన ప్రత్యేక సమావేశాలకు పలుచోట్ల కాంగ్రెస్, బీజేపీ డుమ్మా కొట్టాయి.

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:**

రాష్ట్రంలోని జిల్లా పరిషత్‌లన్నింటిపైనా గులాబీ జెండా రెపరెపలాడింది. 32 జెడ్పీ అధ్యక్ష పీఠాలను ఏక్రగీవంగా గెలుచుకొని టీఆర్ఎస్ కొత్త రికార్డు సృష్టించింది. 32 జెడ్పీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కో ఆప్షన్ సభ్యుల పదవులను ఏమాత్రం పోటీలేకుండా ఏకగ్రీవంగా కైవసం చేసుకున్నది. అటు ఉమ్మడి రాష్ట్రంలోనూ.. ఇటు తెలంగాణలోనూ ఒకేపార్టీ అన్ని జెడ్పీలను కైవసం చేసుకోవడం ఇదే ప్రథమం. శనివారం ఉదయం 32 జిల్లా పరిషత్తుల్లో కో ఆప్షన్ సభ్యుల ఎన్నికకు నామినేషన్లు స్వీకరించిన రిటర్నింగ్ అధికారులు.. సాయంత్రం మూడు గంటల కల్లా జెడ్పీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక ప్రక్రియను ముగించారు. ప్రతి జెడ్పీకి ఇద్దరు కో ఆప్షన్ సభ్యులను ఎన్నుకున్నారు. జిల్లా కలెక్టర్లు రిటర్నింగ్

మిగతా 4వ పేజీలో



### ఇది ప్రజావిజయం

అఖండ విజయం అందించిన ప్రజలు, ఓటర్లు, కార్యకర్తలకు సీఎం కేసీఆర్ ధన్యవాదాలు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:**

పంచాయతీరాజ్ సంస్థల్లో అనితర సాధ్యమైన రీతిలో అద్భుతమైన విజయాలను సాధించిన మండల ప్రజాపరిషత్, జిల్లా ప్రజాపరిషత్ సభ్యులకు, అధ్యక్షులకు ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు శుభాకాంక్షలు తెలిపారు. విశేషమైన కృషిచేసి పార్టీకి అఖండ విజయం సాధించిపెట్టిన టీఆర్ఎస్ కార్యకర్తలకు ఆయన అభినందనలు తెలియజేశారు. ఇంత పెద్దఎత్తున గెలుపును అందించిన ప్రజలకు, ఓటర్లకు ధన్యవాదాలు చెప్పారు. ఇది ప్రజా విజయమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

### పరిషత్ ఎన్నికల్లో సరికొత్త చరిత్ర

అన్నిచోట్లా ప్రజల ఆశీర్వాదం మాకే

పదవుల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు పెద్దపీట 4

టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



### విధేయతకు పట్టం

జెడ్పీ చైర్‌పర్సన్లుగా నలుగురు మాజీ ఎమ్మెల్యేలు

సామాజికవర్గాలకు సముచిత స్థానం

ఎంపిక కసరత్తుపై కేటీఆర్‌కు సీఎం కేసీఆర్ ప్రశంసలు 4

• రుతురాగం



# నైరుతి వచ్చేసింది

### కేరళను తాకిన రుతుపవనాలు

రాష్ట్రవ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు

- 13 లేదా 14న తెలంగాణలో ప్రవేశించే అవకాశం
- పలు జిల్లాల్లో తగ్గిన పగటి ఉష్ణోగ్రత
- మూడు రోజులపాటు పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు
- హైదరాబాద్ వాతావరణకేంద్రం వెల్లడి

**న్యూఢిల్లీ, జూన్ 8:**

దేశంలో వర్షాకాలం మొదలైంది. నైరుతి రుతుపవనాలు శనివారం కేరళను తాకాయి. దేశంలోని అత్యధిక ప్రాంతాలు కరువు కోరల్లో చిక్కుకొని విలవిలలాడుతున్న వేళ.. భూగర్భ జలాలు అడుగంటి కనీసం తాగునీరు దొరుకక కోట్ల మంది ప్రజలు అల్లాడుతున్న సమయాన రుతుపవనాలు చల్లని గాలులను, వర్షాలను మోసుకొచ్చాయి. ఉష్ణోగ్రతలు దాదాపు 50 డిగ్రీలకు చేరడంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలకు ఊరటనిస్తూ నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని దాటాయి. రుతుపవనాలు ఈ రోజు కేరళ తీరాన్ని తాకాయని భారత వాతావరణ శాఖ(ఐఎండీ) డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్ర ప్రకటించారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయని చెప్పారు. మరో రెండు రోజులపాటు వర్షాలు కొనసాగుతాయన్నారు. భారీ నుంచి అతిభారీ వర్షాలు పడొచ్చని హెచ్చరించారు. ఆ తర్వాత క్రమంగా ఇతర రాష్ట్రాలకు విస్తరిస్తాయని చెప్పారు. దేశవ్యాప్తంగా

మిగతా 2వ పేజీలో

# మాజీ సైనికుడి భూమికి ఎసరు

**ధర్మగంట**

కబ్జాకోరుకు పట్టా ఇచ్చిన వనపర్తి అధికారులు

రికార్డుల ప్రక్షాళనలో రద్దు చేసినా హక్కుదారుకు పట్టాచేయకుండా కాలయాపన

**దేశ రక్షణ** కోసం పనిచేసిన ఓ మాజీ సైనికుడి కుటుంబంపట్ల కూడా రెవెన్యూ అధికారులు కనికరం చూపడంలేదు. మాజీ సైనికుడు తిప్పయ్యకు ప్రభుత్వం అసైన్ చేసిన భూమిని తన పేరిట రికార్డుల్లో ఎక్కించాలని ఆయన కూతురు చేసిన విన్నపాలు అరణ్యరోదనలుగానే మిగిలిపోతున్నాయి. అసైన్‌కమిటీ తీర్మానాలకు విరుద్ధంగా.. సదరు భూమిని ఆక్రమించినవారి పేరిట పట్టాచేశాడో ఓ ప్రబుద్ధుడు. అయితే, భూరికార్డుల ప్రక్షాళనలో ఈ విషయాన్ని గుర్తించిన తాసిల్దార్ ఆక్రమణదారుడికి చేసిన పట్టాను రద్దుచేసినప్పటికీ.. ఇప్పటికీ మాజీ సైనికుడి కుమార్తె సరోజ పేరిట మార్పిడి చేయలేదు. దీంతో ఆమె 'ధర్మగంట'ను ఆశ్రయించారు.

వివరాలు 5వ పేజీలో




### నేడు ఎంసెట్ ఫలితాలు

మధ్యాహ్నం 12 గంటలకు విడుదలచేయనున్న విద్యామండలి చైర్మన్ పాపిరెడ్డి

టీఎస్ఎంసెట్ అధికారిక వెబ్‌సైట్‌తోపాటు www.ntnews.com లోనూ ఫలితాలు 10



మంత్రిగా ప్రమాణం చేస్తున్న సుచరిత

### ఏపీ హోం మంత్రిగా సుచరిత

దళిత మహిళకు పట్టం

25మంది మంత్రుల ప్రమాణం

ఐదుగురికి డిప్యూటీ సీఎం హోదా

బుగ్గన రాజేంద్రనాథ్‌కు ఆర్థికశాఖ

బొత్స సత్యనారాయణకు మున్సిపల్, పట్టణాభివృద్ధి 12






# దయ్యాలు వేదాలు వల్లించినట్టే..

**రేవంత్, విశ్వేశ్వర్‌రెడ్డిని ఎంతకు కొన్నారు?**

- ఫిరాయింపులను మొదలు పెట్టిందే మీరు
- ప్రజాస్వామ్యం గురించి మాట్లాడేది మీరా?
- టీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు వస్తామంటే చేర్చుకోరా?
- కాంగ్రెస్‌పై టీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్
- టీఆర్‌ఎస్‌లో విలీనాలు రాజ్యాంగబద్ధమేనని వ్యాఖ్య

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** ప్రజాస్వామ్యం గురించి కాంగ్రెస్ నేతలు మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉంటుందని, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని రద్దుచేసి ఎమర్జెన్సీ విధించింది కాంగ్రెస్ పార్టీయేనని టీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యం గురించి కాంగ్రెస్ నేతలు పెడ బొబ్బలు పెట్టడం హాస్యాస్పదమని, రాజకీయ పార్టీల్లో చేరికలు కొత్తగా జరుగుతున్నట్లుగా వారు మాట్లాడటం విడ్డూరంగా ఉన్నదని విమర్శించారు. 'ఆయారాం, గయారాం' సంస్కృతిని ప్రవేశపెట్టిందే కాంగ్రెస్ అని, పార్టీలు మారేలా నాయకులను ప్రోత్సహించడాన్ని మొదలు పెట్టింది ఆ పార్టీయేనని నిప్పులు చెరిగారు. తెలంగాణభవన్‌లో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ వికృత కార్యకలాపాలు తెలంగాణ ప్రజల అనుభవంలోనే చాలా ఉన్నాయన్నారు. 1971లో తెలంగాణ ప్రజాసమితి పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసుకున్న విషయాన్ని తెలంగాణ ప్రజలు మరువలేదన్నారు. 2004లో టీఆర్‌ఎస్‌తో పొత్తు పెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగానికి విరుద్ధంగా, మూడింట రెండొంతుల మెజార్టీ లేకుండా 26 మంది టీఆర్‌ఎస్ ఎమ్మెల్యేల్లో 10 మందిని కాంగ్రెస్‌లో కలిపేసుకున్నది నిజం కాదా? అని నిలదీశారు. దీనిపై ఆనాడు తాము కూడా స్పీకర్‌కు ఎంత మొర పెట్టుకున్నా పట్టించుకున్నారా? ఇటీవల ముగిసిన అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలకు ముందు టీఆర్‌ఎస్ ఎంపీని, ఎమ్మెల్సీలను కాంగ్రెస్‌లో చేర్చుకోలేదా? అప్పుడు వారితో రాజీనామా చేయించారా? అని ప్రశ్నించారు. వీరందరికీ స్వయంగా రాహుల్‌గాంధీయే కాంగ్రెస్ కండువాలను కప్పిన విషయాన్ని కేటీఆర్ గుర్తుచేస్తూ.. టీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలకు వెల్‌కమ్ అంటూ కాంగ్రెస్ నేత దిగ్విజయ్‌సింగ్ ప్రకటించడం సరియైనదేనా, వారు చేస్తే ఒప్పు.. మేము చేస్తే తప్పా? అంటూ నిలదీశారు. రాజకీయ నాయకులు పార్టీలు మారడం ప్రజాస్వామ్యంలో కొత్త కాదని, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టీఆర్‌ఎస్‌లో చేరడంలో చట్ట విరుద్ధమైనది, రాజ్యాంగ విరుద్ధమైనది ఏమైనా ఉంటే ప్రశ్నించవచ్చని కేటీఆర్ పేర్కొంటూ.. పార్టీల మార్పు రాజ్యాంగంలోనే స్పష్టంగా ఉందని, స్పీకర్ బులిటెన్‌లో కూడా అదే చెప్పారని గుర్తుచేశారు. ఏదైనా మాట్లాడే ముందు కాంగ్రెస్ నేతలు ముందూ వెనకా చూసుకోవాలని, వారు ఎక్కడ ధర్నాలుచేసినా కాంగ్రెస్ అరాచకాలను ప్రజలు ఎన్నటికీ మరువరని అన్నారు. ఏపీలో 23 మంది వైసీపీ ఎమ్మెల్యేలను టీడీపీలో చేర్చుకున్నప్పుడు కాంగ్రెస్ నాయకులు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. రాజ్యాంగానికి, చట్టానికి వ్యతిరేకంగా ఫిరాయింపులు జరిగితే స్పీకర్‌తోపాటు కోర్టును ఆశ్రయిస్తామని కాంగ్రెస్ నేతలు ఇప్పటికే ప్రకటించడాన్ని కేటీఆర్ గుర్తుచేస్తూ.. అక్కడే తేల్చుకుందామన్నారు. శాసనసభలో ఒక పార్టీకి చెందిన ఎమ్మెల్యేల్లో మూడింట రెండొంతుల మంది పార్టీ మారితే ఏం జరుగుతుందో తెలుసుకోవాలని కాంగ్రెస్ నేతలకు సూచించారు. ఒకవేళ టీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు ఎవరైనా కాంగ్రెస్‌లో చేరుతామంటే ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వద్దంటాడా?, టీడీపీ నుంచి చేరిన రేవంత్‌రెడ్డితో రాజీనామా చేయించకుండానే ఆయనకు కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని ఎందుకిచ్చారు.. రేవంత్‌తోపాటు విశ్వేశ్వర్‌రెడ్డిని, యాదవరెడ్డిని ఎంతకు కొనుగోలు చేశారు? అని కేటీఆర్ కాంగ్రెస్ నేతలను ప్రశ్నించారు. పశ్చిమ బెంగాల్‌లో 40 మంది తృణమూల్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తనకు టచ్‌లో ఉన్నట్టు లోక్‌సభ ఎన్నికల సందర్భంగా చెప్పిన ప్రధాన మంత్రి నరేంద్రమోదీ.. వారిలో ముగ్గురిని బీజేపీలో చేర్చుకోవడం రాజ్యాంగబద్ధమేనా? అని నిలదీశారు. టీఆర్‌ఎస్‌లో చేరికలను భూతద్దంలో చూపుతున్నారని, అన్ని ఎన్నికల్లో ఏకపక్షంగా టీఆర్‌ఎస్‌ను ఆశీర్వదిస్తున్న ప్రజలే రాష్ట్రంలో ప్రతిపక్షం ఉండకూడదని తీర్పు ఇస్తున్నారని కేటీఆర్ తెలిపారు.



శనివారం తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న టీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. చిత్రంలో ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, ఎమ్మెల్సీలు ఎం శ్రీనివాస్‌రెడ్డి, నవీన్‌కుమార్

# పరిషత్ ఎన్నికల్లో సరికొత్త చరిత్ర

**అన్ని చోట్లా ప్రజల ఆశీర్వాదం మాకే • బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు పెద్దపీట**

**టీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు**

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** పరిషత్ ఎన్నికల్లో టీఆర్‌ఎస్ సరికొత్త చరిత్ర సృష్టించిందని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు చెప్పారు. ఈ ఎన్నికల్లో సామాజిక సమతుల్యతకు టీఆర్‌ఎస్ పెద్దపీట వేసిందన్నారు. తెలంగాణభవన్‌లో శనివారం ఆయన ఎమ్మెల్యేలు మాగంటి గోపీనాథ్, అరికెపూడి గాంధీ, గణేశ్ గుప్తా, ఎమ్మెల్సీలు ఎం శ్రీనివాస్‌రెడ్డి, నవీన్‌కుమార్, టీఎస్‌టీఎస్సీ చైర్మన్ చిరుమళ్ల రాకేశ్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి గట్టు రాంచందర్‌రావుతో కలిసి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని మొత్తం 32 జెడ్పీలనూ కైవసం చేసుకున్న టీఆర్‌ఎస్.. ఎంపీపీ అధ్యక్షుల ఎన్నికల్లో 85% సీట్లను గెలిచి కొత్త చరిత్ర సృష్టించిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కొన్ని సీట్లు రాగానే టీఆర్‌ఎస్‌కు తామే ప్రత్యామ్నాయం అని చెప్పుకున్న రెండు ప్రధాన పార్టీలకు పరిషత్ ఎన్నికల్లో ఘోర పరాభవం తప్పలేదని, కొన్ని జిల్లాల్లో టీఆర్‌ఎస్ క్లీన్‌స్వీప్ చేసిందని పేర్కొన్నారు. 32 జెడ్పీల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు 17 చైర్మన్ పదవులతోపాటు 23 వైస్ చైర్మన్ పదవులు ఇవ్వడం ద్వారా బడుగు, బలహీనవర్గాల పట్ల టీఆర్‌ఎస్ తన చిత్తశుద్ధిని చాటుకుందన్నారు. ఎదిగిన కొద్దీ ఒదిగి ఉండాలని, అణుకువతో మెలగాలని సీఎం కేసీఆర్ ఎప్పుడూ చెప్తుంటారని, ఆయన తరఫున టీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులందరికీ మరోసారి ఇదే విజ్ఞప్తిచేస్తున్నానని తెలిపారు. తెలంగాణ ఏర్పాటయ్యాక అధికార వికేంద్రీకరణకు పెద్దపీట వేసి ప్రజల ఆకాంక్షల మేరకు 33 జిల్లాలను ఏర్పాటు చేసుకున్నామన్నారు. 32 జిల్లాల్లోనూ టీఆర్‌ఎస్‌ను ఆశీర్వదించి ఘన విజయాన్ని అందించిన ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కో-ఆప్షన్ సభ్యులుగా ఎన్నికైన వారితోపాటు ఈ విజయానికి దోహదపడిన కార్యకర్తలకు, సోషల్ మీడియా వారియర్స్‌కు అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో కొత్త పంచాయతీరాజ్ చట్టాన్ని అమలుచేయాల్సిన బాధ్యత జెడ్పీ చైర్మన్లు, వైస్‌చైర్మన్లు, మండల పరిషత్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, పంచాయతీల సర్పంచ్‌లు, వార్డుసభ్యులపై ఉన్నదన్నారు.

## 32 జిల్లాల జెడ్పీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కో ఆప్షన్ సభ్యుల జాబితా

| జిల్లా | జెడ్పీ చైర్మన్ | వైస్ చైర్మన్ | కో ఆప్షన్ సభ్యులు |
|---|---|---|---|
| ఆదిలాబాద్ | రాథోడ్ జనార్దన్ | ఆరె రాజన్న | అబ్దుల్ అమ్జద్, తాహేర్‌బిన్ సలాం |
| కుమ్రంభీంఆసిఫాబాద్ | కోవ లక్ష్మి | కోనేరు కృష్ణ | అబు తాలిబ్, సిద్ధిఖీ మహమూద్ |
| నిర్మల్ | కే విజయలక్ష్మి | సగర భాయి | సుభాష్‌రావు, రఫీక్ అహ్మద్ |
| మంచిర్యాల | నల్లాల భాగ్యలక్ష్మి | సత్యనారాయణ | షేక్ నయీం పాషా, ఎండీ అజహర్ |
| కరీంనగర్ | కే విజయ | పేరాల గోపాల్‌రావు | షుక్రుద్దీన్, షబ్బీర్ పాషా |
| రాజన్న సిరిసిల్ల | న్యాలకొండ అరుణ | సిద్ధం వేణు | ఎండీ అహ్మద్, చాంద్‌పాషా |
| జగిత్యాల | దావ వసంత | హరిచరణ్‌రావు | ఎండీ సలీం, ఎండీ సుభాన్ |
| పెద్దపల్లి | పుట్టా మధు | రేణుక | ఎండీ సలావుద్దీన్, ఎం దివాకర్ |
| నిజామాబాద్ | దాదన్నగారి విఠల్‌రావు | రజిత యాదవ్ | ఎండీ సిరాజ్, ఎఏ మొయిజ్ |
| కామారెడ్డి | దఫేదార్ శోభారాజు | ప్రేమ్‌కుమార్ | అబ్దుల్ మాజీద్, మొయినుద్దీన్ |
| ఖమ్మం | లింగాల కమల్‌రాజు | మరికంటి దానమ్మ | ఎండీ షరీఫ్, సయ్యద్ రసూల్ |
| భద్రాద్రి కొత్తగూడెం | కోరం కనకయ్య | చంద్రశేఖర్‌రావు | ఎండీ షరీఫ్ అహ్మద్, సయ్యద్ రసూల్ |
| వరంగల్ అర్బన్ | డాక్టర్ సుధీర్‌కుమార్ | గజ్జెల శ్రీరాములు | ఎండీ జుబేదా, ఎస్కే ఉస్మాన్ |
| వరంగల్ రూరల్ | గండ్ర జ్యోతి | ఆకుల శ్రీనివాస్ | ఎస్కే నబీ, ఎండీ సర్వర్ |
| ములుగు | కుసుమ జగదీశ్ | నాగజ్యోతి | వలీఅబీ, రియాజ్ మీర్జా |
| జయశంకర్ భూపాలపల్లి | జక్కు శ్రీ హర్షిణి | కల్లెపు శోభ | అబ్దుల్ రహీం, ఎండీ యాకూబ్ |
| మహబూబాబాద్ | ఏ బిందు | వెంకటేశ్వర్‌రెడ్డి | ఎండీ ఖాసీం, ఎస్కే యాకూబ్ పాషా |
| జనగామ | పాగాల సంపత్‌రెడ్డి | భాగ్యలక్ష్మి | ఎండీ గౌస్ పాషా, ఎండీ మదార్ |
| సిద్దిపేట | వేలేటి రోజారాణి | రాజిరెడ్డి | సయ్యద్ సలీం, సయ్యద్ రహీం |
| మెదక్ | ఆర్ హేమలత | లావణ్యారెడ్డి | ఎండీ మన్సూర్, సయ్యద్ యూసఫ్ |
| సంగారెడ్డి | మంజుశ్రీ జైపాల్ | ప్రభాకర్ | ముస్తఫా, మహమ్మద్ అలీ |
| నల్లగొండ | బండ నరేందర్‌రెడ్డి | ఇరిగి పెద్దయ్య | ఎండీ మోసీన్ అలీ, జాన్‌శాస్త్రి |
| యాదాద్రి భువనగిరి | ఎలిమినేటి సందీప్‌రెడ్డి | ధారావత్ బిక్కునాయక్ | ఎండీ ఖలీల్, జోసఫ్ |
| సూర్యాపేట | గుజ్జ దీపిక | వెంకట నారాయణగౌడ్ | ఎస్కే జానీమియా, ఎస్కే ఇమ్రాన్ |
| రంగారెడ్డి | తీగల అనితారెడ్డి | గణేశ్ ముదిరాజు | ఎండీ అక్బర్ అలీ, ఎండీ ముజీబీర్ |
| మేడ్చల్ మల్కాజిగిరి | శరత్‌చంద్రారెడ్డి | బెస్త వెంకటేశ్ | ఎండీ గౌస్, ఎండీ జహీర్ |
| వికారాబాద్ | పట్నం సునీతారెడ్డి | విజయ్‌కుమార్ | అజీం, హఫీజ్ |
| మహబూబ్‌నగర్ | స్వర్ణ సుధాకర్‌రెడ్డి | జీ యాదయ్య | అన్వర్ హుస్సేన్, ఎండీ అల్లావుద్దీన్ |
| వనపర్తి | లోకనాథ్‌రెడ్డి | వామన్‌గౌడ్ | ఎండీ ఉస్మాన్, మునీరుద్దీన్ |
| నారాయణపేట | వనజ | సురేఖ | ఎండీ వహీద్, తాజుద్దీన్ |
| నాగర్‌కర్నూల్ | పెద్దపల్లి పద్మావతి | ఠాకూర్ బాలాజీసింగ్ | మతీన్ అహ్మద్, అబ్దుల్ హమీద్ |
| జోగుళాంబ గద్వాల | సరిత | సరోజనమ్మ | ఇసాక్, ఇమాం సాహెబ్ |

## 32 జిల్లా పరిషత్‌ల చైర్మన్లు



రాథోడ్ జనార్దన్ ఆదిలాబాద్ | కోవ లక్ష్మి కుమ్రంభీంఆసిఫాబాద్ | కే విజయలక్ష్మి నిర్మల్ | నల్లాల భాగ్యలక్ష్మి మంచిర్యాల | కే విజయ కరీంనగర్ | న్యాలకొండ అరుణ రాజన్న సిరిసిల్ల | దావ వసంత జగిత్యాల | పుట్టా మధు పెద్దపల్లి

దాదన్నగారి విఠల్‌రావు నిజామాబాద్ | దఫేదార్ శోభారాజు కామారెడ్డి | లింగాల కమల్‌రాజు ఖమ్మం | కోరం కనకయ్య భద్రాద్రి కొత్తగూడెం | డాక్టర్ సుధీర్‌కుమార్ వరంగల్ అర్బన్ | గండ్ర జ్యోతి వరంగల్ రూరల్ | కుసుమ జగదీశ్ ములుగు | జక్కు శ్రీ హర్షిణి జయశంకర్ భూపాలపల్లి

ఏ బిందు మహబూబాబాద్ | పాగాల సంపత్‌రెడ్డి జనగామ | వేలేటి రోజారాణి సిద్దిపేట | ఆర్ హేమలత మెదక్ | మంజుశ్రీ జైపాల్ సంగారెడ్డి | బండ నరేందర్‌రెడ్డి నల్లగొండ | ఎలిమినేటి సందీప్‌రెడ్డి యాదాద్రి భువనగిరి | గుజ్జ దీపిక సూర్యాపేట

తీగల అనితారెడ్డి రంగారెడ్డి | శరత్‌చంద్రారెడ్డి మేడ్చల్ మల్కాజిగిరి | పట్నం సునీతారెడ్డి వికారాబాద్ | స్వర్ణ సుధాకర్‌రెడ్డి మహబూబ్‌నగర్ | లోకనాథ్‌రెడ్డి వనపర్తి | వనజ నారాయణపేట | పెద్దపల్లి పద్మావతి నాగర్‌కర్నూల్ | సరిత జోగుళాంబ గద్వాల

### ముహూర్తం



సూర్యోదయం: 5.45 గంటలకు



సూర్యాస్తమయం: 6.46 గంటలకు

వికారినామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మరుతువు, జ్యేష్ఠమాసం, శుక్లపక్షం సప్తమి, తదుపరి అష్టమి, నక్షత్రం: మఖ మధ్యాహ్నం 3.50 వరకు తదుపరి పుబ్బ, అమృతఘడియలు: మధ్యాహ్నం 1.35 నుంచి 3.11 వరకు, రాహుకాలం: సాయంత్రం 5.08 నుంచి 6.46 వరకు, దుర్ముహూర్తం: సాయంత్రం 5.02 నుంచి 5.54 వరకు, వర్జ్యం: రాత్రి 11.20 నుంచి 12.56 వరకు, తదుపరి తె. 4.36 నుంచి ఉదయం 6.12 వరకు.

### లోకం పోకడ





గంట మసాజ్‌కు సరిపడే ప్రయాణానికి ఒక టిక్కెట్ ఇవ్వండి!

# విధేయతకు పట్టం

**జెడ్పీ చైర్‌పర్సన్లుగా నలుగురు మాజీ ఎమ్మెల్యేలు**

**సామాజిక వర్గాలకు సముచిత స్థానం • ఎంపిక కసరత్తుపై కేటీఆర్‌కు సీఎం కేసీఆర్ ప్రశంసలు**

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్‌ల ఎన్నికల్లో పార్టీ విధేయులకు టీఆర్‌ఎస్ పెద్దపీట వేసింది. ఉద్యమకారులకు ప్రాధాన్యం కల్పించింది. పరిపాలనలో అనుభవానికి అవకాశమిచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా శనివారం జెడ్పీ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ల ఎన్నిక పూర్తయింది. 32 జిల్లాల్లో చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్లుగా మొత్తం 64 పోస్టులకుగాను 40 స్థానాలను బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు కేటాయించారు. ఇందులో 17 చైర్‌పర్సన్ పదవులను బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు కేటాయించారు. వైస్ చైర్‌పర్సన్ల పదవి ఏ వర్గానికి రిజర్వ్ కాకపోయినప్పటికీ.. 23 జెడ్పీల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు కట్టబెట్టారు. ఇలా బడుగు బలహీనవర్గాలకు పెద్దపీట వేసి వారిపట్ల టీఆర్‌ఎస్‌కు ఉన్న చిత్తశుద్ధిని మరోసారి చాటుకున్నది. జెడ్పీ చైర్‌పర్సన్లలో బీసీలకు ఏడు సీట్లు కేటాయించారు. ఇందులో మున్నూరుకాపులు ముగ్గురు, గౌడ కులస్థులు ఇద్దరు, పద్మశాలీ, కురుమ కులాలకు చెందిన ఒక్కొక్కరు ఉన్నారు. ఎస్సీల్లో ఆరుగురికి అవకాశం కల్పించగా వీరిలో ముగ్గురు మాల, ముగ్గురు మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారున్నారు. ఎస్టీల్లో నలుగురికి అవకాశం ఇవ్వగా వీరిలో ఇద్దరు లంబాడ, ఒకరు కోయ, ఒకరు గోండు సామాజిక వర్గానికి చెందిన వారున్నారు. వైస్‌చైర్‌పర్సన్లలో బీసీలకు ఏకంగా 16 మందికి అవకాశం, ఎస్సీల్లో ఐదుగురు, ఎస్టీల్లో ఇద్దరికి అవకావం కల్పించగా తొమ్మిది మందికి ఓసీలకు అవకాశమిచ్చారు.

**కేటీఆర్‌కు సీఎం కేసీఆర్ ప్రశంసలు**

జెడ్పీ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్‌ల ఎంపికకు సంబంధించిన గత మూడు రోజులుగా టీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కసరత్తు జరిపారు. మంత్రులు, ఎమ్మెల్యేల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని దాదాపు అన్ని జెడ్పీ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్‌లకు సంబంధించిన ఎంపికపై ఏకాభిప్రాయం వచ్చేలా చర్యలు తీసుకున్నారు. ఆయా జిల్లాల పరిధిలోని మంత్రులు కేటీఆర్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సారి సాధ్యమైనంత ఎక్కువ మంది బడుగు, బలహీనవర్గాలకు, ఉద్యమకారులకు అవకాశం ఇవ్వాలన్న పార్టీ ఆలోచన మేరకు అభ్యర్థులను ఎంపిక చేయాల్సి ఉంటుందని చర్చల సందర్భంగా కేటీఆర్ సదరు మంత్రులు, ఎమ్మెల్యేలకు సూచించారు. దీంతో గత ఒకటిన్నర దశాబ్దాలుగా పార్టీ కోసం పనిచేస్తున్న కార్యకర్తలు, నాయకులు ఎవరైనా జెడ్పీటీసీ సభ్యులుగా గెలిచి ఉంటే వారి వివరాలు ఇవ్వాలని కేటీఆర్ మంత్రులకు ప్రత్యేకంగా సూచించారు. ఈ మేరకు పలు జిల్లాల్లో ఉద్యమ నేపథ్యం కలిగి, పార్టీలో కొనసాగుతున్న పలువురి నాయకులకు జెడ్పీ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ పదవులు దక్కేలా చర్యలు తీసుకున్నారు. ములుగు జిల్లాకు చెందిన కుసుమ జగదీశ్, నల్లగొండ జిల్లాకు చెందిన బండ నరేందర్‌రెడ్డి, వరంగల్ అర్బన్‌కు చెందిన డాక్టర్ సుధీర్‌కుమార్, ఆదిలాబాద్‌కు చెందిన రాథోడ్ జనార్దన్ ఉద్యమకారుల కోటాలో చైర్‌పర్సన్ పదవులను దక్కించుకున్నారు. కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న రాజన్న సిరిసిల్ల జిల్లాలో విద్యార్థి నాయకుడు సిద్ధం వేణు జెడ్పీ వైస్‌చైర్మన్‌గా అవకాశం దక్కింది. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని, అందరికి న్యాయం చేసేలా అభ్యర్థులను ఎంపిక చేసిన కేటీఆర్‌ను సీఎం కేసీఆర్ ప్రత్యేకంగా అభినందించారు.

**అనుభవానికే పట్టం..**

గతంలో ఎమ్మెల్యేలుగా పనిచేసిన వారికి పరిపాలనలో వారికున్న అనుభవం, పార్టీకి వారు చేసిన సేవలను దృష్టిలో పెట్టుకొని జెడ్పీ చైర్‌పర్సన్‌లుగా అవకాశం కల్పించారు. ఆసిఫాబాద్ ఎమ్మెల్యేగా పనిచేసిన కోవా లక్ష్మికి కుమ్రంభీం ఆసిఫాబాద్ జెడ్పీ చైర్‌పర్సన్‌గా, మంథని ఎమ్మెల్యేగా పనిచేసిన పుట్ట మధుకర్‌కు పెద్దపల్లి జెడ్పీ చైర్మన్‌గా, ఇల్లెందు ఎమ్మెల్యేగా పనిచేసిన కోరం కనకయ్యకు కొత్తగూడెం జెడ్పీ చైర్మన్‌గా, గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన స్వర్ణాసుధాకర్‌రెడ్డికి మహబూబ్‌నగర్ జెడ్పీ చైర్‌పర్సన్‌గా, రంగారెడ్డి జిల్లాకు రెండుసార్లు జెడ్పీ చైర్‌పర్సన్‌గా పనిచేసిన పట్నం సునీతా మహేందర్‌రెడ్డికి వికారాబాద్ చైర్‌పర్సన్‌గా అవకాశం కల్పించారు.



శనివారం ఆదిలాబాద్ జెడ్పీ చైర్మన్‌గా ఎన్నికైన రాథోడ్ జనార్దన్‌ను అభినందిస్తున్న టీఆర్‌ఎస్ కార్యకర్తలు

# జెడ్పీలపై గులాబీ జెండా

ఐదోపేజీ తరువాయి...

అధికారులుగా వ్యవహరించారు. అన్ని జెడ్పీల్లో చైర్మన్లతోపాటు వైస్ చైర్మన్లు, కో ఆప్షన్ సభ్యులను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం విశేషం.

**ప్రతిపక్షాలు గైర్హాజర్**

రెండుమూడు మినహా చాలా జెడ్పీల్లో కాంగ్రెస్, బీజేపీ సభ్యులు సమావేశాలకు హాజరుకాలేదు. జెడ్పీ చైర్మన్ల ఎన్నికకు ప్రత్యేక సమావేశాన్ని శనివారం ఉదయం నిర్వహించనున్నట్టు శుక్రవారమే జిల్లా అధికారులు జెడ్పీటీసీలకు సమాచారమిస్తూ నోటీసులు జారీచేశారు. ఈ సమావేశానికి కాంగ్రెస్, బీజేపీ సభ్యులు దూరంగా ఉన్నారు. మెజార్టీ స్థానాలు టీఆర్‌ఎస్ సభ్యులే గెలువడంతో.. వారి అవసరం లేకుండాపోయింది. కోరం ఉండటంతో ఎన్నికల అధికారులు ప్రతిపక్ష సభ్యులు రాకపోయినా, సమావేశం నిర్వహించి.. జెడ్పీ చైర్మన్లు, వైస్‌చైర్మన్లు, కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక ప్రక్రియను పూర్తిచేశారు.

**మూడోసారి జెడ్పీ చైర్‌పర్సన్‌గా సునీతారెడ్డి**

జెడ్పీ చైర్మన్ల ఎన్నికల్లో అన్ని సామాజికవర్గాలకు న్యాయంచేస్తూ టీఆర్‌ఎస్ నిర్ణయం తీసుకున్నది. పార్టీలో, ఉద్యమంలో కీలకపాత్ర పోషించినవారికి ఈసారి జెడ్పీల్లో అవకాశం కల్పించారు. ఎన్నిక సమావేశానికి ముందు జెడ్పీ చైర్మన్ అభ్యర్థులను పార్టీ ఇంచార్జిలు, మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రకటించారు. ఏకగ్రీవ తీర్మానంతో చైర్మన్లను ఎన్నుకున్నారు. ఈసారి పలువురు చైర్మన్లు రికార్డు సాధించారు. పట్నం సునీతారెడ్డి మూడోసారి జెడ్పీ చైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. గతంలో ఉమ్మడి రంగారెడ్డి జెడ్పీ చైర్‌పర్సన్‌గా రెండుసార్లు పనిచేసిన సునీతారెడ్డి.. ఈసారి వికారాబాద్ చైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు.

**జెడ్పీ చైర్మన్లుగా మాజీ ఎమ్మెల్యేలు**

పలువురు మాజీ ఎమ్మెల్యేలకు జెడ్పీ చైర్మన్ పదవి వరించింది. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా మాజీ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్‌గా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్టా మధుకర్, భద్రాద్రి కొత్తగూడెం జెడ్పీ చైర్మన్‌గా మాజీ ఎమ్మెల్యే కోరం కనకయ్య, మహబూబ్‌నగర్ జెడ్పీ చైర్‌పర్సన్‌గా మాజీ ఎమ్మెల్యే స్వర్ణ సుధాకర్‌రెడ్డి ఎన్నికయ్యారు. మరోవైపు మంచిర్యాల జెడ్పీ చైర్‌పర్సన్‌గా మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు సతీమణి నల్లాల భాగ్యలక్ష్మి ఎన్నికయ్యారు. రంగారెడ్డి జెడ్పీ చైర్మన్‌గా మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి కోడలు తీగల అనితారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జెడ్పీ చైర్మన్‌గా మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తనయుడు శరత్ చంద్రారెడ్డి, యాదాద్రి భువనగిరి జెడ్పీ చైర్మన్‌గా హోంశాఖ మాజీ మంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి కుమారుడు సుధీర్‌రెడ్డి ఎన్నికయ్యారు. నిజామాబాద్ జెడ్పీ చైర్మన్‌గా దాదన్నగారి విఠల్‌రావుకు అవకాశం లభించింది.

**నాడు వైస్‌చైర్మన్లు.. నేడు చైర్మన్లు**

గతంలో ఉమ్మడి జిల్లాల్లో వైస్ చైర్మన్లుగా వ్యవహరించినవారికి కూడా ఈసారి పదవులు దక్కాయి. తెలంగాణ ఉద్యమ సమయంలో కరీంనగర్ జెడ్పీ వైస్ చైర్మన్‌గా ఉన్న డాక్టర్ సుధీర్‌కుమార్ ఈసారి వరంగల్ అర్బన్ జెడ్పీ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఇప్పటి వరకు కరీంనగర్ జెడ్పీ వైస్‌చైర్మన్‌గా ఉన్న రాయిరెడ్డి రాజిరెడ్డి ఈసారి హుస్నాబాద్ జెడ్పీటీసీ సభ్యుడిగా గెలిచి సిద్దిపేట జెడ్పీ వైస్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా వ్యవహరించిన బండ నరేందర్‌రెడ్డి ప్రస్తుతం నల్లగొండ జెడ్పీ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. వరంగల్ కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్‌గా వ్యవహరించిన గండ్ర జ్యోతి ప్రస్తుతం వరంగల్ రూరల్ జెడ్పీ చైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. జ్యోతి భర్త గండ్ర వెంకటరమణారెడ్డి భూపాలపల్లి ఎమ్మెల్యేగా ఉన్నారు. వనపర్తి మున్సిపల్ కార్పొరేషన్ వైస్ చైర్మన్‌గా ఉన్న లోకనాథ్‌రెడ్డికి ఈసారి వనపర్తి జెడ్పీ చైర్మన్‌గా అవకాశం దక్కింది.

**జెడ్పీల్లో ఉన్నత విద్యావంతులు**

మహబూబాబాద్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన అంగోతు బిందు అతి చిన్న వయస్సున్న చైర్మన్‌గా రికార్డు సాధించారు. ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ అక్క కూతురైన బిందు బీటెక్ పూర్తిచేశారు. 23 ఏండ్లకే జెడ్పీ చైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. జయశంకర్ భూపాలపల్లి జెడ్పీ చైర్మన్‌గా ఇన్ఫోసిస్ ఉద్యోగి, ఉన్నత విద్యావంతురాలు జక్కు శ్రీహర్షిణి ఎన్నికయ్యారు. వీరిద్దరూ ఈ జెడ్పీటీసీ ఎన్నికలతోనే రాజకీయ రంగప్రవేశం చేశారు. అంతకుముందు ఇన్ఫోసిస్‌లో ఉద్యోగం చేస్తున్న శ్రీహర్షిణి కాటారం జెడ్పీటీసీ నుంచి విజయం సాధించి, జెడ్పీ పీఠాన్ని దక్కించుకున్నారు.

**ముగిసిన పరిషత్ ఎన్నికల ప్రక్రియ**

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా నిర్వహించిన పరిషత్ ఎన్నికల ప్రక్రియ ముగిసింది. గత నెలలో మూడు విడుతలుగా పరిషత్ ఎన్నికలకు పోలింగ్ నిర్వహించారు. ఓట్ల లెక్కింపు ఈ నెల నాలుగున చేపట్టారు. ప్రస్తుత పరిషత్ సభ్యుల పదవీకాలం వచ్చేనెల 4వ తేదీ వరకు ఉన్నప్పటికీ.. పరిషత్ సభ్యులు, మండల పరిషత్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, జిల్లా పరిషత్ చైర్మన్లు, వైస్‌చైర్మన్లు, కో ఆప్షన్ సభ్యులను ఎన్నుకున్నారు. శనివారం జిల్లా పరిషత్ చైర్మన్ల ఎన్నికతో పరిషత్ పోరు ముగిసినట్లైంది. అయితే ఎంపీపీ ఎన్నికలు కొన్నిచోట్ల వాయిదా పడటంతో.. ప్రత్యేక సమావేశం నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలిచ్చింది. రాష్ట్రంలో జెడ్పీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, మెజార్టీ మండలాల అధ్యక్ష, ఉపాధ్యక్షులు, కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక పూర్తి కావడంతో పరిషత్ ఎన్నికలు ముగిసిపోయాయి.

## రాష్ట్రంలో ముగిసిన ఎన్నికల కోడ్

**వరుస** ఎన్నికలతో గత కొన్ని నెలలుగా రాష్ట్రంలో అమలులో ఉన్న ఎన్నికల కోడ్ శనివారంతో ముగిసింది. రాష్ట్రంలో జిల్లా పరిషత్ ఎన్నికల ఫలితాలు వెలువడిన నేపథ్యంలో ఎన్నికల కోడ్ ముగిసిందని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యదర్శి అశోక్ కుమార్ ప్రకటించారు. వాస్తవానికి రాష్ట్రంలో నవంబర్ నెల నుంచి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నది. గత డిసెంబర్ ఏడో తేదీన శాసనసభ ఎన్నికలు ముగిసిన తర్వాత కొద్దిరోజులు మాత్రమే ఎన్నికల కోడ్ అమలులోలేదు. ఆ తర్వాత జనవరిలో గ్రామపంచాయతీ ఎన్నికలు, ఏప్రిల్‌లో లోక్‌సభ ఎన్నికలు, మేలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు, తాజాగా జెడ్పీ చైర్మన్ల ఎన్నికలు వరుసగా జరుగడంతో ఎన్నికల కోడ్ చాలాకాలంపాటు అమలులో ఉన్నది. ఆరునెలలుగా ఏదో ఒకతీరులో కోడ్ అమలులో ఉండటం వల్ల రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి విధాన ప్రకటనలు చేయడానికి, నిర్ణయాలు తీసుకోవడానికి వీలుకాలేదు. శనివారం జిల్లా పరిషత్ చైర్మన్ల ఫలితాలు వెలువడటంతో స్థానికసంస్థల ఎన్నికల ప్రక్రియ పరిసమాప్తమైంది. దీంతో ఎన్నికల కోడ్ ముగిసినట్టు అధికారులు ప్రకటించారు.

మీ వద్ద ఉన్న సమాచారాన్ని పంపించాల్సిన చిరునామాలు

ధర్మగంట
నమస్తే తెలంగాణ,
8-2-603/1/7,8,9
రోడ్డు నంబర్ 10, బంజారాహిల్స్,
హైదరాబాద్-500034.
పై అడ్రస్‌కు పోస్టుద్వారా పంపించండి.

Whatsapp No.
9346979997

dharmaganta@ntnews.com
అడ్రస్‌కు ఈ-మెయిల్ చేయండి.

స్థానిక నమస్తే తెలంగాణ కార్యాలయంలో వివరాలు అందించండి.

/NTDAILYONLINE

# 37 ఎకరాలు మాయం

## చిన్నోడి వాటాను కూడా పెద్దోడికి రాసేశారు

వారసులందరి సంతకాలు లేకుండానే పట్టా • ఫిర్యాదుచేసి మూడేండ్లయినా పట్టించుకోని అధికారులు

కాళ్లరిగేలా తిరుగుతున్నా కనికరించలేదు • ఇప్పటికైనా న్యాయంచేయాలంటున్న బాధితులు ఆనందం, బాల్‌రెడ్డి

గతంలోనే పట్టాచేశారంటున్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట తాసిల్దార్

**ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 37 ఎకరాల భూమిని రికార్డుల్లో మాయంచేశారు రెవెన్యూ అధికారులు. తమ్ముడి వాటాకు రావాల్సిన భూమిని కూడా అతనికి తెలియకుండానే.. అతని సంతకం లేకుండానే.. అన్నపేరిట పట్టాచేశారు. తనకు జరిగిన అన్యాయం గురించి తాసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్‌కు మూడేండ్లుగా ఫిర్యాదుల మీద ఫిర్యాదులు చేస్తున్నా.. ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నా.. ఏ ఒక్కరూ పట్టించుకోకపోవడంతో రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం శివంగాళపల్లి గ్రామానికి చెందిన బాధితుడు పుట్ట ఆనందం, ఆయన కుమారుడు పుట్ట బాల్‌రెడ్డి 'ధర్మగంట'ను ఆశ్రయించారు.**

**కోనరావుపేట:** రాజన్నసిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం శివంగాళపల్లి గ్రామానికి చెందిన పుట్ట భూమయ్యకు సర్వేనంబర్లు 24, 78, 79, 80, 81, 82, 83లలో మొత్తం 75 ఎకరాల భూమి ఉండేది. భూమయ్యకు ముగ్గురు కొడుకులు పుట్ట హన్మయ్య, పుట్ట రామయ్య, పుట్ట ఆనందం ఉన్నారు. రెండో కుమారుడు రామయ్య కోనరావుపేట మండలం కనగర్తి గ్రామానికి ఇల్లరికం వెళ్లారు. దీంతో భూమయ్య మిగతా ఇద్దరు కుమారులు హన్మయ్య, ఆనందంకు తన 75 ఎకరాల భూమిని 1975వ సంవత్సరంలో సమానంగా పంచి ఇచ్చారు. ఆనందం అక్కడే కొన్ని రోజులు వ్యవసాయంచేశారు. 1986లో తండ్రి భూమయ్య చనిపోయిన తర్వాత ఆస్తి విషయమై కుటుంబంలో తగాదాలు తలెత్తడంతో ఆనందం వేములవాడ మండలం రుద్రవరం గ్రామానికి వలసవెళ్లారు. ఈ నేపథ్యంలో శివంగాళపల్లిలో ఉన్న హన్మయ్య రెవెన్యూ అధికారులకు డబ్బులు ఇచ్చి.. తండ్రి భూమయ్య పేరిట ఉన్న మొత్తం 75 ఎకరాల భూమిని తమ పేరు మీద పట్టాచేయించుకున్నారు. అనంతరం ఆ భూమిని క్రమంగా తన కుటుంబసభ్యుల పేరిట మార్చుతూ వచ్చారు. ఈ విషయం ఆలస్యంగా గుర్తించిన ఆనందం, ఆయన కుమారుడు బాల్‌రెడ్డి నివ్వెరపోయారు. తమ వాటాకు వచ్చే 37 ఎకరాలను ఎలా వారికి పట్టాచేస్తారని, తమకు న్యాయంచేయాలని రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. గత మూడేండ్లుగా పలుమార్లు కోనరావుపేట తాసిల్దార్‌తోపాటు సిరిసిల్ల ఆర్డీవోకు, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదులు అందజేశారు. కోనరావుపేట తాసిల్దార్‌కు 2017 ఏప్రిల్ 6, 2017 ఆగస్టు 23, 2018 మే 4 తేదీల్లోనూ, సిరిసిల్ల ఆర్డీవోకు 2018 జూలై 4వ తేదీన, కలెక్టర్‌కు 2018 జూన్ 18న ఫిర్యాదులు ఇచ్చినట్టు బాధితులు పేర్కొన్నారు. అయినప్పటికీ ఫలితం లేకపోవడంతో బాధితుడు ఆనందం 'ధర్మగంట'ను ఆశ్రయించారు.

### గతంలోనే పట్టా మార్చారు



పుట్ట అనందం పేరు మీద ఉన్న భూమి 1979లో పట్టా మార్పిడి జరిగింది. అప్పటిదాకా ఆనందంకానీ, ఆయన కొడుకుకానీ మోఖా మీద లేరు. అదే సర్వేనంబర్లలో భూమి ఇతరుల పేరు మీద ఉన్నది. అప్పటి రికార్డులను పరిశీలించాం. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యను తెలుకొని పూర్తి నివేదికను ఇస్తాం. అప్పటి రికార్డులకు సంబంధించిన జిరాక్స్ కాపీలను కూడా కార్యాలయం నుంచి అందిస్తాం.

- తెలగ రమేశ్‌బాబు, తాసిల్దార్, కోనరావుపేట

### న్యాయం చేయండి



మా నాన్న ఆనందంకు రావాల్సిన వాటా భూమి 37 ఎకరాలను మా పెద్దనాన్న హన్మయ్య కబ్జాచేశారు. మాకు తెలియకుండానే, మా సంతకం లేకుండానే రెవెన్యూ అధికారులు వారికి పట్టాచేశారు. దీనిపై మూడేండ్ల క్రితమే ఫిర్యాదుచేసినా అధికారులు పట్టించుకోలేదు. పైరవీకార్ల అండతోనే రెవెన్యూ అధికారులు మాకు అన్యాయంచేశారు. మా తాత భూమయ్య పేరు మీద ఉన్న 1బీ, పహాణీ రికార్డుల జిరాక్స్ కాపీలను అందించాలని అర్జీ పెట్టుకున్నా.. ఇప్పటివరకు వాటిని కూడా ఇవ్వలేదు. ఇప్పటికైనా అధికారులు మాకు న్యాయంచేయాలి.

- పుట్ట బాల్‌రెడ్డి, శివంగాళపల్లి, కోనరావుపేట మండలం

GITAM INSTITUTE OF MEDICAL SCIENCES AND RESEARCH
GITAM (DEEMED TO BE UNIVERSITY)
Rushikonda ,Visakhapatnam-530045,Andhra Pradesh, India. Mob.: 9848253126
Applications are invited for the following positions in GITAM Institute of Medical Sciences and Research (GIMSR) Medical College and Hospital.
MEDICAL FACULTY
Professor / Associate Professor / Assistant Professor / Senior & Junior Residents / Tutors in all **Clinical Specialities and Pre & Para Clinical Departments**.
***Qualification:*** As per the Medical Council of India Regulations.
PARAMEDICAL STAFF
Nurses for ICUs, Operation Theatres, Critical Care and other services.
***Qualification:*** BSc / GNM with minimum 2 years experience.
ADMINISTRATIVE STAFF
Front office Staff experienced in Medical Records, Insurance and other services.
Attractive Salary for deserving candidates who are having relevant qualification with experience
For details and online application visit **www.cats.gitam.edu/career/openings**
*Last Date for submission of online application 24-06-2019*
Registrar

MOFPI
MINISTRY OF FOOD PROCESSING INDUSTRIES GOVERNMENT OF INDIA
सत्यमेव जयते
IIFPT
INDIAN INSTITUTE OF FOOD PROCESSING TECHNOLOGY
(Ministry of Food Processing Industries, Government of India)
Pudukkottai Road, Thanjavur - 613 005, Tamil Nadu ▪ director@iifpt.edu.in
Moving towards **"Institute of National Importance"** status through Act of Parliament
ADMISSIONS 2019 - 20

| B.Tech | M.Tech | M.Tech | M.Tech | Ph.D | Ph.D |
|---|---|---|---|---|---|
| Food Technology | Food Process Engineering | Food Science and Technology | Food Safety & Quality Assurance | Food Process Engineering | Food Science and Technology |

Selection Criteria: All India Rank of JEE (Main)-2019 Paper-I through Institute Online Counselling System.
Selection Criteria:
**M.Tech:** IIFPT entrance exam and UG marks.
**Ph.D:** IIFPT entrance exam and Personal interview.
Academic programmes are approved by AICTE and affliated with Tamil Nadu Agricultural University
Last date B.Tech: 27.06.2019 M.Tech & Ph.D: 16.07.2019
Application forms & prospectus are available online @ www.iifpt.edu.in
DIRECTOR

# మాజీ సైనికుడి భూమికి ఎసరు

కబ్జాకోరుకు పట్టా ఇచ్చిన వనపర్తి అధికారులు • రికార్డుల ప్రక్షాళనలో రద్దుచేసినా హక్కుదారుకు పట్టాచేయకుండా కాలయాపన



బాధితురాలు సరోజ

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** వనపర్తి జిల్లా అమరచింత మండలం నందిమళ్ల గ్రామానికి చెందిన మాజీ సైనికుడు, దళితుడు తిప్పయ్యకు గతంలో ప్రభుత్వం సర్వేనంబర్ 225లో నాలుగున్నర ఎకరాల భూమిని అసైన్‌చేసింది. అప్పటినుంచి ఈ భూమిని తిప్పయ్య కుటుంబమే అనుభవిస్తున్నది. 1989లో తిప్పయ్య, ఆ మరుసటి సంవత్సరం ఆయన భార్య చనిపోవడంతో ఈ భూమిని తన పేరిట రికార్డుల్లో ఎక్కించి.. పట్టాదారు పాస్‌పుస్తకం ఇవ్వాలని వారి ఏకైక కుమార్తె సరోజ రెవెన్యూ అధికారులకు దరఖాస్తుచేసుకున్నారు. కానీ, ఆమె పేరిట ఇప్పటివరకూ పట్టాచేయలేదు. ఈ నేపథ్యంలో ఇదే భూమిపైకన్నేసిన బాల్‌రెడ్డి అనే వ్యక్తి ఆయన భార్య పేరున పట్టా చేయించుకోవడానికి ఈ భూమిని కబ్జాచేశాడు. అయితే, 2013లో అసైన్‌కమిటీ బాల్‌రెడ్డి భార్య అనసూయమ్మ పేరున భూమి ఇవ్వకూడదని తీర్మానించింది. ఆనాడు స్థానిక ఎమ్మెల్యేతోసహా కమిటీలో ఉన్న ఇతర సభ్యులంతా తీర్మానంపై సంతకాలుచేశారు. అయినప్పటికీ, రెవెన్యూ అధికారులు అడ్డదారుల్లో బాల్‌రెడ్డి భార్య పేరిట పట్టాచేశారు. ఈ విషయాన్ని భూరికార్డుల ప్రక్షాళనలో గుర్తించిన అప్పటి తాసిల్దార్ పాండ్‌నాయక్.. బాల్‌రెడ్డి భార్య అనసూయమ్మ పేరున ఉన్న పట్టాను రద్దుచేశారు. ఈ భూమిపై వివాదం వచ్చినప్పుడు 2013లోనే అప్పటి తాసిల్దార్ రాజేందర్‌గౌడ్.. నక్షా ప్రకారం పంచనామా నిర్వహించి, ఈ భూమి తిప్పయ్య కుటుంబానిదేనని తేల్చారు. కానీ ఇప్పటివరకు ఈ భూమిని తిప్పయ్య కూతురు సరోజ పేరున రికార్డుల్లోకి ఎక్కించలేదు. ఈ భూమిని ఆక్రమించిన బాల్‌రెడ్డి.. తాము భూమిని దున్నుకోవడానికి వెళ్తే దౌర్జన్యంచేస్తున్నాడని, కొట్టడానికి వస్తున్నాడని సరోజ ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఈ భూమికి సంబంధించిన రికార్డుల గురించి వాకబుచేస్తే మండల కార్యాలయంలో అన్ని కాలిపోయాయని, రికార్డులులేవని 2017లో తాసిల్దార్ బాధితులకు మెమో ఇచ్చారు. తాసిల్దార్ కార్యాలయంలో రికార్డులులేకపోతే.. డివిజనల్ కార్యాలయం లేదా జిల్లా కార్యాలయం నుంచి రికార్డులు తెప్పించి పరిశీలించవచ్చు. లేదా స్థానికంగా గ్రామంలో 2013లో జరిగిన విచారణ ప్రకారంగానైనా అసైన్‌పట్టా ఇవ్వవచ్చు. కానీ రెవెన్యూ అధికారులు ఇవేమీచేయడంలేదు. ఆర్డీవోకు, స్థానిక ఎమ్మార్వోకు ఎన్నిసార్లు వినతిపత్రాలు ఇచ్చినా ప్రయోజనం లేకుండా పోయిందని, స్థానిక వీఆర్వో తమకు సహకరించడంలేదని బాధితులు వాపోతున్నారు. తాసిల్దార్ చెప్పినా వీఆర్వో వినడం లేదంటున్నారు. స్థానిక రెవెన్యూ అధికారులు న్యాయంచేయకపోవడంతో దళిత మహిళ సరోజ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

APEX Educational Services
T NEWS
TELANGANA'S
GOLDEN EDUCATION FAIR - 2019
A MUST ATTEND EVENT FOR ASPIRING STUDENTS
AT NIZAM COLLEGE GROUNDS, HYDERABAD.
FREE ENTRY
TIME 10AM - 7PM
నేడు మరియు రేపు మాత్రమే
విద్యార్థులు, తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకు సోమవారం సాయంత్రం 7:00 గంటల వరకు కొనసాగింపు
COMPLETED SSC / INTER / DEGREE
NEXT ఏంటీ?
THE ANSWER TO YOUR EDUCATIONAL QUERIES END HERE...
» SSC, ఇంటర్, డిగ్రీ తర్వాత ఏ కోర్స్ చేస్తే బాగుంటుంది?
» ఇంజనీరింగ్‌లో కాలేజీ మరియు బ్రాంచ్ ఎంపికలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏంటి?
» ఎంసెట్ వెబ్ ఆప్షన్స్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏంటి?
ఇలా ఎన్నో సందేహాలు నివృత్తి చేసుకోవడానికి తప్పక విచ్చేయండి.
VISIT & WIN ATTRACTIVE GIFTS
11:00am to 1:00pm - Seminar By VISHWANATHAM VANGAPALLY
2:00pm to 4:00pm - HOW TO CHOOSE COLLEGE , BRANCH IN ENGINEERING & EAMCET WEB COUNSELING PROCEDURE BY DINESH KUMAR GATTU
4:00pm to 6:00pm - PANEL DISUCUSSION ON COURSES AFTER INTERMEDIATE By INDUSTRY EXPERTS
★ లక్కీ డ్రాలో పాల్గొనడానికి ఉచిత రిజిస్ట్రేషన్ తప్పకుండా చేసుకోగలరు.
PLATINUM SPONSOR: MARRI LAXMAN REDDY GROUP OF INSTITUTIONS
DIAMOND SPONSOR: Sri Indu Group of Institutions
GOLD SPONSOR: CMR
SILVER SPONSORS: VIGNAN, GURU NANAK INSTITUTIONS, BRILLIANT, నారాయణ IAS అకాడమీ
CO-SPONSORS: ST. MARTIN'S ENGINEERING COLLEGE, Anurag, Geethanjali Institutions, ASHOKA, శ్రీచైతన్య, SRIGAYATRI, JB GROUP EDUCATIONAL INSTITUTIONS
GIFT SPONSOR: ST. MARY'S GROUP
PRINT MEDIA PARTNERS: నమస్తే తెలంగాణ, మన తెలంగాణ
OUT DOOR MEDIA PARTNER: Prakash Arts, Uni ads Limited
WEB MEDIA PARTNERS: greatelangaana.com

### రికార్డుల్లోకి ఎక్కని పట్టా భూమి

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతుకు రైతుబంధు, రైతుబీమా అందకుండాపోయింది. భూరికార్డుల ప్రక్షాళన జరిగినప్పటి నుంచి రికార్డుల్లోకి ఎక్కించకపోవడంతో సామాన్య రైతుకు ఏడాదికాలంగా రైతుబంధు ఆగిపోయింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాసింపల్లికి చెందిన పోతునూరి సత్యనారాయణకు సర్వేనంబర్ 70, 71లో మూడెకరాలు, సర్వే నంబర్ 81/ఏలో ఎకరం, సర్వే నంబర్ 1094లో 10 గుంటల భూమి ఉన్నది. ఈ భూమిని సత్యనారాయణ ఇప్పటికీ సాగుచేసుకొంటున్నారు. ఇది వారసత్వంగా వచ్చిన పట్టా భూమి. ఈ భూమిని ఆన్‌లైన్‌లో ఎక్కించి నూతన పట్టాదారు పాస్‌పుస్తకం ఇవ్వాల్సిన అధికారులు ఇప్పటివరకు ఇవ్వలేదు. వీఆర్వో ఏడాదికాలంగా భూమి ఇంకా ఆన్‌లైన్‌లో ఎక్కలేదని, ఎక్కినతర్వాత పాస్‌పుస్తకం ఇస్తామని సమాధానం చెప్పి తప్పించుకుంటున్నారు. కానీ ఇంతవరకు ఆన్‌లైన్‌లో ఎక్కించలేదు. దీంతో సత్యనారాయణకు రైతుబంధు సాయం రాలేదు. ఎలాగైనా పాస్‌పుస్తకం అందించి, పెట్టుబడి సహాయం అందేలా చేయాలని సత్యనారాయణ కోరుతున్నారు.

Raja Bahadur Venkata Rama Reddy Educational Society
Abids, Hyderabad-500001
Admissions into Boys & Girls Hostels
Application forms for admission into RBVRR Boys Hostel at Abids & for Girls Hostel at Narayanguda, Hyderabad are issued from 10th to 20th June,2019.
The last date for submission of filled in application 26th June,2019
Applications can be had from the concerned Hostels on all working days on payment of Rupees Fifty Only (Rs.50/-)
Boys Hostel: 24753561 Girls Hostel : 27550758
Salla.Chandra Reddy, Secretary

ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల కమీషన్
సూక్ష్మ లఘు మరియు మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం
తెలంగాణ రాష్ట్ర కార్యాలయం, గాంధీ భవన్, ఎం. జే. రోడ్, నాంపల్లి, హైదరాబాద్ 500 001. ఫోన్ నం. 040-29704463 వెబ్ సైట్: www.kvic.org.in,
ప్రధాన మంత్రి ఉపాధికల్పనా పథకం (PMEGP) మధ్యవర్తులు / దళారీల గురించి హెచ్చరిక
ఇందుమూలముగా తెలంగాణ రాష్ట్ర సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, PMEGP పథక ప్రచారానికి గాని, ప్రాజెక్టులు మంజూరి చెయ్యడానికి గాని లేదా పథకం క్రింద ఏవిధమైన ఆర్థిక సహాయము అందించడానికి గాని KVIC/KVIB/DIC/COIR సంస్థలు ఎటువంటి ప్రైవేటు వ్యక్తులను గాని / ఏజెన్సీలను గాని / మధ్యవర్తులను గాని నియామకం చేయలేదు. ఎవరైనా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు / లబ్ధిదారులు అట్టి వ్యక్తులు / సంస్థలతో ఏవిధమైన లావాదేవీలు జరిపిన ఎడల అది కేవలం వారి స్వీయ బాధ్యత మరియు పర్యవసానములకు వారే బాధ్యులు.
PMEGP పథకం లో ఆర్థిక సహాయము పొందుటకు ఆసక్తి గల అభ్యర్థులు, PMEGP ఈ పోర్టల్ https://www.kviconline.gov.in/pmegpeportal నందు మాత్రమే దరఖాస్తు చేసుకొనవలెను. మరిన్ని వివరాలకు, ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల కమీషన్ (KVIC), తెలంగాణ రాష్ట్ర కార్యాలయము, గాంధీ భవన్, నాంపల్లి, హైదరాబాద్ -500 001 లేదా తెలంగాణ రాష్ట్ర ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల మండలి (TSKVIB), హుమాయూన్ నగర్, మాసబ్ ట్యాంక్, హైదరాబాద్ మరియు వారి జిల్లా కార్యాలయాలు లేదా పరిశ్రమల కమీషనర్, చిరాగ్ అలీ లేన్, అబిడ్స్, హైదరాబాద్ మరియు జిల్లా పరిశ్రమల కేంద్రాలను సంప్రదించగలరు లేదా KVIC వెబ్ సైట్ www.kvic.org.in ను సందర్శించవచ్చును.
స్థలం: హైదరాబాద్
తేదీ :08-06-2019
సం./-
రాష్ట్ర సంచాలకులు

### కొత్త పాస్‌పుస్తకాలు జారీచేయండి



నల్లగొండ జిల్లా చందంపేట మండలం పోల్యా నాయక్ తండా మా స్వస్థలం. గ్రామ శివారులోని సర్వే నంబర్ 151లో నాకు 12 గుంటల భూమి ఉన్నది. దీనికి సంబంధించి 758 ఖాతా నంబర్ గల పాత పుస్తకం కూడా ఉన్నది. అయితే భూరికార్డుల ప్రక్షాళన సమయంలో కొత్త పాస్‌బుక్ రాలేదు. ఈ విషయంపై అనేకసార్లు అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదు. మా అమ్మ ఇస్లావత్ చిలి పేరుమీద సర్వేనంబర్ 178లో 4 ఎకరాలు భూమి ఉన్నది. ఈ భూమికి కూడా గతంలో పాస్‌పుస్తకం ఉన్నప్పటికీ భూరికార్డుల ప్రక్షాళన సమయంలో పాస్‌పుస్తకం జారీ కాలేదు. దీంతో రైతుబంధు చెక్కులు రాలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాస్‌బుక్‌లు మంజూరు చేయాలని కోరుతున్నాం.

- ఇస్లావత్ రాజు, చందంపేట మండలం, నల్లగొండ జిల్లా

### భూమిని విరాసత్ చేయండి



రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం తాడూరు గ్రామం మా స్వస్థలం. మా తండ్రి నారాయణ రావుకు గ్రామంలో కొంత వ్యవసాయభూమి ఉన్నది. ఆ భూమికి మొదటి విడుత రైతుబంధు చెక్కు కూడా వచ్చింది. కొంతకాలం క్రితం మా నాన్న మరణించారు. ఆ భూమిని నాకు, నా సోదరుడికి విరాసత్ చేయాలని పదినెలల క్రితం తాసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నాం. అయినా అధికారులు స్పందించలేదు. ఎందుకు స్పందించడం లేదని 45 రోజుల క్రితం సమాచార హక్కు చట్టం కింద కూడా దరఖాస్తు చేసుకున్నాం. అయినా ఎటువంటి సమాచారం ఇవ్వలేదు. అధికారులు దయచేసి మా సమస్యను పరిష్కరించాల్సిందిగా కోరుతున్నాం. ఎన్నో ఏండ్లుగా పేరుకుపోయిన భూసమస్యలను ధర్మగంట ద్వారా పరిష్కరించేందుకు కృషి చేస్తున్న 'నమస్తే తెలంగాణ' కు ధన్యవాదాలు.

- దామెర సురేందర్‌రావు, రాజన్న సిరిసిల్ల జిల్లా

# కాంగ్రెస్‌కు తగిన శాస్తి..

విశ్లేషణ

**ఆర్.రవీందర్ రెడ్డి**

రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు చూస్తుంటే కాంగ్రెస్ పార్టీ మీద తెలంగాణ రాష్ట్రం ప్రతీకారం తీర్చుకుంటున్నట్లే కనబడుతున్నది. 1956 నుంచి 2014 వరకు జరిగిన పరిణామాలను చూస్తే కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు చేసిన ద్రోహం అంతా ఇంతా కాదు. అడుగడుగునా కాంగ్రెస్ పార్టీ తెలంగాణపై సవతి తల్లి ప్రేమను ప్రదర్శించింది. ప్రతి సందర్భంలోనూ వివక్షాపూరితంగానే కాదు, కక్షపూరితంగానూ వ్యవహరించింది. అందుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అవతరణ నాటి నుంచి నేటిదాకా జరిగిన పరిణామాలను పరిగణనలోకి తీసుకుంటే అవగతమవుతుంది. 1956లో తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రాంతాన్ని ఆంధ్ర ప్రాంతంతో కాంగ్రెస్ పార్టీ బలవంతంగా విలీనం చేసింది. 1950లో ప్రత్యేక తెలంగాణను కోరుతూ తెలంగాణ ప్రజలు శాంతియుత ఆందోళనలు చేపట్టారు. అప్పుడే దేశంలో రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కోసం ఏర్పాటైన ఫజల్ అలీ కమిషన్‌కు సైతం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆకాంక్షిస్తూ విజ్ఞాపన పత్రాలు ఇచ్చారు. ఆ నేపథ్యంలోంచే 1955లో ఫజల్ అలీ కమిషన్ విడుదల చేసిన నివేదికలో హైదరాబాద్ రాష్ట్రాన్ని ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయాలని స్పష్టంగా సిఫార్సు చేసింది. కానీ కాంగ్రెస్ పార్టీ కమిషన్ రిపోర్టును కాదని ఆంధ్ర ప్రాంత నాయకుల డబ్బు సంచులకు తలొగ్గి తెలంగాణ ప్రాంతాన్ని ఆంధ్ర ప్రాంతంతో విలీనం చేశారు.

1950లోనే తెలంగాణ ప్రజలు ఆంధ్ర ప్రాంతంతో తెలంగాణ విలీన ప్రతిపాదనలను తీవ్రంగా వ్యతిరేకించారు. తమ ప్రాంత నీళ్లు, నిధులు నియామకాలు దోపిడీకి గురవుతాయని భయపడ్డారు. అనుకున్నట్టుగానే ఆరు దశాబ్దాలలో జరిగిన పాలన తీరుతెన్నులను గమనిస్తే వారు బయపడ్డట్లే జరిగింది. ఆంధ్ర ప్రాంత నాయకత్వం చేతిలో కీలుబొమ్మగా మారిన కాంగ్రెస్ పార్టీ 1956 నుంచి 2014 వరకు తెలంగాణ ప్రాంత విషయంలో వివక్షను చూపింది. సమైక్య రాష్ట్రంలో 12 ఏండ్ల అలుపెరుగని పోరాటాలు, ఇబ్బందుల తర్వాత మొదటిదశ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమం ప్రారంభమైంది. లక్షల మంది యువకులు వీధుల్లోకి వచ్చి ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించారు. కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చాలా కర్కశంగా ప్రజా ఉద్యమాన్ని అణిచివేశాయి. 369 మంది యువకులను పొట్టనపెట్టుకున్నాయి. 1971లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లక్ష్యంగా స్థాపించిన 'తెలంగాణ ప్రజాసమితి'కి చెందిన వారిని 10 మందిని ఎంపీలుగా గెలిపించి తమ రాష్ట్ర ఆకాంక్షను చాటిచెప్పారు. కానీ కాంగ్రెస్ పార్టీ అప్రజాస్వామిక విధానాలతో తెలంగాణ ప్రజాసమితి పార్టీని తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా విలీనం చేసుకొని ఉద్యమానికి మరోమారు తీరని ద్రోహం చేశారు. కానీ తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు ఆరిపోలేదు. అనేక రూపాల్లో తెలంగాణ ఆకాంక్షల వ్యక్తీకరణ జరుగుతూనే వచ్చింది. ఉద్యమకారులు, మేధావులు తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని ఎప్పటికప్పుడు తమ రచనల ద్వారా తెలియజేస్తూ తెలంగాణ ప్రజలను చైతన్యం చేస్తూనే ఉన్నారు. సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ప్రాంత నీళ్లు, నిధులు, వనరులు దోపిడీకి గురవుతున్న తీరును ప్రజల కండ్లకు కట్టారు. అదే సమయంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పదవులకు, డబ్బులకు తలొగ్గి, వారి చేతుల్లో కీలుబొమ్మలుగా మారి తెలంగాణ ప్రజా ఆకాంక్షలను తాకట్టు పెట్టడానికి ప్రయత్నిస్తూనే ఉన్నారు. మరోవైపు క్లిష్ట సమయాల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ డిమాండ్‌ను తన అధికార సాధనకు పనిముట్టుగా వాడుకున్నది. ఎన్నికల్లో ఓడిపోయి అధికారం కోల్పోయినప్పుడు తిరిగి అధికారంలోకి రావడానికి తెలంగాణ రాష్ట్ర డిమాండ్‌ను ముందుకుతెచ్చి వినియోగించుకున్నది. అంతే కాకుండా తెలంగాణ నినాదంతో కొంతమంది తెలంగాణ కాంగ్రెస్ నాయకులు అధిష్ఠానాన్ని బ్లాక్‌మెయిల్ చేసి తమ స్వార్థ ప్రయోజనాలను నెరవేర్చుకోవడానికి మాత్రమే తెలంగాణను వాడుకున్నారు. ఇలాంటి కాంగ్రెస్ విద్రోహ చరిత్ర కాలంలో 2000 సంవత్సరంలో మరో కీలక ఘట్టం చోటుచేసుకున్నది. తెలంగాణ రాష్ట్ర సాధన చరిత్రలో సువర్ణాధ్యాయం ప్రారంభమైంది. 2001లో కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లక్ష్యంగా టీఆర్‌ఎస్ పార్టీకి అంకురార్పణ జరిగింది. దీంతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును అంగీకరిస్తూ కాంగ్రెస్ పార్టీ 2004 ఎన్నికల్లో టీఆర్‌ఎస్‌తో పొత్తు పెట్టుకున్నది. రాష్ట్రంలో కొన ఊపిరితో ఉన్న కాంగ్రెస్ పార్టీ టీఆర్‌ఎస్‌తో పెట్టుకున్న పొత్తు ఫలితంగా అధికారంలోకి రావడం జరిగింది. కానీ ఆ ఎన్నికల్లో పొత్తు ధర్మానికి తూట్లు పొడిచిన కాంగ్రెస్ పార్టీ, టీఆర్‌ఎస్‌కు వ్యతిరేకంగా పోటీకి నిలిపి మోసం చేసింది. టీఆర్‌ఎస్ బలహీనంగా ఉన్న చోటనే పోటీకి నిలిపామనీ, స్నేహపూర్వక పోటీ అనీ అనేకవిధాలుగా విద్రోహ రాజకీయాలకు అందమైన పరిభాషణలు చెప్పి ప్రజలను మోసపుచ్చే చర్యలకు దిగింది. అంతిమంగా ఉద్యమ పార్టీ టీఆర్‌ఎస్‌కు నష్టం జరిగే తీరుగా వ్యవహరించింది. ఉద్యమ అండతో ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, 2004 నుంచి 2009 వరకు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను అనేక కారణాలు, సాకులు చూపుతూ కాంగ్రెస్ ఆలస్యం చేసింది. మరోవైపు అనైతికంగా టీఆర్‌ఎస్ పార్టీని బలహీనం చేసే కుట్రలకు కూడా తెరలేపింది. అయినప్పటికీ తెలంగాణ ఉద్యమంలో రాజీలేకుండా కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ పోరాటం ఉచ్ఛదశకు చేరుకున్నది. 2009లో ఉద్యమ నేత కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నారు. దాంతో దిగివచ్చిన కాంగ్రెస్, డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ప్రక్రియ ప్రారంభిస్తున్నామని ప్రకటించినప్పటికీ, ఆంధ్ర ప్రాంత నాయకుల ఒత్తిడికి తలొగ్గి డిసెంబర్ 23న ఆ ప్రకటనను వెనక్కి తీసుకున్నది. ఫలితంగా తెలంగాణలో వందల మంది యువకుల ఆత్మ బలిదానాలకు కారణమైంది. ఇదే సందర్భంలో జస్టిస్ శ్రీకృష్ణ కమిటీ పేరుతో మరో పెద్ద మోసానికి తెరతీసింది కాంగ్రెస్ ప్రభుత్వం. శ్రీకృష్ణ కమిటీ నియామకాన్ని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం కొనసాగింపుగానే అని కాంగ్రెస్ నమ్మబలికింది.

> 2009లో ఉద్యమ నేత కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నారు. దాంతో దిగివచ్చిన కాంగ్రెస్, డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ప్రక్రియ ప్రారంభిస్తున్నామని ప్రకటించినప్పటికీ, ఆంధ్ర ప్రాంత నాయకుల ఒత్తిడికి తలొగ్గి డిసెంబర్ 23న ఆ ప్రకటనను వెనక్కి తీసుకున్నది. ఫలితంగా తెలంగాణలో వందల మంది యువకుల ఆత్మ బలిదానాలకు కారణమైంది. ఇదే సందర్భంలో జస్టిస్ శ్రీకృష్ణ కమిటీ పేరుతో మరో పెద్ద మోసానికి తెరతీసింది కాంగ్రెస్ ప్రభుత్వం. శ్రీకృష్ణ కమిటీ నియామకాన్ని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం కొనసాగింపుగానే అని కాంగ్రెస్ నమ్మబలికింది. అయినా తెలంగాణ ప్రజలు అనుమానంగా చూశారు. కమిటీ ఏర్పాటు విషయంలో తెలంగాణ ప్రజలు అనుమానించిందే అయ్యింది. శ్రీకృష్ణ కమిటీ తెలంగాణ ఉద్యమాన్ని అణిచివేసే తీరు తెన్నుల మీద ఒక రహస్య నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందజేయటం గమనార్హం.



అయినా తెలంగాణ ప్రజలు అనుమానంగా చూశారు. కమిటీ ఏర్పాటు విషయంలో తెలంగాణ ప్రజలు అనుమానించిందే అయ్యింది. శ్రీకృష్ణ కమిటీ తెలంగాణ ఉద్యమాన్ని అణిచివేసే తీరు తెన్నుల మీద ఒక రహస్య నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందజేయటం గమనార్హం.

ఆ తర్వాత పరిణామాల్లో భాగంగానే తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని అణిచివేయటానికి పోలీస్ బలగాలను మోహరించి తెలంగాణ ప్రజలపై కాంగ్రెస్ నిర్బంధం పెంచింది. మరోవైపు ఇక్కడి నాయకులకు పదవుల ఆశ చూపి, తెలంగాణకు వ్యతిరేకంగా పత్రికలకు ప్రకటనలు ఇవ్వడం లాంటి పనులు చేసింది. మలి దశ తెలంగాణ ఉద్యమం కేసీఆర్ నేతృత్వంలో ఒక్కో అడుగు ముందుకువేస్తూ, అహింసాయుత మార్గంలో నడిచింది కాబట్టే తెలంగాణ ప్రజల లక్ష్యం నెరవేరింది. లేనిపక్షంలో కాంగ్రెస్ నాయకుల ద్రోహ రాజకీయాలకు మరోమారు ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షలు బలైపోయేవి. చివరిగా 2014లో రాష్ట్ర ఏర్పాటు జరిగినప్పటికీ, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రాంతానికి సంబంధించిన సాగునీటి ప్రాజెక్టులను అడ్డుకోవాలని చూసింది. కోర్టుల్లో కేసులు వేసింది. నిర్వాసితుల పేరుతో నకిలీ ఉద్యమాలు లేవదీసి తెలంగాణ ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేసేందుకు పడరాని పాట్లు పడింది. ఉద్యోగ నియామకాల్లో యువత ఆకాంక్షలకు అడ్డుతగులుతూ, కోర్టుల్లో కేసులు వేసి తెలంగాణ ప్రాంతానికి ఒకే ఒక శత్రువు కాంగ్రెస్ అని నిరూపించుకున్నది. కాంగ్రెస్ పార్టీ ఏ దశలోనూ తెలంగాణ ప్రాంత ప్రజల ప్రయోజనాలను పరిరక్షించిన దాఖలాలు లేవు. దాని ఫలితమే ఈరోజు తెలంగాణ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ ఎదుర్కొంటున్న గడ్డు పరిస్థితులు, చిత్తుగా ఓడిపోవటాలు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు ఏనాడూ కట్టుబడకపోవటమే కాదు, అడుగడుగునా ద్రోహం చేసిన కాంగ్రెస్ పార్టీపై ఇవ్వాళ తెలంగాణ ప్రజలు ప్రతీకారం తీర్చుకుంటున్న స్థితి కనిపిస్తున్నది. అందుకే ప్రతి ఎన్నికల సందర్భంలోనూ కాంగ్రెస్‌ను కసితీరా ఓడిస్తున్నారు. ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపంగా ఉన్న టీఆర్‌ఎస్‌కు పట్టం గడుతున్నారు.

# దృశ్యరూపంగా సాహిత్యం

సినిమా



**వారాల ఆనంద్**

మనిషి అంతర్లీన ఆలోచనలను, అనుభవసారాన్ని, ఉద్వేగాలను వ్యక్తంచేసే క్రమంలో అనాదిగా అనేక కళారూపాలను ఆవిష్కరిస్తూ వచ్చాడు. ఈ సృజన రూపాల్లో సాహిత్యం వేలాది సంవత్సరాలది. ఆ సాహిత్యంలో కథాకథన రీతి భిన్నంగా ఉంటూ, నూతనత్వాన్ని సంతరించుకుంటూ వచ్చింది. సాహిత్యంతో పాటు లలితకళలు, దృశ్యకళలు, ప్రదర్శనా కళలు ఇలా భావవ్యక్తీకరణ మాధ్యమాలు అనేక రూపాల్లో ఆవిష్కృతమవుతూ వచ్చాయి.

గత శతాబ్దంలో శాస్త్ర సాంకేతిక పరిణామ క్రమంలో రూపొందిన సినిమా విలక్షణమైంది, వినూత్నమైంది. కాలక్రమేణా అనేక మార్పులను సంతరించుకొని ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రభావవంతమైన కళా రూపంగా మారింది. సమస్తకళలను ఇముడ్చుకొని 24 క్రాఫ్ట్‌తో సినిమా ఎదిగింది.

సినిమా సాహిత్యం భిన్న మాధ్యమాలు. సాహిత్యం వ్యక్తిగత సృష్టి అయితే సినిమా దర్శకుడి మేధోమథనం నుంచి ఉత్పన్నమైనదే అయినప్పటికీ పలువురు కళాకారులు, సాంకేతిక నిపుణులు సామూహికంగా రూపొందించాల్సి ఉంటుంది. భిన్నత్వం ఉన్నప్పటికీ సామాజిక దర్పణాలుగా ఏకత్వాన్ని కలిగి ఉన్నాయి. సామాజిక లక్షణాలను ఆవిష్కరించడంలో వాటిపైన వ్యాఖ్యానించడంలో సినిమా సాహిత్యాలు రెండూ ప్రదర్శించే స్వేచ్ఛ విశాలమైంది. ఆ రెండూ సామాజిక దర్పణాలుగా ఏకత్వాన్ని ప్రదర్శిస్తున్నాయి.

సాహిత్య రచన సినిమాగా రూపాంతరం చెందడం 1902లోనే మొదలైంది. ఏమిలా జోలా రచించిన ఆసోమోర్‌ను అయిదు నిమిషాల సినిమాగా ఓ ఫ్రెంచ్ చలన చిత్రకారుడు రూపొందించాడు. దాంతో ఫిల్మిక్ ఆడాప్టేషన్ ఆరంభమైంది. ఆ క్రమంలో హాలీవుడ్, యురోపియన్ సినిమా రంగాలతో పాటు భారతీయ భాషా చిత్రాల్లో సాహిత్య రచనలు సినిమాలుగా రావడం కొనసాగుతూనే ఉన్నది.

నిజానికి సాహిత్య రచన చదువడం, సినిమా చూడటం రెండూ భిన్నమైన అనుభవాలు. సాహిత్య పఠనం, వ్యక్తిగత అనుభవమైతే సినిమా వీక్షణం సామూహిక అనుభవం. పాఠకుడికి, ప్రేక్షకుడికి ఆ సందర్భాల్లో కలిగే అనుభూతి అనంతర అనుభవమూ భిన్నమైనవి. గొప్ప నవల చదివితే కలిగే అనుభూతి సినిమా వల్ల కలుగక పోవచ్చు, అట్లే ఓ గొప్ప క్లాసిక్ సినిమాను చూసినప్పుడు కలిగే అనుభూతి, అనుభవం రచన చదువడం వల్ల కలుగకపోవచ్చు. జీవిత దృశ్యాలు రచనల్లో పదాలుగా నిర్మితమైతే, సినిమాల్లో దృశ్యాలుగా రూపొందుతాయి. అక్కడ దృశ్యానికి ధ్వనీ, సంగీతమూ, సంభాషణా అదనపు బలాన్ని అందిస్తాయి. సాహిత్య రచన మొదట పాఠకుడి ఆలోచనా సహజాతంపైన ముద్రవేసి అక్కడి నుంచి క్రమంగా భావోద్వేగాన్ని కలిగిస్తుంది. కానీ సినిమా మొదటే భావోద్వేగాన్ని ప్రభావితం చేసి ఆ తర్వాత సినిమా స్థాయిని బట్టి ఆలోచనపైన ప్రభావాన్ని కలిగిస్తుంది.

స్థల కాలాల కోణం నుంచి పరిశీలిస్తే రెంటిలో ఒక మౌలికమైన తేడా కనిపిస్తుంది. నవల ఫార్మేటివ్ సూత్రం కాలమే. అదే సినిమా విషయంలో స్థలమే సూత్రం. నవల స్పేస్‌ను ఆమోదితంగా తీసుకొని కాల విలువల ఆధారంగా తన కథనాన్ని తీసుకువెళ్తుంది. సినిమా కాలాన్ని ఆమోదితంగా తీసుకొని స్పేస్‌ను ఆధారం చేసుకొని తన కథన రీతిని రూపొందించుకుంటుంది. నవల కాలానుగుణంగా కదులుతూ స్థలానికి సంబంధించి భ్రమను కలిగిస్తుంది. సినిమా స్థలానుగుణంగా కదులుతూ కాలాన్ని భ్రమింపచేస్తుంది. అలా సినిమాకు స్పేస్, నవలకు టైం అత్యంత ప్రధానమైన అంశాలు. అయితే నవలను సినిమాగా రూపాంతరీకరించే క్రమంలో దర్శకుడి ప్రతిభ ప్రధాన భూమికను పోషిస్తుంది. పేజీని స్క్రిప్ట్‌గానూ, పదాన్ని దృశ్యం గానూ మలచడానికి దర్శకుడికి గొప్ప సృజనాత్మక కాల్పనికత అవసరమవుతుంది. సాహిత్య రచనలోని కథనో, కథనమో భాషా నిర్మాణరీతో నచ్చినప్పుడు దాన్ని సినిమాగా మలిచేందుకు దర్శకుడు యత్నిస్తాడు. అయితే అన్ని రచనలూ దృశ్యీకరణకు లొంగవు. ఈ సాహిత్య రూపాంతరీకరణలు ప్రధానంగా రెండురకాలుగా జరుగుతాయి. మూల రచనకు, మూల రచయితకు నిబద్ధుడిగా ఉంటూ దృశ్యబద్ధం చేస్తాడు. రెండోరకంలో మూల రచనలోని మౌలిక విషయానికి నిబద్ధుడవుతూనే దృశ్యలయను కళాత్మక తను సాధించేందుకు సృజనాత్మక స్వేచ్ఛను తీసుకొని సినిమా నిర్మిస్తాడు. ఈ రెండు రకాల సినిమాలూ సినిమా చరిత్రలో విజయవంతమయ్యాయి.

> నిజానికి సాహిత్య రచన చదువడం, సినిమా చూడటం రెండూ భిన్నమైన అనుభవాలు. సాహిత్య పఠనం, వ్యక్తిగత అనుభవమైతే సినిమా వీక్షణం సామూహిక అనుభవం. పాఠకుడికి, ప్రేక్షకుడికి ఆ సందర్భాల్లో కలిగే అనుభూతి అనంతర అనుభవమూ భిన్నమైనవి. గొప్ప నవల చదివితే కలిగే అనుభూతి సినిమా వల్ల కలుగక పోవచ్చు, అట్లే ఓ గొప్ప క్లాసిక్ సినిమాను చూసినప్పుడు కలిగే అనుభూతి, అనుభవం రచన చదువడం వల్ల కలుగకపోవచ్చు. జీవిత దృశ్యాలు రచనల్లో పదాలుగా నిర్మితమైతే, సినిమాల్లో దృశ్యాలుగా రూపొందుతాయి.

అయితే సినిమాల్లో వినోదాత్మకమైన ప్రధాన స్రవంతి సినిమాలు, దానికి సమాంతరంగా అర్థవంతమైన సినిమాలూ ఉన్నట్టే సాహిత్యంలోనూ పాపులర్ రచనలు అర్థవంతమైన రచనలూ ఉన్నాయి. ఈ నేపథ్యంలో సాహిత్య రూపాంతరీకరణలు కూడా భిన్నమైన స్థాయిలోనే జరిగాయి. వాటి ప్రభావాలు కూడా అదే స్థాయిలో ఉన్నాయి. ఆర్థిక విజయాల విషయాలు పక్కన బెడితే అర్థవంతమైన రచనల ఆధారంగా నిర్మించబడిన సినిమాలే పదికాలాల పాటు కళాత్మక సృజనాత్మక రంగాల్లో నిలిచి ఉన్నాయి. హిందీ, కన్నడ, మలయాళం, బెంగాలీ తదితర భాషాచిత్రాల్లో సాహిత్య రూపాంతరీకరణ పొందిన ఎన్నో మంచి సినిమాలు వచ్చాయి. అట్లా మిగతా అన్ని భాషా రచనలతో పాటు తెలుగులో కూడా అనేక రచనలు, సినిమాలు వచ్చాయి. తెలుగు సాహిత్యరంగంలో వెలుగొందిన యద్దనపూడి, మాదిరెడ్డి, అరికేపూడి లాంటి అనేకమంది నవలలు తెలుగులో వచ్చాయి (సెక్రెటరీ, ప్రేమనగర్ లాంటివి ఎన్నో) అంతేకాదు యండమూరి, సూర్యదేవర, మల్లాది, కొమ్మనాపల్లి లాంటి రచయితల రచనలు కూడా సినిమాలుగా వచ్చాయి (తులసిదళం మొదలైనవి). కానీ వాటిల్లో అత్యధిక శాతం పది కాలాలపాటు నిలబడలేకపోయాయి. అదే గురజాడ 'కన్యాశుల్కం', విశ్వనాథ 'ఏకవీర', కిషన్ చందర్ 'జబ ఖేత్ జాగే' (మా భూమి), ప్రేమ్ చంద్ 'కఫాన్'(ఒక వూరి కథ), సీఎస్ రావు 'ఊరుమ్మడి బతుకులు', దాశరథి 'చిల్లర దేవుళ్ళు' లాంటివి ఇన్ని దశాబ్దాలుగా మంచి సినిమాలుగా గుర్తుండిపోయాయి. ఇట్లా సాహిత్యం, సినిమాలు రెండూ పరస్పర ఆధారితాలూ, ప్రభావితాలూ కూడా.



మనం ఇంత ఖర్చు చేస్తున్నందుకు, నాసా చంద్రుడిపైకి పోవడం గురించి మాట్లాడకూడదు. యాభై ఏండ్ల కిందటే అక్కడ అడుగుపెట్టాం. వారు అంతకు మంచి ఆలోచించాలె. అంగారకుడిపైకి పోవడం (చంద్రుడిపైకి పోవడం ఇందులో భాగమే), దేశ రక్షణ, శాస్త్ర విజ్ఞానం గురించి ఆలోచించాలె.

**డొనాల్డ్ ట్రంప్**



అలీగఢ్‌లో బాలికను బలిగొన్న వారిపై అధికారులు తక్షణ చర్య తీసుకోవాలె. ఈ విషాద సందర్భంలో ఆమె కుటుంబం కోసం ప్రార్థిస్తున్నా.

**శత్రుఘ్న సిన్హా**



మన ప్రధాని నరేంద్ర మోదీకి మాల్దీవ్స్ అత్యున్నత పురస్కారం 'ఆర్డర్ ఆఫ్ నిషాన్ ఇజ్జుద్దీన్' ప్రకటించారు. ఇది ప్రతి భారతీయుడికి గర్వదాయకం.

**ధర్మేంద్రప్రధాన్**



అలీగఢ్‌లోని పాశవిక హత్య... అమాయక బాలికపై మాటల్లో చెప్పలేని అమానుష నేరం. ఆమె తల్లిదండ్రులు అనుభవించే బాధ ఊహించుకోలేనంతటిది. మనకు ఏమైంది?

**ప్రియాంక గాంధీ**

# ఈ వలయం ఛేదించలేమా?

విశ్లేషణ



**సి.రాఘవరెడ్డి**

ప్రభుత్వ సంస్థల నుంచి వ్యవసాయ రుణం తీసుకోవడానికి ఒక రైతు పడిన గోస ఇది. రైతు అప్పు కోసం తమ ఊరికి సంబంధించిన లీడ్ బ్యాంకు చుట్టూ చాలాసార్లు తిరిగాడు. ఆ బ్యాంకుకు చాలాకాలంగా మేనేజర్ లేడు. అక్కడున్న సిబ్బందికి రుణం ఇచ్చే విధానం తెలువకపోగా, వారికి అంత ఆసక్తి కూడా లేదు. చాలాకాలం తర్వాత ఒక చురుకైన మహిళా మేనేజర్ నియామకమైంది. దీంతో రైతులు దరఖాస్తుల పరిశీలన సాగింది. రైతుకు ఏయే డాక్యుమెంట్లు కావాలో జాబితా ఇచ్చారు. ఈ డాక్యుమెంట్లు తెచ్చుకోవాలంటే, చాలా ఆఫీసులు తిరుగాలని రైతుకు అర్థమైంది. రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖలతో పాటు బ్యాంకు న్యాయ విభాగాన్ని కలువాలె. మండలంలోని ఇతర బ్యాంకులకూ వెళ్లాల్సిందే. ఈ ఆఫీసులన్నీ ఆ రైతు గ్రామానికి ముప్పై కిలోమీటర్ల పరిధిలో ఉన్నాయి.

మండలంలోని ఇతర బ్యాంకుల నుంచి నో ఆబ్జెక్షన్ సెర్టిఫికెట్లు తెచ్చుకోవడంతో రైతు అప్పు కథ మొదలైంది. అదే భూమి ఆధారంగా ఇదేరకమైన అప్పు కోసం రైతు మరే ఇతర బ్యాంకు నుంచి అప్పు తీసుకోలేదనే ధ్రువపత్రం రైతు సమర్పించవలసి ఉంటుంది. ఇక పహాని కోసం ఎంఆర్‌ఓ ఆఫీసుకు పోవాలె. పహానిని ఇవ్వాల్సింది వీఆర్‌వో. వీఆర్‌వో ధ్రువీకరించిన పహానికి డిప్యూటీ తహసిల్దారో, ఎమ్మార్వోనో అటెస్టు చేయాలె. భూమి రికార్డుల డిజిటలీకరణ తర్వాత పహాని ఈ సేవా కేంద్రం నుంచి తెచ్చుకోవడం సులభమైపోయింది. ఆ పహాని ప్రతిని వీఆర్‌వో, ఎమ్మార్వో దగ్గరికి తీసుకపోవాలె. వారి అటెస్టేషన్ తర్వాత రైతు ఆ మండలంలోని బ్యాంకులకు వెళ్లాలె. పాపం ఆ రైతు– ఆ మండలంలో ఏయే బ్యాంకులున్నాయో వాళ్లనో వీళ్ళనో అడిగి తెలుసుకోవలిసిందే. రైతు ఏ సంబంధం లేని ఆ బ్యాంకులకు వెళ్లి వారినుంచి అప్పు తీసుకోలేదని రాయించుక రావాలె. ఒక్కో బ్యాంకు నుంచి పత్రం తెచ్చుకోవడానికి వారం పడుతుంది. ఈ రైతు దరఖాస్తు తీసుకొని, రికార్డులు పరిశీలించి రాసివ్వడానికి ఆ బ్యాంకుకు సమయం ఉండాలె. దానిపై చివరగా ఆ బ్యాంకు మేనేజరు సంతకం ఉండాలె. ఆ బ్యాంకులకు రైతు విలువైన కస్టమర్ కాదు. లబ్ధి కలిగే ఖాతాదారు కూడా కాదు. ఏదో కొన్ని వందల రూపాయల కోసం తమ సమయాన్ని వృథా చేసే వ్యక్తిగా రైతును చూస్తారు. ఒక్కోసారి ఇదంతా అవమానకరంగా ఉంటుంది. ఇక్కడ ఒక ఉదంతం చెబుతాను. రుణం లేదనే ధ్రువపత్రం తీసుకోవడానికి వెళ్లిన రైతుకు సహకార బ్యాంకు ఎదుట బయట చెప్పులు విడిచిరావాలనే బోర్డు కనిపించింది. బ్యాంకులో లక్ష్మీదేవి చిత్రపటం ఉన్నందువల్ల చెప్పులు విడిచి రావాలని సిబ్బంది చెప్పారు. కానీ బ్యాంకు సిబ్బంది మాత్రం చెప్పులతోనే లోపలికి పోతారు. తాను ఏనాడూ రుణం తీసుకోని బ్యాంకును రైతు ఎందుకు కలువాలో అర్థం కాదు. తమ ఖాతాదారు, డిపాజిట్‌దారు కాని రైతు కోసం ఇతర బ్యాంకులు ఎందుకు సమయం వృథా చేసుకోవాలె? వ్యాపారుల కోసం సింగిల్ విండో క్లియరెన్స్‌లు, స్వీయ ధ్రువీకరణలు ఉంటాయని విన్నాం. కానీ అటువంటి ఏర్పాటు వ్యవసాయ రుణాలకు ఎందుకు ఉండకూడదు?

బ్యాంకుల చుట్టూ తిరిగిన రైతు ఇగ ముప్పై ఏండ్ల పాత పహానీల కోసం ఎమ్మార్వో ఆఫీసు చుట్టూ తిరుగాలె. పహాని ప్రతుల కోసం మొదట వీఆర్‌వోను కలువాలె. ఊరికే కలిస్తే పని కాదు. అతడిని సంతుష్టి పరుచాలె. డిప్యూటీ తహసీల్దార్ లేదా తహసీల్దార్‌ను వ్యక్తిగతంగా కలువాల్సి ఉంటుంది. చివరికి ఆఫీస్ ముద్ర వేసే ప్యూన్ చేతులు కూడా తడుపాల్సిందేనని ఆ రైతు చెప్పాడు. డాక్యుమెంట్లు ఎంత ఎక్కువగా ఉంటే వారి 'ఖర్చు' అంత ఎక్కువగా ఉంటుంది. రెవెన్యూ శాఖలో అయితే ఖర్చుతో పాటు అవమానకర పరిస్థితి ఉంటుంది. వారిని సంతుష్టి చేయడాన్ని బట్టి ఎన్నిసార్లు తిరుగాలనేది ఆధారపడి ఉంటుంది. ఎంత సమర్పించుకుంటే అంత వేగంగా పని పూర్తయితది. అప్పు తీసుకోవాలంటే, తప్పనిసరిగా దర్శించుకోవలసిన మరో కార్యాలయం– రిజిస్ట్రేషన్ శాఖ. భూమి అమ్మకం పత్రాలు ఇక్కడే పొందాలె. పహాని ఇతర పత్రాలన్నీ తీసుకొని న్యాయ సలహాదారును కలువాలె. ఈ లీగల్ సర్వీసు మాత్రం ఫ్యూడల్ రెవెన్యూ విధానంలా అవమానకరంగా ఉండదు. రైతు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నుంచి ఆదాయ ధ్రువీకరణ పత్రం కూడా పొందవలసి ఉంటుంది. రైతు అవసరాలను ఆ అధికారి 'అంచనా' వేస్తాడు. అతడి సామాజిక ఆర్థిక నేపథ్యాన్ని పరిశీలిస్తాడు. ఈ సెర్టిఫికెట్ పొందడానికి కూడా ఓ లెక్క ఉంటుంది. ఓ రైతు ఈ విషయాన్ని పై అధికారి అయిన ఎమ్మార్వోకు ఫిర్యాదు చేశాడు. ఇటువంటి విషయాలు కిందనే (రెవెన్యూ ఇన్‌స్పెక్టర్) దగ్గరే తేల్చుకోవాలని, తన స్థాయికి తేవద్దని ఆ ఎమ్మార్వో సలహా ఇచ్చాడు!

రైతుల సంక్షేమం కోసం రుణాలు ఇవ్వడానికి బ్యాంకులకు ఆసక్తి ఉండదు. రైతుల పట్లనే వారు అనుమానంగా ఉంటారు. కొద్దిమంది తప్పులు చేసేవారిని నియంత్రించడానికి అంటూ రూపొందించిన వ్యవస్థ నిజాయితీపరుల పాలిట శిక్షగా మారింది. ఎమ్మార్వో స్థాయిలో రెవెన్యూ యంత్రాంగం రైతుల పట్ల వ్యవహరించే తీరు ఆవేదనకరంగా ఉంటుంది. వలసవాద స్వభావం సంతరించుకున్న రెవెన్యూ వ్యవస్థ రైతు ల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా ఉంటుంది. రైతుల వర్గం, కులం, వయస్సు, స్త్రీ పురుషులను బట్టి వారిపట్ల ఈ నిర్లక్ష్యం స్థాయి ఉంటుంది. పేద మహిళా రైతు ఆఫీసులోకి అడుగుపెట్టగానే వారినుంచి అయిష్టతను ఎదుర్కొంటుంది. కాంట్రాక్టు ఉద్యోగులతో సహా అక్కడి సిబ్బంది ఆమెను ఏ మాత్రం పట్టించుకోరు. వారు మాట్లాడకుండా చిన్న సైగ చేసినా అదొక భాగ్యంగానే భావించాలె. ఇది ఆశ్చర్యకరంగా కనిపించినా వాస్తవం. ఇది రైతుల అందరి కథ. అయితే వారి సామాజిక నేపథ్యాన్ని బట్టి ఈ నిర్లక్ష్యం మోతాదు ఉంటుంది. రెవెన్యూ శాఖ రాజ్యానికి సేవ చేసేదే తప్ప రైతులకు కాదనే భావన కొద్దీ రెవెన్యూ అధికారుల్లో ఈ ఉదాసీన వైఖరి ఏర్పడ్డది. భూమి శిస్తు వసూలు చేసే సంప్రదాయ పాత్ర ఇంకా వారి వ్యవహార సరళిలో జీర్ణించుకపోయి ఉన్నది. ఎమ్మార్వో ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఉన్నా, ప్రవేశ ద్వారం దగ్గర బంట్రోతు వలసవాద కాలపు కాపలా మనిషిలా భావించుకుంటాడు. ఎమ్మార్వో చాంబర్‌కు వెళ్ళగలిగి కలుసుకునే అదృష్టవంతు లు ఏ కొద్దిమందో ఉంటారు. రెవెన్యూ కార్యాలయంలో పనిచేసే వారు చాలా మంది వ్యవసాయ నేపథ్యం కలిగి ఉంటారు. వారికి రైతుల పరిస్థితి తెలిసే ఉం టుంది. కానీ రైతులపట్ల వారు కొంచెమైనా సానుభూతి చూపకపోవడం విచిత్రం. అధికారులు వలసవాద విధానాలకు కట్టుబడి ఉండటమే సమస్యలకు కారణం. కాంట్రాక్ట్ ప్రాతిపదికన పనిచేసే ఒక చిన్న కంప్యూటర్ ఆపరేటర్ రికార్డు ఎంట్రీలు చూసుకుంటాడు. అతడు ఏదో లాభం ఆశించడం రైతులకు ఆగ్రహం కలిగిస్తుంది. పై అధికారుల మద్దతు లేకుండా ఈ విధానం సాగదు. కొత్తతరానికి చెందిన కాం ట్రాక్టు ఉద్యోగికి కూడా రైతుల పట్ల పట్టింపు లేకపోవడం బాధాకరం. రెవెన్యూ యంత్రాంగంలో పారదర్శకత లేకపోవడం ఆశ్చర్యకరం. ఎమ్మార్వో కార్యాలయం పనిచేసే విధానంలో ప్రజాస్వామ్య స్ఫూర్తి ఉండదు. చాలావరకు రెవెన్యూ కార్యాలయాలు వృద్ధులకు అందుబాటులో ఉండవు. ఇక వికలాంగుల గురించి చెప్పనవసరం లేదు. మెట్లు ఎత్తుగా ఉంటాయి, ర్యాంపులు ఉండవు. చాలా కార్యాలయాల్లో మౌలికవసతులు ఉండవు. పాత కాలపు ఫర్నిచర్ ఉంటుంది. పనుల కోసం వచ్చే రైతులకు కూర్చోవడానికి కుర్చీ కాదు గదా నిలుచునే జాగ ఉండదు. మంత్రులు, ఉన్నతాధికారుల చాంబర్లను ప్రతి ఏటా ఆధునీకరిస్తారు. కానీ పేదలకు సేవ చేసే కార్యాలయాలను పట్టించుకోకపోవడం విచిత్రం.

> భూమి రికార్డుల నిర్వహణతోపాటు రైతులకు సేవ చేయడానికి ఒక కొత్త పేరు తో కొత్త యంత్రాంగాన్ని ఏర్పాటుచేయాలె. రెవెన్యూ పాలన స్థానంలో రెవెన్యూ 'సేవలు' ఉండాలె. జాప్యం జరుగకుండా, నిర్లక్ష్యం చూపకుండా, అవినీతికి చోటులేకుం డా రైతులకు సేవ చేసేవిధంగా అధికారులకు శిక్షణ ఇవ్వాలె. ప్రభుత్వ సిబ్బందిని పాతనంతా వదిలించుకొని కొత్తది నేర్చుకోవాలె. జిల్లా, మండలస్థా యిలో రైతులకు అనుకూలంగా ఉన్న విధానాలను గుర్తించి అంతటా అమలుచేయాలె. సిటిజన్స్ చార్టర్ మాదిరిగా రైతుల చార్టర్‌ను రూపొందించాలె. కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలె.

కలెక్టర్ నియంత్రణలోని జిల్లా యంత్రాంగం మరో వలసవాద వారసత్వపు మచ్చుతునక. రెవెన్యూ యంత్రాంగం వల్ల రైతులు పడే బాధలను ఏ మాత్రం పట్టించుకోదు. ఎమ్మార్వో కార్యాలయంలో పనికానివారు కలెక్టర్ కార్యాలయాన్ని ఆశ్రయిస్తే, వారి సమయం, శక్తి, ధనం మరింత వృథా అవుతాయే తప్ప ఫలితం ఉండదు. ఇక్కడ కూడా ప్రతి స్థాయిలో అవమానాలను ఎదుర్కొనవలసి వస్తుంది. వలసవాద అణిచివేత పరిపాలనా సరళిని మనం ఇంకా కాపాడుకుంటూ సంబురాలు జరుపుకుంటున్నాం. రాష్ట్ర రాజధానిలో ప్రధాన కార్యదర్శికన్నా, జిల్లా కలెక్టర్ అధికార దర్పం ఎక్కువగా ఉంటుంది. ప్రజాస్వామ్య భారతంలో వలసవాద పాలన కొనసాగింపు అవశేషమే రెవెన్యూ శాఖ. రెవెన్యూశాఖలో కొత్తగా చేరి రైతులకు సేవ చేద్దామనుకునే అధికారులకు అక్కడి పరిపాలనా విధానం, నిబంధనలు నిరాశను కలిగిస్తాయి. డిప్యూటీ తహసీల్దార్‌గా ఉన్న ఒక యువ అధికారిణి ఏ మాత్రం ఆశించకుండా వెంటనే తమ భూమికి సంబంధించిన పత్రం ఇచ్చిన ఉదంతాన్ని ఒక రైతు చెప్పాడు.

భూమి రికార్డుల నిర్వహణతోపాటు రైతులకు సేవ చేయడానికి ఒక కొత్త పేరు తో కొత్త యంత్రాంగాన్ని ఏర్పాటుచేయాలె. రెవెన్యూ పాలన స్థానంలో రెవెన్యూ 'సేవలు' ఉండాలె. జాప్యం జరుగకుండా, నిర్లక్ష్యం చూపకుండా, అవినీతికి చోటులేకుండా రైతులకు సేవ చేసేవిధంగా అధికారులకు శిక్షణ ఇవ్వాలె. ప్రభుత్వ సిబ్బందిని పాతనంతా వదిలించుకొని కొత్తది నేర్చుకోవాలె. జిల్లా, మండలస్థాయిలో రైతులకు అనుకూలంగా ఉన్న విధానాలను గుర్తించి అంతటా అమలు చేయాలె. సిటిజన్స్ చార్టర్ మాదిరిగా రైతుల చార్టర్‌ను రూపొందించాలె. కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలె. ఎక్కువగా వ్యక్తుల మీద ఆధారపడకుండా, కొత్త సాంకేతిక పరిజ్ఞానంతో సాధారణ పనులు సాగేలా చర్యలు తీసుకోవాలె.

**(వ్యాసకర్త: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో సోషియాలజీ ప్రొఫెసర్)**

Printed and Published by **Damodar Rao Divakonda**, on behalf of Telangana Publications Pvt Ltd, Printed at Telangana Publications Pvt. Ltd, S.No.863/A, 863/C, Nustulapur, Opp: Grampanchayat Office, Timmapur Mandal, Dist: Karimnagar - 505 481,
Published at Telangana Publications Pvt. Ltd, S.No.863/A, 863/C, Nustulapur, Opp: Grampanchayat Office, Timmapur Mandal, Dist: Karimnagar - 505 481, Telangana State. Editor: **Katta Shekar Reddy.** Ph: +91 878 2283899, Toll Free: 1800 425 3666. RNI No. TELTEL/2011/38229.



శనివారం కరీంనగర్‌లో జెడ్పీ చైర్మన్, వైస్ చైర్మన్లతో మంత్రి ఈటల రాజేందర్, ఎమ్మెల్యేలు సుంకె రవిశంకర్, గంగుల కమలాకర్



ఉమ్మడి వరంగల్ జిల్లాలో నూతనంగా ఎన్నికైన జెడ్పీ చైర్మన్లతో మంత్రి ఎర్రబెల్లి. చిత్రంలో మాజీ డిప్యూటీ సీఎం కడియం, ఎంపీలు బండా ప్రకాశ్, మాలోత్ కవిత, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యేలు



సిద్దిపేట జెడ్పీ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన రోజాశర్మను అభినందిస్తున్న మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు. చిత్రంలో ఎమ్మెల్సీ ఫారూక్ హుస్సేన్



# గెలుపు సంబురం



జనగామలో నిర్వహించిన సంబురాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, బోడకుంటి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, తాటికొండ రాజయ్య

- అన్ని జెడ్పీలపై రెపరెపలాడిన గులాబీ జెండా
- వేడుకల్లో మునిగిన టీఆర్‌ఎస్ శ్రేణులు
- కొత్త చైర్మన్, వైస్‌చైర్మన్లకు అభినందనల వెల్లువ

**నమస్తే తెలంగాణ నెట్‌వర్క్:** రాష్ట్రంలోని 32 జెడ్పీలపై గులాబీ జెండా ఎగరడంతో టీఆర్‌ఎస్ శ్రేణుల సంబురాలు మిన్నంటాయి. జెడ్పీ చైర్‌పర్సన్లు, వైస్ చైర్‌పర్సన్లు, కోఆప్షన్ సభ్యుల ఎన్నిక పూర్తి కావడంతో టీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు బాణసంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. కొత్త ప్రజాప్రతినిధులకు అభినందనలు తెలిపారు. పలుచోట్ల ర్యాలీలు నిర్వహించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు సైతం జెడ్పీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, ఇతరులకు శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగాగా ఎన్నికైన చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్‌లను సూర్యాపేటలో విద్యాశాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి, కరీంనగర్‌లో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్, జగిత్యాలలో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, వరంగల్‌లో పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మహబూబ్‌నగర్‌లో ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, వనపర్తిలో వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి అభినందించారు. సిద్దిపేట జెడ్పీ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్, కోఆప్షన్ సభ్యుల ఎన్నిక అనంతరం కలెక్టరేట్‌కు చేరుకున్న మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు, దుబ్బాక ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి, ఎమ్మెల్సీలు రఘోత్తంరెడ్డి, ఫారూక్ హుస్సేన్ తదితరులు వారిని అభినందించారు. మంచిర్యాల జెడ్పీ చైర్‌పర్సన్‌గా నల్లాల భాగ్యలక్ష్మి, వైస్ చైర్మన్‌గా తొంగల సత్యనారాయణ ఎన్నిక పూర్తికాగానే నాయకులు, కార్యకర్తలు సంబురాలు జరుపుకొన్నారు. పటాకులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. మందమర్రిలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ బొర్లకుంట వెంకటేశ్ నేతకాని, ఎమ్మెల్యేలు బాల్క సుమన్, నడిపెల్లి దివాకర్‌రావు, దుర్గం చిన్నయ్య, టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, టీబీజీకేఎస్ చర్చల కమిటీ సభ్యుడు ఏనుగు రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మేడిపల్లి సంపత్, కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు. కుమ్రంభీం ఆసిఫాబాద్ చైర్‌పర్సన్‌గా కోవ లక్ష్మి, వైస్ చైర్మన్‌గా కోనేరు కృష్ణారావు ఎన్నిక కావడంతో నాయకులు, కార్యకర్తలు స్వీట్లు పంచుకొన్నారు. జెడ్పీటీసీ సభ్యులను జెడ్పీ అధ్యక్షురాలు కోవ లక్ష్మి సన్మానించారు. జనగామ జెడ్పీ చైర్మన్‌గా పాగాల సంపత్‌రెడ్డి, వైస్ చైర్‌పర్సన్‌గా గిరబోయిన భాగ్యలక్ష్మి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సంబురాల్లో ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, బోడకుంటి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, డాక్టర్ తాటికొండ రాజయ్య తదితరులు పాల్గొన్నారు. కార్యకర్తలు బాణసంచా కాల్చి, రంగుల చల్లుకుని, స్వీట్లు పంపిణీ చేశారు. జయశంకర్ భూపాలపల్లిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయోత్సవ సంబురాలు జరుపుకొన్నారు. వికారాబాద్ జెడ్పీ చైర్‌పర్సన్‌గా పట్నం సునీతారెడ్డి ఎన్నిక కావడంతో కలెక్టరేట్ వద్ద టీఆర్‌ఎస్ శ్రేణులు టపాసులు పేల్చి పెద్ద ఎత్తున సంబురాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు మహేశ్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. వరంగల్ అర్బన్‌లో నిర్వహించిన వేడుకలో వర్ధన్నపేట, హుస్నాబాద్ ఎమ్మెల్యేలు ఒడితల సతీశ్‌కుమార్, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేశ్, కూడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి పాల్గొన్నారు.



నల్లగొండ జెడ్పీచైర్మన్ బండ నరేందర్‌రెడ్డిని అభినందిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి. చిత్రంలో రైతు సమన్వయ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు తదితరులు



జగిత్యాల జెడ్పీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు, జెడ్పీటీసీలతో మంత్రి కొప్పుల ఈశ్వర్. చిత్రంలో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, ఆర్థిక సంఘం చైర్మన్ గొడిశెల రాజేశంగౌడ్, కలెక్టర్ శరత్ తదితరులు



మంచిర్యాల జెడ్పీ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన భాగ్యలక్ష్మికి స్వీటు తినిపిస్తున్న చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్. చిత్రంలో ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు



నిజామాబాద్ జెడ్పీ చైర్మన్‌గా ఎన్నికైన దాదన్నగారి విఠల్‌రావును ఆనందంతో ఎత్తుకున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు



వరంగల్ అర్బన్ జెడ్పీ చైర్మన్‌గా ఎన్నికైన సుధీర్‌కుమార్, వైస్ చైర్మన్ శ్రీరాములుతో ఎమ్మెల్యేలు అరూరి రమేశ్, వొడితెల సతీశ్‌కుమార్



యాదాద్రి జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, వైస్ చైర్మన్ బిక్కు నాయక్‌తో కలిసి సంబురాల్లో పాల్గొన్న టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు గొంగిడి మహేందర్‌రెడ్డి



భూపాలపల్లి విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న జెడ్పీ చైర్‌పర్సన్ శ్రీహర్షిణి, వైస్ చైర్‌పర్సన్ శోభ, ఎంపీ బండా ప్రకాశ్, ఎమ్మెల్యే గండ్ర తదితరులు

## కాంగ్రెస్ నేతలకు సిగ్గులేదు

- ప్రజాతీర్పును గౌరవించకుండా మాటలు
- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**వరంగల్ ప్రధాన ప్రతినిధి, నమస్తే తెలంగాణ :** ప్రాదేశిక ఎన్నికల్లో ప్రజాతీర్పును గౌరవించకుండా.. కాంగ్రెస్, బీజేపీలు సిగ్గుశరం లేకుండా మాట్లాడుతున్నాయని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు విమర్శించారు. ఈవీఎంలు, బ్యాలెట్‌లు ఏవైనా ప్రజలు టీఆర్‌ఎస్‌కే పట్టం కట్టారన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా జెడ్పీ చైర్మన్లు, రాజ్యసభ సభ్యుడు బండా ప్రకాశ్, ఎమ్మెల్సీ కడియంశ్రీహరి, ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, నన్నపునేని నరేందర్, వొడితెల సతీశ్‌కుమార్, చల్లా ధర్మారెడ్డి, అరూరి రమేశ్, గండ్ర వెంకటరమణారెడ్డితో కలిసి మంత్రి మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిశానిర్దేశంతో అద్భుత విజయం సాధించామని, వారిద్దరికి ఈ విజయాన్ని బహుమతిగా ఇస్తున్నట్టు ప్రకటించారు. అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాతీర్పునకు విరుద్ధంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసి ఇతర పార్టీల నుంచి గెలిచిన ప్రజాప్రతినిధుల్ని కొనుగోలు చేసి, ఆ పార్టీలను చీల్చిన నీచమైన చరిత్ర కాంగ్రెస్‌దేనని కడియం శ్రీహరి ధ్వజమెత్తారు.

## భ్రమల్లోంచి బయటకురావాలి

ప్రతిపక్షాలకు వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి



శనివారం వనపర్తిలో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి, నమస్తే తెలంగాణ ప్రతినిధి :** బ్యాలెట్ పేపర్ల ద్వారా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో ఓటర్లు ఇచ్చిన తీర్పుతో గత ఫలితాలపై అనుమానాలను వ్యక్తం చేసిన ప్రతిపక్షాలు ఇకనైనా భ్రమలను తొలగించుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సూచించారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఈవీఎంలపై అనేక అనుమానాలను వ్యక్తం చేసిన ఆ పార్టీలు బ్యాలెట్ పేపర్ల ద్వారా స్థానిక సంస్థల్లో ఇచ్చిన తీర్పునకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. శనివారం జెడ్పీ నూతన పాలకవర్గం ఎన్నిక అనంతరం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో మంత్రి నిరంజన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేసిన కార్యకర్తలకు, నాయకులకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఎన్నికల్లోనూ సీఎం కేసీఆర్ చెప్పినట్టుగానే ఫలితాలొచ్చాయని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకపక్షంగా ఫలితాలు వచ్చాయని చెప్పారు. ప్రజాస్వామ్యంలో ప్రజాతీర్పునకు ప్రాధాన్యత ఉన్నదని, ఓటమి చెందిన పరిస్థితిలో లేనిపోని అనుమానాలను పెంచుకుని దవాఖానపాలు కావద్దని ప్రతిపక్షాలకు చురకలంటించారు.

## సీఎం కేసీఆర్ వెంటే ప్రజలు

గులాబీ కోటగా ఉమ్మడి నల్లగొండ ■ మీడియాతో మంత్రి జగదీశ్‌రెడ్డి

**సూర్యాపేట ప్రతినిధి, నమస్తే తెలంగాణ :** సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రిభువనగిరి జిల్లా పరిషత్‌లపై టీఆర్‌ఎస్ జెండాలు ఎగరేసి ఉమ్మడి నల్లగొండ జిల్లా గులాబీ కోటగా మారిందని విద్యాశాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట జెడ్పీ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ల ఎన్నిక అనంతరం కలెక్టరేట్ ఆవరణలో మీడియాతో మాట్లాడారు. నూతన జెడ్పీ పాలకవర్గాలకు మంత్రి అభినందనలు తెలిపారు. వరుస ఎన్నికల్లో సీఎం కేసీఆర్ వెంటే ప్రజలు ఉంటూ టీఆర్‌ఎస్‌కు పట్టం కడుతున్నారన్నారు. నూతన జిల్లాల ఏర్పాటుతో ప్రజల ముంగిటకు పాలన వచ్చిందని, నూతన జెడ్పీ అధ్యక్షులతో అభివృద్ధి మరింత ముందుకు సాగుతుందన్నారు. మంత్రి వెంట రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యేలు గాదరి కిశోర్, మల్లయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం

మంత్రి ఈటల రాజేందర్

**కరీంనగర్ ప్రతినిధి, నమస్తే తెలంగాణ :** రాష్ట్రంలోని అన్ని జెడ్పీ స్థానాలపై టీఆర్‌ఎస్ జెండా ఎగుర వేశామనీ, అన్ని జిల్లాల్లో పార్టీ ఏకపక్ష విజయాలు కేసీఆర్ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. శనివారం జెడ్పీ చైర్‌పర్సన్ ఎన్నిక అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని, నమ్మకాన్ని వమ్ము చేయకుండా అహర్నిశలు శ్రమించి రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు.



మహబూబ్‌నగర్‌లో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్ గౌడ్, చిత్రంలో ఎంపీ మన్నె, ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, ఆల, జెడ్పీ చైర్మన్ స్వర్ణ సుధాకర్‌రెడ్డి

## సంక్షేమ పథకాలతోనే విజయం

ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ ప్రధాన ప్రతినిధి:** సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మార్గనిర్దేశనంతో జెడ్పీ ఎన్నికల్లో ఏకపక్ష విజయాలు సాధ్యమయ్యాయని ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శనివారం ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డితో కలిసి మంత్రి మీడియాతో మాట్లాడారు. ఉమ్మడి పాలమూరులోని 5 జెడ్పీలను ఏకగ్రీవంగా కైవసం చేసుకోవడం ఓ అపూర్వ ఘట్టమన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఎన్నికల్లో మహిళలకు పెద్ద ఎత్తున పదవులు లభించాయన్నారు. సీఎం కేసీఆర్ పాలన మీద ప్రజల్లో అపారమైన నమ్మకం ఏర్పడిందన్నారు.

## 22 ఎంపీపీ స్థానాలకు జరగని ఎన్నికలు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** మండల పరిషత్ ఎన్నికల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 22 మండలాల్లో అధ్యక్ష స్థానాలకు, 26 చోట్ల ఉపాధ్యక్ష పదవులకు, 18 మండలాల్లో కోఆప్షన్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించలేదని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. వీటన్నింటికి ప్రత్యేక నోటిఫికేషన్ ఇచ్చి ఎన్నికలు నిర్వహిస్తారు. శుక్ర, శనివారాల్లో రాష్ట్రంలోని మొత్తం 513 ఎంపీపీ అధ్యక్ష స్థానాలకు ఎన్నికలు పూర్తయ్యాయి. వీటిలో టీఆర్‌ఎస్ 429 ఎంపీపీలను కైవసం చేసుకోగా.. కాంగ్రెస్ 62, బీజేపీ ఆరు, ఇండిపెండెంట్లు 12, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ 2, సీపీఎం, టీడీపీలకు చెరో ఎంపీపీ స్థానం దక్కింది.

# 20 జెడ్పీల్లో 'మహారాణులు'!

ఆకాశంలో సగం.. స్థానికంలో అంతకంటే అధికం

జనరల్ స్థానాల్లోనూ మహిళల విజయకేతనం

నిలబెట్టి, వెన్నుతట్టి ప్రోత్సహించిన టీఆర్‌ఎస్

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** ప్రజా సమస్యలను మరింత సమర్థంగా పరిష్కరించడంలో మహిళలకు పెద్దపీట వేయాలని తలచిన టీఆర్‌ఎస్ పార్టీ ఆ దిశగా అవకాశం కూడా కల్పించింది. దీంతో పరిషత్ పాలనలో మహిళల ప్రాతినిధ్యం పెరిగింది. తాజాగా జరిగిన జెడ్పీ చైర్‌పర్సన్ల ఎన్నికలోనూ అత్యధిక స్థానాలను మహిళలే అధిష్ఠించేందుకు టీఆర్‌ఎస్ పార్టీ అవకాశం కల్పించింది. రిజర్వేషన్ల ప్రకారం రాష్ట్రంలో మొత్తం 32 జెడ్పీల్లో 50 శాతం కోటా ప్రకారం 16 చోట్ల మహిళలు జెడ్పీ చైర్‌పర్సన్‌లుగా ఎన్నికయ్యే అవకాశం ఉండగా.. ఏకంగా 20 జెడ్పీ పగ్గాలను వారే అందుకోవడం విశేషం. టీఆర్‌ఎస్ ఇచ్చిన అవకాశంతో.. జనరల్ స్థానాల్లోనూ మహిళలు చైర్‌పర్సన్లుగా ఎన్నికయ్యారు. మరోవైపు వైస్ చైర్‌పర్సన్ల పదవుల్లోనూ మహిళలు తొమ్మిదింటిని దక్కించుకున్నారు. బీసీ జనరల్‌కు కేటాయించిన జగిత్యాలలో దావ వసంత, నారాయణపేటలో వనజ, జనరల్ స్థానంగా కేటాయించిన మహబూబ్‌నగర్‌లో స్వర్ణ సుధాకర్‌రెడ్డి చైర్‌పర్సన్లుగా విజయం సాధించారు. కుమ్రంభీం ఆసిఫాబాద్‌లో కోవ లక్ష్మి, నిర్మల్‌లో విజయలక్ష్మి, మంచిర్యాలలో భాగ్యలక్ష్మి, కరీంనగర్‌లో విజయ, రాజన్నసిరిసిల్లలో అరుణ, కామారెడ్డిలో దఫేదర్ శోభ, వరంగల్ రూరల్‌లో గండ్ర జ్యోతి, జయశంకర్ భూపాలపల్లిలో శ్రీహర్షిణి, మహబూబాబాద్‌లో బిందు, సిద్దిపేటలో రోజారాణి, మెదక్‌లో హేమలత, సంగారెడ్డిలో మంజుశ్రీ, సూర్యాపేటలో దీపిక, రంగారెడ్డిలో అనితారెడ్డి, వికారాబాద్‌లో సునీతారెడ్డి, నారాయణపేటలో వనజ, నాగర్‌కర్నూల్‌లో పద్మావతి, గద్వాలలో సరిత జెడ్పీ చైర్‌పర్సన్లుగా ఎన్నికయ్యారు. జెడ్పీ వైస్ చైర్‌పర్సన్లుగా పెద్దపల్లిలో రేణుక, కామారెడ్డిలో రజితాయాదవ్, ఖమ్మంలో ధనమ్మ, ములుగులో నాగజ్యోతి, భూపాలపల్లిలో శోభ, జనగామలో భాగ్యలక్ష్మి, మెదక్‌లో లావణ్యరెడ్డి, నారాయణపేటలో సురేఖ, గద్వాలలో సరోజనమ్మ ఎన్నికయ్యారు.

**స్థానికంలో మహిళారాజ్యం!**

స్థానిక సంస్థల్లో మహిళలకు టీఆర్‌ఎస్ పార్టీ అత్యధికంగా అవకాశాలు కల్పించింది. పంచాయతీ ఎన్నికల్లో సగం గ్రామాలను మహిళలు దక్కించుకున్నారు. తాజాగా మండల పరిషత్ అధ్యక్ష పీఠాలతోపాటు జెడ్పీ అధ్యక్ష పదవులను కూడా దక్కించుకున్నారు. గతంలో కంటే చాలా గ్రామాలు, పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలు మహిళల కోటాలో రిజర్వ్ అయ్యాయి. రాష్ట్రంలోని మొత్తం 12,751 గ్రామాల్లో 6,378 గ్రామాలు మహిళలకు కేటాయించారు. 5,817 ఎంపీటీసీ స్థానాల్లో 2,956 స్థానాలు మహిళలకు దక్కాయి. రిజర్వ్‌డ్ స్థానాలతోపాటు దాదాపు మరో 10 శాతం జనరల్ స్థానాల్లో మహిళలు గెలుపొందారు. ఈసారి పలు గ్రామాల్లో వారసత్వ రాజకీయాల నుంచి వచ్చిన మహిళలే కాకుండా.. సాధారణ మహిళలు కూడా రంగప్రవేశంచేయడం చెప్పుకోదగ్గ అంశం. ఇప్పటివరకు రాజకీయానుభవం లేనివారు కూడా పోటీకి నిలబడి గెలిచారు. గిరిజన తండాలు, ఎస్సీ, బీసీ రిజర్వ్‌డ్ గ్రామాల్లో రాజకీయాలపై ఆసక్తి ఉన్న మహిళలు, విద్యావంతులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగినులు కూడా పోటీకి దిగి విజయం సాధించారు.



**దంపతులిద్దరూ జెడ్పీ చైర్‌పర్సన్లు కావడం విశేషం. నిజామాబాద్ ఉమ్మడి జిల్లా జెడ్పీ చైర్మన్‌గా దఫేదార్ రాజు కొనసాగుతుండగా.. తాజాగా శనివారం జరిగిన ఎన్నికల్లో కామారెడ్డి జెడ్పీ చైర్‌పర్సన్‌గా ఆయన సతీమణి దఫేదార్ శోభ ఎన్నికయ్యారు. కాగా భర్త రాజు పదవీ కాలం త్వరలో ముగియనున్నది.**

- కామారెడ్డి జిల్లా ప్రతినిధి, నమస్తే తెలంగాణ

# డిసెంబర్‌కల్లా టీ-హబ్ ఫేజ్-2



నేషనల్ స్టార్టప్ కాన్‌క్లేవ్‌లో ప్రసంగిస్తున్న జయేష్ రంజన్

## ప్రపంచంలోనే అతిపెద్ద ఇంక్యూబేటర్‌గా నిర్మాణం

## స్టార్టప్‌లకు చక్కని వేదిక: ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ/కొండాపూర్:** టీ-హబ్ దేశంలోనే అతిపెద్ద టెక్నాలజీ ఇంక్యూబేటర్‌గా నిలుస్తుందని రాష్ట్ర ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ అన్నారు. శనివారం గచ్చిబౌలిలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటీ) హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన 'నేషనల్ స్టార్టప్ కాన్‌క్లేవ్ హెచ్‌ఎస్ఎక్స్ -2019'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దీన్ని ఐఐఐటీ హైదరాబాద్, తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్, టీహబ్, హెడ్ స్టార్ట్ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఈ సదస్సులో దాదాపు 600లకుపైగా పెట్టుబడిదారులు, దేశంలోని 23 రాష్ట్రాలకు చెందిన ప్రభుత్వ అధికారులు, వివిధ దేశాల నుంచి వచ్చిన ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జయేష్ రంజన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్టార్టప్‌లకు టీ-హబ్ ద్వారా చక్కని వేదికను అందించిందన్నారు. ఈ క్రమంలోనే ఇప్పటికే అందుబాటులో ఉన్న టీ-హబ్‌కు ధీటుగా రూ.300ల కోట్లతో టీ-హబ్ ఫేజ్-2ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత టీ-హబ్ కంటే ఇది ఐదు రెట్లు పెద్దదని, ఈ ఏడాది చివరి నాటికి ఇది అందుబాటులోకి రాగలదన్నారు. దేశంలోనే అధిక స్టార్టప్ సంస్థలున్న రాష్ట్రంగా తెలంగాణ ఖ్యాతిని పొందుతున్నదన్న ఆయన స్టార్టప్‌లకు చేయూతనిచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఓ నిధి ఏర్పాటుకూ కృషి చేస్తున్నదని వివరించారు. కేంద్ర ప్రభుత్వం స్టార్టప్‌లకు అనుకూల వాతావరణం కలిగిన రాష్ట్రాలకు ర్యాంకులు ఇస్తున్నదని, ఈ విషయంలో తెలంగాణ వెనుకపడదల్చుకోలేదన్నారు. హైదరాబాద్‌లో స్టార్టప్‌లను ప్రారంభించేందుకు అనువైన పరిస్థితులు ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్న జయేశ్ రంజన్.. దేశీయ స్టార్టప్‌లను ప్రపంచానికి పరిచయం చేసేందుకు సరికొత్తగా 'టీ-బ్రిడ్జ్'ని ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. దీని ద్వారా స్టార్టప్‌లకు ప్రపంచ మార్కెట్లతో సత్సంబంధాలు నెలకొంటాయన్నారు. టీ-బ్రిడ్జ్ ద్వారా ఇప్పటికే 100కుపైగా స్టార్టప్‌లు అంతర్జాతీయ మార్కెట్‌లో తమ సేవలను అందిస్తున్నాయని గుర్తుచేశారు. హైదరాబాద్‌లో 40కిపైగా జాతీయ స్థాయి పరిశోధన ల్యాబ్‌లు.. అంతర్జాతీయ ప్రమాణాలతో పని చేస్తున్నాయన్న ఆయన స్టార్టప్‌లు చిన్నపాటి బహుళజాతి సంస్థలుగా ఎదుగుతున్నాయన్నారు. టీ-హబ్ సీఈవో రవి నారాయణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 4 వేల స్టార్టప్‌లు ఉన్నాయని, దేశీయ స్టార్టప్‌లలో ఇవి 15-20 శాతం వాటా కలిగి ఉన్నాయని తెలిపారు. ప్రజా సమస్యలకు వీటి ద్వారా పరిష్కారం అందించేందుకు తాము కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెడ్‌స్టార్ట్ ఎండీ, సహ వ్యవస్థాపకుడు అమిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకర్లకు మరింత స్వేచ్ఛ

## మొండి బకాయిల తీర్మానంపై ఆర్బీఐ కొత్త మార్గదర్శకాలపట్ల ఐబీఏ




**న్యూఢిల్లీ, జూన్ 8:** మొండి బకాయి (నిరర్థక ఆస్తులు లేదా ఎన్‌పీఏ)ల తీర్మానంపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) విడుదల చేసిన కొత్త సర్క్యులర్ పట్ల భారతీయ బ్యాంకర్ల సంఘం (ఐబీఏ) హర్షం వ్యక్తం చేసింది. ఒత్తిడిలో ఉన్న ఖాతాలపై నిర్ణయాలు తీసుకోవడంలో బ్యాంకులకు మరింత స్వేచ్ఛ లభించిందని అభిప్రాయపడింది. ఎన్‌పీఏల తీర్మానంపై తెచ్చిన వివాదాస్పద 'ఫిబ్రవరి 12' సర్క్యులర్‌ను సుప్రీం కోర్టు కొట్టివేసిన నేపథ్యంలో ఆర్బీఐ తాజా మార్గదర్శకాలను శుక్రవారం ప్రకటించిన విషయం తెలిసిందే. వీటి ప్రకారం రుణ ఖాతా నిరర్థక ఆస్తిగా ప్రకటించడానికి బ్యాంకులకు 30 రోజుల గడువు లభించింది. ఇంతకుముందు రుణ వాయిదాల చెల్లింపు ఒక్కరోజు ఆలస్యమైనా దాన్ని ఎన్‌పీఏగా ప్రకటించాలని ఆర్బీఐ ఈ ఏడాది ఫిబ్రవరి 12న విడుదల చేసిన మార్గదర్శకాల్లో ఉన్న సంగతి విదితమే. 180 రోజుల్లోగా సదరు ఖాతాదారును దివాల కోర్టులకు పంపాలని బ్యాంకర్లకు ఆర్బీఐ నాడు సూచించింది. బ్యాంకులు, నాబార్డు, ఎగ్జిమ్ బ్యాంక్, సిడ్బీ, స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలకు రూ.2,000 కోట్లు అంతకుమించి బకాయిపడ్డ రుణగ్రహీతలందరికీ ఈ నిబంధన వర్తిస్తుందని చెప్పింది. అయితే దీన్ని అత్యున్నత న్యాయస్థానం ఏప్రిల్‌లో కొట్టేసింది. ఈ క్రమంలో రెండు నెలల తర్వాత ఆర్బీఐ సవరించిన మార్గదర్శకాలతో ముందుకొచ్చింది. 'ఆర్బీఐ కొత్త సర్క్యులర్‌ను స్వాగతిస్తున్నాం. రుణదాతలకు సమయానుసారంగా నిర్ణయాలు తీసుకోవడానికి ఈ సర్క్యులర్ ఎంతగానో దోహదపడుతుంది' అని శనివారం ఇక్కడ ఓ సెమినార్‌కు హాజరైన సందర్భంగా ఐబీఏ చైర్మన్ సునీల్ మెహెతా అన్నారు. కార్పొరేట్ వ్యవహారాల కార్యదర్శి ఇంజేటి శ్రీనివాస్ సైతం ఆర్బీఐ తాజా సర్క్యులర్ స్ఫూర్తిదాయకంగా ఉందని కొనియాడారు.

**నిలకడైన వృద్ధికి అవకాశం: దాస్**

మొండి బకాయిల సమస్య పరిష్కారానికిగాను ప్రకటించిన కొత్త మార్గదర్శకాలు.. రుణ సంస్కృతిలో నిలకడైన వృద్ధికి బాటలు వేయగలవన్న విశ్వాసాన్ని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ వ్యక్తం చేశారు. శనివారం పుణెలో ఎన్‌ఐబీఎం వద్ద జరిగిన మేనేజ్‌మెంట్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లమా 15వ వార్షిక స్నాతకోత్సవానికి హాజరైన ఆయన మాట్లాడుతూ ఎన్‌పీఏలపై ప్రభావవంతమైన చర్యలకే ఆర్బీఐ పెద్దపీట వేస్తుందన్నారు. బ్యాంకింగ్ రంగ ఉనికినే ప్రశ్నార్థకం చేస్తున్న మొండి బకాయిల సమస్యను పరిష్కరించడానికి అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు ఆర్బీఐ కలిసి పని చేస్తున్నాయని గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో బ్యాంకింగ్, బ్యాంకింగేతర రంగాల్లో పాలనాపరమైన సంస్కరణలపై దృష్టి పెడతామని దాస్ స్పష్టం చేశారు. బ్యాంకింగేతర ఆర్థిక సంస్థల (ఎన్‌బీఎఫ్‌సీ) రంగంలో చోటుచేసుకున్న ఒత్తిడిపై ఆందోళన వ్యక్తం చేసిన ఆయన ఎన్‌బీఎఫ్‌సీల పర్యవేక్షణ, నియంత్రణకు నడుం బిగిస్తామన్నారు. త్వరలోనే నగదు సంబంధిత అంశాలపై నూతన మార్గదర్శకాలతో వస్తామని తెలిపారు.

# హైదరాబాద్‌లో ప్రత్యేక కార్పొరేట్ శాఖ

- ఇండియన్ బ్యాంక్ ఎండీ, సీఈవో పద్మజ

**హైదరాబాద్, జూన్ 8:** హైదరాబాద్‌లో ప్రత్యేకంగా ఓ కార్పొరేట్ శాఖను ఏర్పాటు చేయనున్నట్లు ఇండియన్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్, ముఖ్య కార్యనిర్వహణాధికారి పద్మజ చుండూరు తెలిపారు. ఈ ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సంస్థ హైదరాబాద్ జోన్ ఆధ్వర్యంలో కార్పొరేట్ క్లయింట్ సమావేశం జరిగింది. శుక్రవారం జరిగిన ఈ సమావేశంలో బ్యాంక్ ఎండీ, సీఈవో పద్మజ పాల్గొన్నట్లు శనివారం ఓ ప్రకటనలో ఇండియన్ బ్యాంక్ తెలియజేసింది. పారిశ్రామిక వర్గాలకు మరింతగా మద్దతిస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేసిన ఆమె త్వరలోనే ఓ ఎక్స్‌క్లూజివ్ కార్పొరేట్ శాఖను హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తామన్నారు. బ్యాంక్ వృద్ధికి సహకరిస్తున్న కార్పొరేట్లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మౌలిక రంగ ప్రాజెక్టులకు దన్నుగా నిలుస్తూ తెలంగాణ రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములం కావడం గర్వంగా ఉందన్నారు. కాగా, గత ఆర్థిక సంవత్సరం (2018-19)లో బ్యాంక్ ప్రదర్శన బాగుందని, అంతకుముందు ఆర్థిక సంవత్సరం (2017-18)తో పోల్చితే 16 శాతం వృద్ధితో రూ.4.30 లక్షల కోట్ల అంతర్జాతీయ వ్యాపారం చేశామని ఇండియన్ బ్యాంక్ తెలిపింది. స్థూల నిరర్థక ఆస్తులు (జీఎన్‌పీఏ) 7.37 శాతం నుంచి 7.11 శాతానికి, నికర నిరర్థక ఆస్తులు (ఎన్ఎన్‌పీఏ) 3.81 శాతం నుంచి 3.75 శాతానికి తగ్గాయన్నది. 2018-19లో బ్యాంక్ నికర లాభం రూ.321 కోట్లుగా ఉన్నది. ఈ కార్యక్రమంలో బ్యాంక్ జోనల్ మేనేజర్ ఆర్ మనోహర్, ఫీల్డ్ జనరల్ మేనేజర్ సీ భారతీ, పలు కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



సీఈవో పద్మజకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలుకుతున్న ఇండియన్ బ్యాంక్ అధికారులు

# పన్ను ఎగవేతలపై ఉక్కుపాదం

- జీ-20 సదస్సులో కేంద్ర ఆర్థిక మంత్రి సీతారామన్




**న్యూఢిల్లీ/ఫుకువోక, జూన్ 8:** పన్ను ఎగవేతలపై ఉక్కుపాదం మోపుతున్నామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. జపాన్‌లో జరుగుతున్న జీ-20 దేశాల ఆర్థిక మంత్రులు, సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ల సమావేశాల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగానే ప్రారంభ రోజైన శనివారం పన్ను ఎగవేతల నిరోధానికి భారత్ చేస్తున్న కృషిని సభ్య దేశాల మంత్రులకు ఆమె వివరించారు. అంతర్జాతీయ పన్నుల విధానం, ఆధునిక అంతర్జాతీయ పన్నుల వ్యవస్థలపై జరిగిన మంత్రుల సమ్మేళనంలో మాట్లాడుతూ పన్నుల నుంచి తప్పించుకోవాలని, వాటిని ఎగవేయాలని చూసేవారిపట్ల భారత్ అవలంభిస్తున్న కఠిన వైఖరిని, వారిలో మార్పు తెచ్చేందుకు ఆచరిస్తున్న విధానాలను తెలిపారు. వృద్ధిరేటు పురోగతికి పన్నుల సంస్కరణలు దోహదపడగలవని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు. డిజిటల్ ట్యాక్స్‌ను వేగవంతం చేయాలని కూడా జీ-20 ఓ నిర్ణయానికొచ్చింది. ఇదిలావుంటే ఇరు దేశాల మధ్య వాణిజ్య యుద్ధం నేపథ్యంలో ఈ సమావేశాల సందర్భంగా చైనా సెంట్రల్ బ్యాంక్ గవర్నర్‌తో ప్రత్యేకంగా చర్చలు జరిపేందుకు యోచిస్తున్నట్లు అమెరికా ఆర్థిక మంత్రి స్టీవెన్ మ్నూచిన్ చెప్పారు. మెక్సికోతో చర్చలు ఫలప్రదమైన నేపథ్యంలో వాణిజ్య చర్చలను తిరిగి ప్రారంభించాలని చైనాను అమెరికా కోరుతున్నది.

# కార్పొరేట్ మోసాలపై దృష్టి

## కఠిన నిబంధనల్ని తెస్తున్నాం

## చార్టెడ్ అకౌంటెంట్లపై పెరిగిన ఒత్తిడి

## కార్పొరేట్ వ్యవహారాల శాఖ కార్యదర్శి ఇంజేటి శ్రీనివాస్

**న్యూఢిల్లీ, జూన్ 8:** ఇటీవలికాలంలో కార్పొరేట్ సంస్థల్లో వరుస మోసాలు వెలుగు చూస్తున్న నేపథ్యంలో నిబంధనల్ని కఠినతరం చేస్తున్నామని కార్పొరేట్ వ్యవహారాల కార్యదర్శి ఇంజేటి శ్రీనివాస్ తెలిపారు. దీంతో చార్టెడ్ అకౌంటెంట్లు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని అన్నారు. ఐఎల్అండ్ఎఫ్ఎస్ కుంభకోణం తదితర కేసుల్లో నిబంధనల ఉల్లంఘన ఆరోపణలపై దృష్టి పెట్టామని చెప్పారు. శనివారం ఇక్కడ ఓ జాతీయ సదస్సులో పాల్గొన్న ఆయన ఆడిటింగ్ వ్యవస్థ ప్రమాణాలను పెంచే పనిలో కేంద్రం పడిందన్నారు. కార్పొరేట్ సంస్థల కుంభకోణాల వెనుక ఆడిటర్ల పాత్రపై ఆరా తీస్తున్నామన్న ఆయన దీని వల్ల చార్టెడ్ అకౌంటెంట్లు నేడు తీవ్ర అలజడికి లోనవుతున్నట్లు తెలిపారు. 'విలువ లెక్కింపుదారులు ఎందుకు నియంత్రణలో లేకుండా పోయారో.. తెలుసా?' అని ప్రశ్నించిన ఆయన వారికంటూ ఓ ఇనిస్టిట్యూట్ లేకపోవడం వల్లేనని అన్నారు. దీనికంటూ ప్రమాణాలు, మార్గదర్శకాలూ ఏవీ లేవన్నారు. క్లయింట్లు కోరుకున్నట్లుగా విలువను లెక్కిస్తే.. అక్రమాలే జరుగుతాయని, నిస్వార్థంగా, నిజాయితీగా చార్టెడ్ అకౌంటెంట్లు తమ విధులను నిర్వర్తిస్తే కార్పొరేట్ కుంభకోణాలకు, ఆర్థిక మోసాలకు తావుండదన్నారు. కొన్ని చార్టెడ్ అకౌంటెంట్ సంస్థలు సైతం తప్పుదారిలో వెళ్తున్నాయని, చార్టెడ్ అకౌంటెంట్లలో నిజాయితీ పెరుగాలని గతంలో అప్పటి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ సైతం వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే.



**www.prabhakarreddymatrimony.com**



22 సంవత్సరాల అనుభవం అన్ని కులములు 1వ, 2వ, లేట్, India/Abroad
Email: prabhakarpinnama@gmail.com
P. Prabhakar Reddy, M.Com., L.B. Nagar, Hyderabad
Cell No. 9391198332 (W) 9059430595
Branch Office: దిల్‌సుఖ్‌నగర్, సెల్ నం: 63008 65815
www.bcmatrimony.in - 8919664670
రైతు బిడ్డలకు ఉచితంగా సంబంధాలు చూపబడును

**వధువు కావలెను**

★రెడ్డి: 29Y/ 5'8"/ Fair MS-USA/ SWE-USA/ 140K/ 20 Cr ఆస్తి గల వరుడికి వధువు కావలెను. 9391198332, www.prabhakarreddymatrimony.com

★రెడ్డి: 29Y/ 5'7"/ Fair/ MS-USA/ SWE-USA/ 130K/ 25 Cr ఆస్తి గల వరుడికి వధువు కావలెను. 9391198332, www.prabhakarreddymatrimony.com

★రెడ్డి: 29Y/ 5'9"/ Fair/ B.Tech/ SWE-Emp/ 11 Lakhs P/A/ 6 Cr ఆస్తి గల వరుడికి వధువు కావలెను. 9391198332, www.prabhakarreddymatrimony.com

★రెడ్డి: 31Y/ 6'0"/ Fair/ B.Tech/ SWE-Emp/ 22 Lakhs P/A/ 10 Cr ఆస్తి గల వరుడికి వధువు కావలెను. 9391198332, www.prabhakarreddymatrimony.com

★రెడ్డి: 31Y/ 5'10"/ Fair/ MBBS/ MS-Ortho-Doctor/ 1.5 Lakhs P/M/ 10 Cr ఆస్తి గల వరుడికి వధువు కావలెను. 9391198332, www.prabhakarreddymatrimony.com

★రెడ్డి: 29Y/ 5'11"/ Fair/ MBBS-MS/ Ortho-Doctor/ 90,000/- P/M/ 7 Cr ఆస్తి గల వరుడికి వధువు కావలెను. 9391198332, www.prabhakarreddymatrimony.com

★మున్నూరుకాపు: 29Y/ 5'10"/ Fair/ B.Tech/ SWE-Emp/ 14 Lakhs P/A/ 7 Cr ఆస్తి గల వరుడికి వధువు కావలెను. 9391198332, www.prabhakarreddymatrimony.com

★మున్నూరుకాపు:30Y/ 5'9"/ Fair/ B.Tech/ SWE-Emp/ 80,000/- P/M/ 3 Cr ఆస్తి గల వరుడికి వధువు కావలెను. 9391198332, www.prabhakarreddymatrimony.com

★ముదిరాజ్: 31Y/ 5'9"/Fair/ B.Tech/ SWE-Emp/12 Lakhs P/A/ 3 Cr ఆస్తి గల వరుడికి వధువు కావలెను. 9391198332, www.prabhakarreddymatrimony.com

★గౌడ్: 29Y/ 5'8"/ Fair/ Graduation/ Pvt. Job/ 30,000/- P/M/ 2 Cr ఆస్తి గల వరుడికి వధువు కావలెను. 9391198332, www.prabhakarreddymatrimony.com

★యాదవ: 31Y/ 5'8"/ Fair/ M.Tech/ Professor/ 70,000/- P/M/ 2 Cr ఆస్తి గల వరుడికి వధువు కావలెను. 9391198332, www.prabhakarreddymatrimony.com

★ముస్లిం: 29Y/ 5'9"/ Fair/ B.Tech/ SWE-Emp/ 60,000/- P/M/ 3 Cr ఆస్తి గల వరుడికి వధువు కావలెను. 9391198332, www.prabhakarreddymatrimony.com

★వడ్డెర: 30Y/ 5'8"/ Fair/ M.A. B.Ed./ Pvt. Emp./ 30,000/- P/M/ 2 Cr ఆస్తి గల వరుడికి వధువు కావలెను. 9391198332, www.prabhakarreddymatrimony.com

★బెస్త: 30Y/ 5'8"/ M.A. English/ Group-II Officer/ Govt. Emp/ 70,000/- P/M/ 3 Cr ఆస్తి గల వరుడికి వధువు కావలెను. 9391198332, www.prabhakarreddymatrimony.com

★రెడ్డి లేట్ మ్యారేజ్: 40Y/ 5'10"/ Fair/ M.Com/ Govt. Teacher/ 70,000/- P/M/ 7 Cr ఆస్తి గల వరుడికి వధువు కావలెను. 9391198332, www.prabhakarreddymatrimony.com

★SC-మాదిగ: 30Y/ 5'9"/ Fair/ B.Tech/ Govt. Emp/ 50,000/- P/M/ 2 Cr ఆస్తి గల వరుడికి వధువు కావలెను. 9391198332, www.prabhakarreddymatrimony.com

★రెడ్డి రెండవ పెళ్ళి: 31Y/ 5'9"/ Fair/ B.Tech/ SWE-Emp/ 9 Lakhs P/A/ 18 Cr ఆస్తి గల వరుడికి వధువు కావలెను. 9391198332, www.prabhakarreddymatrimony.com

★రెడ్డి రెండవ పెళ్ళి: 40Y/ 5'9"/ Fair/ Graduation/ Govt. Emp/ SWE/ 45,000/- P/M/ 10 Cr ఆస్తి గల వరుడికి వధువు కావలెను. 9391198332, www.prabhakarreddymatrimony.com

★SC-Mala రెండవ పెళ్ళి: 32Y/ 5'8"/ Fair/ B.Tech/ SWE-Emp/ 60,000/- P/M/ 2 Cr ఆస్తి గల వరుడికి వధువు కావలెను. 9391198332, www.prabhakarreddymatrimony.com

★రెడ్డి లేట్ మ్యారేజ్: 36Y/ 5'11"/ Fair/ B.Tech/ Business/ 90,000/- P/M/ 40 Cr ఆస్తి గల వరుడికి వధువు కావలెను. 9391198332, www.prabhakarreddymatrimony.com

**వరుడు కావలెను**

★రెడ్డి: 25Y/ 5'4"/ Fair/ MS-USA/ SWE-USA/ 100K/ 10 Cr ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595, www.prabhakarreddymatrimony.com

★రెడ్డి: 25Y/ 5'5"/ Fair/ MS-USA/ SWE-USA/ 110K/ 3 Cr ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595, www.prabhakarreddymatrimony.com

★రెడ్డి: 24Y/5'5"/Fair/ B.Tech/ SWE-Emp/ 14 Lakhs P/A/ 10 Cr ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595, www.prabhakarreddymatrimony.com

★రెడ్డి: 24Y/ 5'7"/ Fair/ M.Tech/ SWE-Emp/ 10 Lakhs P/A/ 10 Cr ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595, www.prabhakarreddymatrimony.com

★రెడ్డి: 27Y/ 5'7"/ Fair/ MBBS/ PG-Gynic Doctor/ 80,000/- P/M/ 2 Cr ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595, www.prabhakarreddymatrimony.com

★రెడ్డి: 29Y/ 5'4"/ Fair/ MBBS/ MD-Radiology Doctor/ 70,000/- P/M/ 3 Cr ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595, www.prabhakarreddymatrimony.com

★మున్నూరుకాపు:29Y/ 5'5"/ Fair/ B.Tech/ SWE-Emp/ 50,000/- P/M/ 2 Cr ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595, www.prabhakarreddymatrimony.com

★వైశ్య: 29Y/ 5'4"/ Fair/ B.Tech/ SWE-Emp/ 18 Lakhs P/A/ 3 Cr ఆస్తిగల వధువుకు వరుడు కావలెను. 9059430595, www.prabhakarreddymatrimony.com

★ఆర్యవైశ్య: 28Y/ 5'7"/ Fair/ B.Tech/ SWE-Emp/ 30,000/- PM గల వధువుకు వరుడు కావలెను. 9059430595, www.prabhakarreddymatrimony.com

★బెస్త: 28Y/ 5'5"/ Fair/ MBBS/ MD-Dermotology Doctor/ 90,000/- P/M/ 1 Cr ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595, www.prabhakarreddymatrimony.com

★ముస్లిం: 27Y/ 5'4"/ Fair/ B.Tech/ SWE-Emp/ 30,000/- P/M గల వధువుకు వరుడు కావలెను. 9059430595, www.prabhakarreddymatrimony.com

★ముదిరాజ్: 25Y/ 5'4"/ Fair/ B/Tech/ SWE-Emp/ 30,000/- P/M గల వధువుకు వరుడు కావలెను. 9059430595, www.prabhakarreddymatrimony.com

★గౌడ్: 27Y/ 5'4"/ Fair/ B.Tech/ SWE-Emp/ 35,000/- P/M గల వధువుకు వరుడు కావలెను. 9059430595, www.prabhakarreddymatrimony.com

★యాదవ: 27Y/ 5'4"/ Fair/ B.Tech/ SWE-Emp/ 30,000/- P/M గల వధువుకు వరుడు కావలెను. 9059430595, www.prabhakarreddymatrimony.com

★కమ్మ: 28Y/ 5'5"/ Fair/ B.Tech/ SWE-Emp/ 40,000/- P/M గల వధువుకు వరుడు కావలెను. 9059430595, www.prabhakarreddymatrimony.com

★వెలమ: 28Y/ 5'4"/ Fair/ Graduation/ Pvt. Job/ 30,000/- P/M గల వధువుకు వరుడు కావలెను. 9059430595, www.prabhakarreddymatrimony.com

★రెడ్డి రెండవ పెళ్ళి: 29Y/ 5'5"/ Fair/ B.Tech/ SWE-Emp/ 60,000/- P/M/ 5 Cr ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595, www.prabhakarreddymatrimony.com

★రెడ్డి రెండవ పెళ్ళి: 28Y/ 5'4"/ Fair/ MS-USA/ SWE-USA/ 100K/ 2 Cr ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595, www.prabhakarreddymatrimony.com

★మున్నూరుకాపు రెండవ పెళ్ళి: 28Y/ 5'5"/Fair/ B.Tech/ SWE-Emp/ 25,000/- P/M/ 2 Cr ఆస్తి గల పిల్లలు లేని వధువుకు వరుడు కావలెను. 9059430595, www.prabhakarreddymatrimony.com

★ముదిరాజ్: 36Y/ 5'4"/ Fair/ M.Com/ SWE-Emp/ 70,000/- P/M/ 1 Cr ఆస్తి గల వధువుకు వరుడు కావలెను. 9059430595, www.prabhakarreddymatrimony.com

**కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో**

అన్ని కులముల డాక్టర్స్/ఇంజినీర్స్/Govt. Job/NRI/Business/Pharmacy/MBA/MCA/B.Ed/ప్రథమ మరియు డైవర్స్/విడో సరైన జీవిత భాగస్వామి కొరకు సంప్రదించండి: కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో, P.No.178/1, రోడ్ నెం.6, ఎం.జె. కాలనీ (హనుమాన్ టెంపుల్, నియర్ గాయత్రినగర్), మౌలాళి, హైదరాబాద్-40, ఫోన్: 9100357969, 8106303155, 9640876803, 9391265304, 9392493009



కోట్ల శ్రీనివాస్

**వధువు కావలెను**

★రజక: 30/5'9"/MS/Australia/SWE/3 Lakh PM వరునికి B.Tech/M.Tech వధువు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో. ఫోన్ 9392493009, 9100357969

★రజక: 31/5'5"/MBA/SWE 90,000/-PM వరునికి Degree/PG వధువు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో. ఫోన్ 9392493009, 9100357969

★మేరు / దర్జీ:43/5'6"/LLB/డైవర్స్ వరునికి Degree/PG వధువు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో. ఫోన్ 9392493009, 9100357969

★రజక: 29/5'11"/B.Tech/MS/USA/ 100K వరునికి B.Tech/MS/USA వధువు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో. ఫోన్ 9100357969, 9100357969

★అన్ని కులముల వధూ వరుల వివాహ సంబంధాలకై సంప్ర: కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో. ఫోన్ 9392493009, 9100357969

★ CAST No BAR: (డైవర్స్) 49/ LLB/వరునికి Degree/PG వధువు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో. ఫోన్ 9392493009, 9100357969

★పద్మశాలి:31/5'9"/MBA/9 Lakhs PA వరునికి Degree/PG వధువు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో. ఫోన్ 9100357969, 9392493009

★రజక: 30/5'7"/M.Tech/35,000/- PM Govt. జాబ్ వరునికి B.Tech/M.Tech/SWE వధువు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో. ఫోన్ 9100357969, 9392493009

★రజక:28/5'5"/B.Tech(IIM)/30 Lakhs P/A వరునికి Degree/PG అందమైన వధువు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో. ఫోన్ 9100357969, 9392493009

★రజక:33/MSC/5'9"/VROవరునికి Degree/PG/ వెల్‌సెటిల్డ్ వధువు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో. ఫోన్ 9100357969, 9392493009

**వరుడు కావలెను**

★రజక: 24, 5'2", M-Tech వధువుకు M.Tech/Govt.Job/Well Settled వరుడు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్:9392493009/9100357969

★రజక:31,5'1"/MBA/డైవర్స్/26000 P/M వధువుకు MBA/డిగ్రీ/ PG/ Good Settled వరుడు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్: 9392493009/9100357969

★రజక: 24, 5'4", BCS/20,000 P/M Chennai వధువుకు డిగ్రీ/ PG/Well Settled వరుడు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్:9392493009/9100357969

★నాయుడు: 25, 5'5", MBA/ 20,000 P/M వధువుకు MBA/PG/Well Settled వరుడు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్:9392493009/9100357969

★రజక:24, 5'4", BSc(Nursing)/ NALGONDA వధువుకు డిగ్రీ/PG/ Well Settled వరుడు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్:9392493009/9100357969

★రజక:26, 5'4", B.Com వధువుకు డిగ్రీ/PG/Well Settled వరుడు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్:9392493009/9100357969

★రజక: 25, 5'5", MS/USA Now in Hyd వధువుకు MS/USA/Hyd వరుడు కావలెను.కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్:9392493009/9100357969

★రజక: 23/5'6"/Doctor Of Pharmacy/ వధువుకు MS/USA/ వరుడు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్:9392493009/9100357969

★క్రిస్టియన్ వధూవరుల వివాహ సంబంధాల కొరకు సంప్రదించండి. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్:9392493009/9100357969

★రజక:32/B.Tech/SWE/ డైవర్స్/ వధువుకు వరుడు కావలెను. కోట్ల శ్రీనివాస్ మ్యారేజ్ బ్యూరో ఫోన్: 8106303155/ 9392493009/ 9391265304

**శక్తి శ్రీ రెడ్డి మ్యారేజ్ హెల్ప్ లైన్**



దేశిరెడ్డి శోభారెడ్డి, MBA

ఉన్నత విద్య వధూవరుల వివాహ సంబంధాలకై సంప్రదించండి
Flat No. 201, 2nd Floor,Sheshadri Heights Apartment
Opp: SLMS Hospital, Nagole "X" Road, Hyderabad.
నోట్: మా కార్యాలయం నందు ప్రతి ఆదివారం ముందుగా రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి అపాయింట్‌మెంట్ తీసుకున్నవారికి పెళ్ళిచూపులు ఏర్పాటు చేయబడును.
73968 91999

**వధువు కావలెను**

1. రెడ్డి డాక్టర్: USA, MS, Neurologist, 29Y; 5'8"H; Fair గల వరుడుకి తగిన వధువు కావలెను. 9398618816.

2. రెడ్డి : USA, SWE; MS; H1B; 25Y; 5'11"H; /20Cr గల వరుడుకి తగిన వధువు కావలెను. 9398618816.

3. రెడ్డి : USA, SWE; MS; 30Y; 6'0"H; Fair గల వరుడుకి వధువు కావలెను. 9398618816.

4. రెడ్డి : USA, SWE; Green Card Holder/; 32Y; 5'8"H; Fair/5Cr గల వరుడుకి తగిన వధువు కావలెను. 9398618816.

5. రెడ్డి : USA, SWE, MS; H1B; 32Y; 5'9"H;H1B/8Cr గల వరుడుకి తగిన వధువు కావలెను. 9398618816.

6. రెడ్డి : USA, MS; I140; 31Y; 5'9"H/Fair/10Cr గల వరుడుకి తగిన వధువు కావలెను. 9398618816.

7. రెడ్డి : USA, MS; H1B; 30Y; 5'10"H/Fair/8Cr గల వరుడుకి తగిన వధువు కావలెను. 9398618816.

8. రెడ్డి : USA,MS, SWE, H1B, Fair/ 32Y; 5'7"H/5Cr గల వరుడుకి తగిన వధువు కావలెను. 9398618816.

9. రెడ్డి : USA, MS; SWE;H1B 33Y; 5'11"H/Fair/6Cr గల వరుడుకి తగిన వధువు కావలెను. 9398618816.

10. శాతాని : USA, SWE/ H1B; MS; 28Y; 5'8"H; Fair/2Cr గల వరుడుకి తగిన వధువు కావలెను. 9398618816.

11. రెడ్డి డాక్టర్: MBBS; 32Y; 5'6"H; Fair గల వరునికి తగిన వధువు కావలెను. 9398618816

12. రెడ్డి డాక్టర్: MD (General Physician); 28Y; 5.8H; Fair గల వరునికి తగిన వధువు కావలెను. 9398618816

13. రెడ్డి: బిజినెస్‌మేన్; 31Y; 5'11"H; Fair; 50 Cr Property గల వరునికి తగిన వధువు కావలెను. 9398618816

రిజిస్ట్రేషన్ ఫీజు రూ.1000/- మాత్రమే 93986 18816

14. రెడ్డి: PG Job Holder; 31Y; 5'7"H; Fair; 15L P/A గల వరునికి తగిన వధువు కావలెను. 9398618816

15. రెడ్డి: M.Tech Bits Pilani; SWE; 30Y; 5'9"H; Fair; 10L P/A గల వరునికి తగిన వధువు కావలెను. 9398618816

16. రెడ్డి: బిజినెస్; 39Y; 5'10"H గల వరునికి తగిన వధువు కావలెను. 9398618816

17. రెడ్డి: Job Holder; 31Y; 5'10"H గల వరునికి తగిన వధువు కావలెను. 9398618816

18. రెడ్డి: 2nd Marriage; MS; Dubai; 33Y; 5'11"H; 30 Cr Property గల వరునికి తగిన వధువు కావలెను. 9398618816

**వరుడు కావలెను**

1. రెడ్డి: B.Tech; 26Y; 5'3"H; Fair, 2 Cr Property గల వధువుకి తగిన వరుడు కావలెను. 7396891999

2. రెడ్డి: B.Tech; SWE; 27Y; 5'4"H; Fair గల వధువుకి తగిన వరుడు కావలెను. 7396891999

3. రెడ్డి: USA; MS; SWE; 29Y; 5'4"H; Fair గల వధువుకి తగిన వరుడు కావలెను. 7396891999

4. రెడ్డి: USA; MS; SWE; 26Y; 5'5"H; Fair; 10 Cr Property గల వధువుకి తగిన వరుడు కావలెను. 7396891999

5. శాతాని: USA; MS; SWE; SWE; 33Y; 5'4"H; Fair గల వధువుకి కుల పట్టింపులేని వరుడు కావలెను. 7396891999

6. రెడ్డి: USA; MS; SWE; 26Y; 5'4"H; Fair గల వధువుకి తగిన వరుడు కావలెను. 7396891999

7. రెడ్డి: USA; MS; SWE; 28Y; 5'7"H; Fair; 2 Cr Property గల వధువుకి తగిన వరుడు కావలెను. 7396891999

8. రెడ్డి: USA; MS; H1B; SWE; 25Y; 5'2"H గల వధువుకి తగిన వరుడు కావలెను. 7396891999

9. రెడ్డి: 29, 5'6", B.Tech, SWE, Fair గల వధువుకి తగిన వరుడు కావలెను. 7396891999

10. రెడ్డి: 30, 5'5", MCA, Fair గల వధువుకి తగిన వరుడు కావలెను. 7396891999

11. రెడ్డి: 25, 5'6", B.Tech, 10 Cr, Fair గల వధువుకి తగిన వరుడు కావలెను. 7396891999

12. రెడ్డి: 25, 5'4", B.Tech, SWE, Fair గల వధువుకి తగిన వరుడు కావలెను. 7396891999

13. రెడ్డి: 24, 5'4", MBA, Job Holder, 5 CR, Fair గల వధువుకి తగిన వరుడు కావలెను. 7396891999

14. రెడ్డి: 27, 5'5", B.Tech, SWE, Infosys, 2 Cr, Fair గల వధువుకి తగిన వరుడు కావలెను. 7396891999

15. రెడ్డి: 31, 5'4", MCA, Govt Job, Fair గల వధువుకి తగిన వరుడు కావలెను. 7396891999

16. రెడ్డి: 27, 5'4", B.Tech, Fair గల వధువుకి తగిన వరుడు కావలెను. 7396891999

17. రెడ్డి: 32, 5'3", MS, 1 Cr, Fair గల వధువుకి తగిన వరుడు కావలెను. 7396891999

18. రెడ్డి: 26, 5'2", M.Tech, 3 Cr, Fair గల వధువుకి తగిన వరుడు కావలెను. 7396891999

**వెంకటేశ్వర మ్యారేజ్ లైన్స్**

మున్నూరు కాపు స్పెషల్
అన్ని కులములు 1వ, 2వ, లేట్ /India/Abroad
కొలిశెట్టి సోమయ్య నాయుడు
Head Office: అల్కాపురి, నాగోల్, హైదరాబాద్
9247523555/9666160907/040-48509994
Branch Office: RTC 'X' Road, Piller No.3
7093499919/8639065571/040-40032881



**అమ్మాయిలు**

★మున్నూరు కాపు:27y, 5'4", Fair BE, MS, USA, SWE, USA, 120K, వెల్‌సెటిల్డ్ అమ్మాయికి అబ్బాయి కావలెను. 7093499919

★మున్నూరు కాపు:30y, 5'4", Fair B.Tech, MS-USA, SWE-USA, 150K, 1Cr అమ్మాయికి అబ్బాయి కావలెను. 7093499919

★మున్నూరు కాపు: 35y, 5'3", Fair MD Medical Doctor, USA, 150K Only one Daughter, Any SWE, Dr, LLB, USA Match కావలెను. 7093499919

★మున్నూరు కాపు: 27y, 5'4", Fair MBBS, PG (Anasthesia) అమ్మాయికి Any Doctor అబ్బాయి కావలెను. 7093499919

★మున్నూరు కాపు: 22y, 5'6", Fair Good Looking, B.Tech, SWE, HYD, 50,000 P/M, Settled అమ్మాయికి అబ్బాయి కావలెను. 7093499919

★మున్నూరు కాపు: 31y, 5'4", Fair M-Tech, Preparing for IAS Well Settled అమ్మాయికి అబ్బాయి కావలెను. 7093499919

★మున్నూరు కాపు: 26y, 5'5", Fair B-Tech, MBA, SWE, Singapore అమ్మాయికి అబ్బాయి కావలెను. 7093499919

★మున్నూరు కాపు: 25y, 5'6", Fair B.Tech (CSE), SWE, Chennai, 1Cr అమ్మాయికి అబ్బాయి కావలెను. 7093499919

★మున్నూరు కాపు: 26y, 5'5", Fair B.Tech, MBA, Own Business, 3 కోట్ల ఆస్తి గల అమ్మాయికి అబ్బాయి కావలెను. 7093499919

★రెండో పెళ్ళి-కులపట్టింపు లేదు: 34y, 5'3", Fair, MBBS, MD Anesthesia Doctor, అమ్మాయికి Any Country, Any Doctor, అబ్బాయి కావలెను. 7093499919

**అబ్బాయిలు**

★మున్నూరు కాపు: 30y, 6'0", Fair B-Tech, MS USA, SWE USA,H1B (Green Card Process), 6 Lakhs P/M అబ్బాయికి అమ్మాయి కావలెను. 7093499919

★మున్నూరు కాపు: 28y, 5'8", Fair B-Tech, MS USA, SWE USA, Senior SW 150K, 10Cr అబ్బాయికి అమ్మాయి కావలెను. 7093499919

★మున్నూరు కాపు: 29y, 5'6", Fair B-Tech, Bank Officer (ICICI), 70,000/- PM, Well Settled అబ్బాయికి అమ్మాయి కావలెను 7093499919

★మున్నూరు కాపు:32y, 5'9", Fair, B-Tech, (IIM), Business Development Manager in Chennai, 1,25,000/-PM, 5Cr అబ్బాయికి అమ్మాయి కావలెను. 7093499919

★మున్నూరు కాపు: 31y, 5'10", B.Tech (MGIT), GE-General Electrical, Hyd, 1.20 Lakhs P/M 10 Cr అబ్బాయికి అమ్మాయి కావలెను. 7093499919

★మున్నూరు కాపు: 32y, 6'0", Fair B-Tech, MBA, SWE-Bangalore 1 లక్ష PM, 10 Cr అబ్బాయికి అమ్మాయి కావలెను. 7093499919

★మున్నూరు కాపు: 29y, 5'8", Fair MBBS, MD, General Medicine, Hyd, 10 Cr అబ్బాయికి అమ్మాయి కావలెను. 7093499919

★మున్నూరు కాపు: 31y, 5'9", Fair MBBS, PG Doctor, అబ్బాయికి అమ్మాయి కావలెను. 7093499919

★వైశ్య: 33y, 5'8", Fair, Hotel Management, 50,000/- PM Well Settled అబ్బాయికి అమ్మాయి కావలెను. 7093499919

★రెండో పెళ్ళి మున్నూరు కాపు: 40y, 5'3", Fair B-Tech, SWE HYD, 50,000/- PM, 4 కోట్ల ఆస్తి గల అబ్బాయికి అమ్మాయి కావలెను. 7093499919

## నేడు ఎంసెట్ ఫలితాలు

### మధ్యాహ్నం 12 గంటలకు విడుదలచేయనున్న విద్యామండలి చైర్మన్ పాపిరెడ్డి

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** తెలంగాణ రాష్ట్ర ఇంజినీరింగ్, అగ్రికల్చర్, మెడికల్ కామన్ ఎంట్రెన్స్ టెస్టు (టీఎస్ ఎంసెట్-2019) ఫలితాలు ఆదివారం మధ్యాహ్నం 12.00 గంటలకు విడుదలకానున్నాయి. వీటిని రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ తుమ్మల పాపిరెడ్డి కూకట్‌పల్లిలోని జేఎన్టీయూహెచ్ క్యాంపస్‌లో విడుదలచేయనున్నారు. ఇందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని ఎంసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ ఎన్ యాదయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంజినీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ కళాశాలల్లో సీట్ల భర్తీ కోసం మే మూడు నుంచి తొమ్మిది వరకు 94 కేంద్రాల్లో ఆన్‌లైన్ ఎంసెట్-2019 పరీక్ష నిర్వహించారు. ఇందుకు ఇంజినీరింగ్ విభాగంలో 1.42 లక్షల మంది, అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో 74,981 మంది విద్యార్థులు హాజరయ్యారు. టీఎస్ ఎంసెట్-2019 అధికారిక వెబ్‌సైట్‌తోపాటు www.ntnews.comలో కూడా ఫలితాలు అందుబాటులో ఉంటాయి.



## బావిలో పడ్డ చిరుత.. నిచ్చనెక్కి బయటకు

### నిర్మల్ రాజూరా అడవుల్లో ఘటన • రెండు గంటలు శ్రమించి బయటకు రప్పించిన అధికారులు

**ఖానాపూర్:** నిర్మల్‌జిల్లా ఖానాపూర్ అడవుల్లో శనివారం ఓ చిరుత వ్యవసాయబావిలో ప్రమాదవశాత్తూ పడిపోయింది. శనివారం వేకువజామున అడవిలో ఆహారం కోసం జంతువును వేటాడుతూ వచ్చిన చిరుత వ్యవసాయ బావిలో పడిపోయింది. దాన్ని బయటకు తీయడానికి ఖానాపూర్ రేంజ్ అటవీ అధికారులు, సిబ్బంది అక్కడికి చేరుకున్నారు. పొడువాటి నిచ్చెన తయారుచేయించి దాన్ని బావిలోకి వదిలారు. సుమారు రెండు గంటల పాటు శ్రమించగా నిచ్చెన సహాయంతో పైకివచ్చిన చిరుత సమీపంలోని అడవుల్లోకి పారిపోయిందని ఖానాపూర్ రేంజర్ గుగ్లోతు వినాయక్ తెలిపారు. చిరుత వయస్సు సుమారు మూడేండ్లు ఉంటుందని తెలిపారు. చిరుత బావిలో పడినప్పటికీ అందులో నీళ్లు ఉండటంతో దానికి పెద్దగా గాయాలు కాలేదని తెలిపారు.




## పాయింట్ల పట్టిక

| స్థానం | జట్టు | ఆ | గె | ఓ | ఫ.తే. | ర.రే | పా |
|---|---|---|---|---|---|---|---|
| 1. | న్యూజిలాండ్ | 2 | 2 | 0 | 0 | +2.27 | 4 |
| 2. | ఇంగ్లండ్ | 3 | 2 | 1 | 0 | +1.30 | 4 |
| 3. | ఆస్ట్రేలియా | 2 | 2 | 0 | 0 | +1.05 | 4 |
| 4. | శ్రీలంక | 3 | 1 | 1 | 1 | -1.51 | 3 |
| 5. | పాకిస్థాన్ | 3 | 1 | 1 | 1 | -2.41 | 3 |
| 6. | వెస్టిండీస్ | 2 | 1 | 1 | 0 | +2.05 | 2 |
| 7. | భారత్ | 1 | 1 | 0 | 0 | +0.30 | 2 |
| 8. | బంగ్లాదేశ్ | 3 | 1 | 2 | 0 | -0.71 | 2 |
| 9. | దక్షిణాఫ్రికా | 3 | 0 | 3 | 0 | -0.95 | 0 |
| 10. | ఆఫ్ఘనిస్థాన్ | 2 | 0 | 2 | 0 | -1.26 | 0 |

ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, ఫ.తే- ఫలితం తేలనివి, ర.రే - నెట్ రన్‌రేట్, పా-పాయింట్లు,

**వరల్డ్ కప్‌లో నేడు** | భారత్ X ఆస్ట్రేలియా - 3 గం. | స్టార్ స్పోర్ట్స్‌లో

**అత్యధిక పరుగులు** 260 షకీబ్ (బంగ్లాదేశ్)

**అత్యధిక వికెట్లు** 8 ఫెర్గూసన్ (న్యూజిలాండ్)

చినుకు చినుకుగా ప్రారంభమైన పరుగుల వాన బంగ్లాను ముంచెత్తింది. ఒకటి రెండు పరుగులతో మొదలైన మోత.. బౌండ్రీలు, సిక్సర్లతో సునామీలా చుట్టేసింది. గత మ్యాచ్‌లో పాకిస్థాన్ చేతిలో భంగపడ్డ ఆతిథ్య ఇంగ్లండ్ జూలు విదిల్చి ఫుల్ స్వింగ్‌లోకి వచ్చింది. జాసన్ రాయ్ భారీ శతకంతో ఇంగ్లిష్ జట్టు ప్రపంచకప్‌లోనే తమ అత్యధిక స్కోరు నమోదు చేసింది. ఛేదనలో షకీబ్ ఒంటరి పోరాటం ఓటమి అంతరాన్ని తగ్గించగలిగిందే తప్ప మ్యాచ్ గతిని మార్చలేకపోయింది.

# ఎదురులేని ఇంగ్లండ్



రాయ్ (153)

## రాయ్ సూపర్ సెంచరీ, ఇంగ్లండ్ 386/6

### బంగ్లాపై 106 పరుగులతో ఘన విజయం

### షకీబ్ సెంచరీ వృథా

**కార్డిఫ్:** పరుగుల వరద పారిన సోఫియా గార్డెన్ పిచ్‌పై ఆతిథ్య ఇంగ్లండ్‌దే పైచేయి అయింది. శనివారం బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో మోర్గాన్‌సేన 106 పరుగులతో ఘనవిజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 50 ఓవర్లలో 6 వికెట్లకు 386 పరుగులు చేసింది. ఓపెనర్ జాసన్ రాయ్ (121 బంతుల్లో 153; 14 ఫోర్లు, 5 సిక్సర్లు) భారీ శతకంతో విజృంభించగా.. బట్లర్ (44 బంతుల్లో 64; 2 ఫోర్లు, 4 సిక్సర్లు), బెయిర్‌స్టో (51) రాణించారు. అనంతరం లక్ష్యఛేదనలో స్టార్ ఆల్‌రౌండర్ షకీబుల్ హసన్ (119 బంతుల్లో 121; 12 ఫోర్లు, 1 సిక్స్) పోరాడినా.. మిగిలినవారు బ్యాట్లెత్తేయడంతో బంగ్లా 48.5 ఓవర్లలో 280 పరుగులకే పరిమితమైంది. రాయ్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

**ఒకరి తర్వాత ఒకరు..**
గత మ్యాచ్‌లో భారీ స్కోరు ఛేదించడంలో చతికిలపడ్డ ఇంగ్లండ్‌కు ఈ మ్యాచ్‌లో బంగ్లాదేశ్ గోల్డెన్ చాన్స్ ఇచ్చింది. బంగ్లా కెప్టెన్ మొర్తజా టాస్ గెలిచి ఇంగ్లండ్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. ఇక అక్కడి నుంచి మొదలైన మోత ఏ దశలోనూ ఆగలేదు. క్రీజులోకి వచ్చిన ప్రతీ బ్యాట్స్‌మెన్ బాదుడే పరమావధిగా రెచ్చిపోవడంతో ఇంగ్లండ్ భారీ స్కోరు చేయగలిగింది. ఓపెనర్లు రాయ్, బెయిర్‌స్టో సాధికారికంగా ఆడటంతో పవర్‌ప్లే ముగిసేసరికి ఇంగ్లండ్ 67/0తో నిలిచింది. తొలి వికెట్‌కు 128 పరుగులు జోడించాక బెయిర్‌స్టో ఔటైనా.. రాయ్ వెనకడుగు వేయలేదు. గత మ్యాచ్ సెంచరీ హీరో రూట్ (21) పెద్దగా ఆకట్టుకోలేకపోగా.. 92 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్న రాయ్ చూస్తుండగానే జట్టు స్కోరు 200 దాటించాడు. సెంచరీ పూర్తి చేసుకున్న ఆనందంలో బంతివైపే చూసుకుంటూ పరిగెత్తిన రాయ్ అంపైర్ జోయల్ విల్సన్‌ను ఢీకొట్టడంతో డగౌట్‌లో నవ్వులు పూశాయి. అనంతరం మరింతగా రెచ్చిపోయిన రాయ్ వరుస సిక్సర్లతో విరుచుకుపడి 150 మార్క్ దాటిన వెంటనే ఔటయ్యాడు. ఆ తర్వాత కెప్టెన్ మోర్గాన్ (35)తో కలిసి బట్లర్ నాలుగో వికెట్‌కు 95 పరుగులు జోడించి స్కోరును 300 దాటించాడు. చివర్లో స్టోక్స్ (6) విఫలమైనా.. వోక్స్ (18), ప్లంకెట్ (27) ధాటిగా ఆడి జట్టుకు రికార్డు స్కోరు అందించారు.



షకీబ్ (121)

**అతనొక్కడే పోరాడినా..**
భారీ టార్గెట్ ఛేజింగ్‌లో బంగ్లాకు శుభారంభం దక్కలేదు. ఆర్చర్ వేసిన నాలుగో ఓవర్‌లో సౌమ్య సర్కార్ (2) ఔటయ్యాడు. క్రీజులో ఉన్నంత సేపు ఇబ్బంది పడ్డ తమీమ్ ఇక్బాల్ (19) కూడా త్వరగానే వెనుదిరిగాడు. ఈ దశలో ముష్ఫికర్ రహీమ్ (44)తో కలిసి షకీబ్ ఇన్నింగ్స్‌ను నడిపించాడు. ఆచితూచి ఆడుతూనే వీలు చిక్కినప్పుడల్లా భారీ షాట్లకు దిగడంతో స్కోరు బోర్డు పరుగులు పెట్టింది. మూడో వికెట్‌కు 106 పరుగులు జోడించాక తమీమ్ పెవిలియన్ చేరగా, మిథున్ (0) విఫలమయ్యాడు. మరో ఎండ్ నుంచి సరైన సహకారం లేకున్నా ఒంటరి పోరాటం చేసిన షకీబ్ సెంచరీ పూర్తయ్యాక ఔటవడంతో మ్యాచ్‌పై బంగ్లా ఆశలు వదులుకుంది. ఇంగ్లండ్ బౌలర్లలో స్టోక్స్, ఆర్చర్ చెరో 3 వికెట్లు పడగొట్టారు.

### స్కోరు బోర్డు

**ఇంగ్లండ్:** రాయ్ (సి) మొర్తజా (బి) మెహిదీ హసన్ 153, బెయిర్‌స్టో (సి) మెహదీ (బి) మొర్తజా 51, రూట్ (బి) సైఫుద్దీన్ 21, బట్లర్ (సి) సర్కార్ (బి) సైఫుద్దీన్ 64, మోర్గాన్ (సి) సర్కార్ (బి) మెహదీ 35, స్టోక్స్ (సి) మొర్తజా (బి) ముస్తఫిజుర్ 6, వోక్స్ (నాటౌట్) 18, ప్లంకెట్ (నాటౌట్) 27, **ఎక్స్‌ట్రాలు:** 11, **మొత్తం:** 50 ఓవర్లలో 386/6. **వికెట్ల పతనం:** 1-128, 2-205, 3-235, 4-330, 5-340, 6-341, **బౌలింగ్:** షకీబ్ 10-0-71-0, మొర్తజా 10-0-68-1, సైఫుద్దీన్ 9-0-78-2, ముస్తఫిజుర్ 9-0-75-1, మెహదీ 10-0-67-2, మొసద్దిక్ 2-0-24-0.

**బంగ్లాదేశ్:** తమీమ్ (సి) మోర్గాన్ (బి) వుడ్ 19, సౌమ్య (బి) ఆర్చర్ 2, షకీబ్ (బి) స్టోక్స్ 121, రహీమ్ (సి) రాయ్ (బి) ప్లంకెట్ 44, మిథున్ (సి) బెయిర్‌స్టో (బి) రషీద్ 0, మహ్మదుల్లా , మొసద్దిక్ (సి) ఆర్చర్ (బి) స్టోక్స్ 26, సైఫుద్దీన్ (బి) స్టోక్స్ 5, మెహదీ (సి) బెయిర్‌స్టో (బి) ఆర్చర్ 12, మొర్తజా (నాటౌట్) 4, ముస్తఫిజుర్ (సి) బెయిర్‌స్టో (బి) ఆర్చర్ 0, **ఎక్స్‌ట్రాలు:** 19, **మొత్తం:** 48.5 ఓవర్లలో 280 ఆలౌట్. **వికెట్ల పతనం:** 1-8, 2-63, 3-169, 4-170, 5-219, 6-254, 7-261, 8-264, 9-280, 10-280, **బౌలింగ్:** వోక్స్ 8-0-67-0, ఆర్చర్ 8.5-2-29-3, ప్లంకెట్ 8-0-36-1, వుడ్ 8-0-52-2, రషీద్ 10-0-64-1, స్టోక్స్ 6-1-23-3.

**1** ప్రపంచకప్‌లో ఇంగ్లండ్‌కు ఇదే అత్యధిక స్కోరు(386/6). 2011లో భారత్‌పై 338/8 రికార్డు తెరమరుగైంది.

**7** వన్డేల్లో 300 పరుగులు చేయడం ఇంగ్లండ్‌కు వరుసగా ఇది ఏడోసారి.

**14** ఈ మ్యాచ్‌లో ఇంగ్లిష్ బ్యాట్స్‌మెన్ కొట్టిన సిక్స్‌లు. ప్రపంచకప్‌లో ఇంగ్లండ్‌కు ఇవే అత్యధికం.

# ఫ్రెంచ్ క్వీన్ బార్టీ



### ఫైనల్లో వొండ్రుసోవాపై గెలుపు.. తొలిసారి గ్రాండ్‌స్లామ్ కైవసం

### పురుషుల సెమీస్‌లో జొకోవిచ్‌కు థీమ్ షాక్

ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో సరికొత్త చరిత్ర. ఇన్నాళ్లు అందని ద్రాక్షగా ఊరిస్తూ వచ్చిన టైటిల్‌ను ఆస్ట్రేలియా వర్ధమాన తార ఆష్లే బార్టీ అద్భుతంగా ఒడిసిపట్టుకుంది. ఎలాంటి అంచనాల్లేకుండా బరిలోకి దిగి ఎదురైన ప్రత్యర్థినల్లా చిత్తుచేస్తూ తన కెరీర్‌లో తొలిసారి ఫ్రెంచ్ టైటిల్‌ను ముద్దాడి ఆస్ట్రేలియా 46 ఏండ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించింది. టెన్నిస్ నుంచి క్రికెటర్‌గా మారి..మళ్లీ రాకెట్ పట్టి అనుకున్నది సాధించింది. మార్గరెట్ కోర్టు తర్వాత ఫ్రెంచ్ ఓపెన్ గెలిచిన రెండో ఆస్ట్రేలియన్‌గా బార్టీ రికార్డుల్లోకి ఎక్కింది.

**పారిస్:** ప్రతిష్ఠాత్మక ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో కొత్త చాంపియన్ అవతరించింది. శనివారం పూర్తి ఏకపక్షంగా సాగిన ఫైనల్లో బార్టీ 6-1, 6-3 తేడాతో వొండ్రుసోవా(చెక్ రిపబ్లిక్)పై విజయం సాధించింది. గంటా పది నిమిషాల పాటు జరిగిన తుది పోరులో బార్టీ ఆద్యంతం ఆధిపత్యం ప్రదర్శించింది. మ్యాచ్ మొత్తమ్మీద మూడు ఏస్‌లు కొట్టిన బార్టీ..27 విన్నర్లు సాధించింది. మెరుపు వేగంతో కూడిన సర్వీస్‌లకు తోడు కోర్టు నలువైపులా చిరుతలా కదులుతూ ప్రత్యర్థిని ఉక్కిరిబిక్కిరి చేసింది. మ్యాచ్ గెలిచిన తర్వాత భావోద్వేగాన్ని ఆపుకోలేక కోర్టులోనే కంటతడి పెట్టింది. 1973లో ఆస్ట్రేలియా గ్రేట్ మార్గరేట్ కోర్టు తర్వాత ఫ్రెంచ్ ఓపెన్ గెలిచిన రెండో ఆస్ట్రేలియా ప్లేయర్‌గా ఆష్లే రికార్డు సొంతం చేసుకుంది. టైటిల్ గెలువడం ద్వారా బార్టీ రెండో ర్యాంక్‌కు చేరుకునే అవకాశముంది.

**జొకోవిచ్‌కు షాక్:** తన కెరీర్‌లో రెండోసారి ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్ ముద్దాడాలన్న ఈ సెర్బియా స్టార్ కల చెదిరింది. శనివారం కొనసాగిన సింగిల్స్ సెమీస్‌లో జొకోవిచ్ 2-6, 6-3, 5-7, 7-5, 5-7తో డొమినిక్ థీమ్(ఆస్ట్రియా) చేతిలో ఓటమి చవిచూశాడు. శుక్రవారం వర్షం కారణంగా అర్ధంతరంగా ఆగిపోయిన మ్యాచ్‌ను శనివారం కొనసాగించారు. నాలుగు గంటల 13 నిమిషాల పాటు జరిగిన పోరులో మూడో సెట్‌ను థీమ్‌కు చేజార్చుకున్న నోవాక్.. నాలుగో సెట్‌ను దక్కించుకుని మళ్లీ పోటీలోకి వచ్చాడు. నిర్ణయాత్మక ఐదో సెట్‌లో థీమ్ మైదానంలో చురుకుగా కదులుతూ 7-5తో సెట్‌తో పాటు మ్యాచ్‌ను తన వశం చేసుకున్నాడు. ఆదివారం జరిగే సింగిల్స్ ఫైనల్లో డిఫెండింగ్ చాంపియన్ రఫెల్ నాదల్‌తో థీమ్ తలపడుతాడు.

ప్రైజ్‌మనీ 18 కోట్లు

"నేను నమ్మలేకున్నా. నోట మాట రావడం లేదు. ఈ రోజు పూర్తి స్థాయి మ్యాచ్ ఆడా. నా ప్రదర్శన పట్ల గర్వపడుతున్నా. - ఆష్లే బార్టీ"



ధోనీ

పడిలేచిన కెరటానికి నిలువెత్తు నిదర్శనం.. పోరాట పటిమకు పర్యాయపదం. ఐసీసీ ఈవెంట్లలో ఎంతటి ప్రత్యర్థినైనా చెడుగుడు ఆడుకునే డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియా ప్రపంచకప్‌లో అసలు సిసలు పోరుకు రెడీ అవుతున్నది. తొలి మ్యాచ్‌లో ఆఫ్ఘన్‌పై.. మలి మ్యాచ్‌లో విండీస్‌పై నెగ్గిన ఆసీస్ మూడో మెట్టుపై బలమైన భారత్‌ను ఢీకొననుంది.

సఫారీలపై తమ స్థాయికి తగ్గట్లు కాకున్నా ఓ మోస్తరు విజయంతో ఖాతా తెరిచిన టీమ్‌ఇండియా.. అప్రతిహత విజయాలతో దూసుకెళ్తున్న ఆస్ట్రేలియా కొమ్ములు వంచాలనే కసిమీద ఉన్నది. బౌలర్ల ప్రదర్శనకు బ్యాట్స్‌మెన్ కృషి తోడైతే భారత్‌కు తిరుగుండదు. ఇటీవలి కాలంలో దూకుడుకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన కోహ్లీ సేన.. ఐదుసార్లు ప్రపంచ చాంపియన్ ఆసీస్‌ను నిలువరిస్తే మానసికంగా శిఖరాగ్రానికి చేరుతుందనేది అందరి వాదన. మరి దాన్ని నిజం చేస్తూ మనవాళ్లు రెచ్చిపోతారా.. ఒత్తిడిని జయించడంలో ఘనాపాటి అయిన కంగారూలు సత్తాచాటుతారా చూడాలి.



ఫించ్

**నేడు ఆస్ట్రేలియాతో భారత్ ఢీ**

**విరాట్ సేన విజృంభిస్తుందా**

**ఫించ్ గ్యాంగ్ పంచ్ కొడుతుందా**

# ప్రతీకార పోరు

**లండన్:**

ప్రపంచకప్‌లో ఫేవరెట్ ట్యాగ్‌తో బరిలో దిగిన భారత్, ఆస్ట్రేలియా ఓవల్ వేదికగా ఆదివారం అమీతుమీ తేల్చుకోనున్నాయి. తొలి రెండు మ్యాచ్‌ల్లో గెలిచిన కంగారూలు జోరుమీదుంటే.. సఫారీలను చిత్తుచేసిన టీమ్‌ఇండియా మంచి ఊపులో ఉంది. ఐసీసీ టోర్నీల్లో మెరుగ్గా ఆడే ఆస్ట్రేలియాపై విజయం సాధించాలంటే టీమ్‌ఇండియా అత్యుత్తమ ప్రదర్శన కొనసాగించాల్సి ఉంటుంది. మూన్నెళ్ల ముందు మామూలుగా కనిపించిన ఆసీస్ ఇప్పుడు అన్ని విభాగాల్లో శత్రుదుర్భేద్యంగా తయారైంది. వరుసగా 10 మ్యాచ్‌ల్లో గెలుపొందిన ఫించ్‌సేనకు టీమ్‌ఇండియా చెక్ పెడుతుందా అనేది నేడే తేలనుంది.

**బాధ్యతలు పంచుకోవాలి..**
తొలి మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాపై నెగ్గి బోణీ కొట్టిన భారత్.. ఆసీస్‌పై కూడా అదే జోరు కొనసాగించాలని చూస్తున్నది. సఫారీలతో మ్యాచ్‌లో బౌలర్లు తమ బాధ్యత సక్రమంగా నిర్వర్తించారు. బ్యాట్స్‌మెన్ ఇంకాస్త జాగ్రత్తగా ఆడాల్సిన అవసరం ఉంది. హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ ఫామ్‌లోకి రావడం సానుకూలాంశం. మంచి టచ్‌లో కనిపించిన ధవన్ భారీ ఇన్నింగ్స్ బాకీ ఉన్నాడు. రాహుల్ చక్కటి ఆరంభాన్ని వినియోగించుకోలేకపోయాడు. ఇక సౌతాంప్టన్‌లో పరుగులు తీసేందుకు ఇబ్బంది పడ్డ కెప్టెన్ విరాట్.. ఓవల్‌లో బౌండ్రీల వరద పారించాలని భావిస్తున్నాడు. ధోనీ, జాదవ్, పాండ్యాకు ఈ మ్యాచ్‌లో పరీక్ష ఎదురయ్యే అవకాశం ఉంది. పిచ్ సీమర్లకు అనుకూలించే చాన్స్ ఉండటంతో షమీ జట్టులోకి రావడం ఖాయమే. అయితే అతడి కోసం కుల్దీప్‌ను తప్పిస్తారా? లేక, సఫారీలను ఓ ఆటాడుకున్న 'కుల్చా'జోడీని విడదీయకుండా భువీని పక్కన పెడతారా అనేది తేలాల్సి ఉంది.

**ఆసీస్‌కు అసలు పరీక్ష ఇదే**
ఆడిన రెండు మ్యాచ్‌ల్లో గెలిచి పాయింట్ల పట్టిక పైభాగంలో ఉన్న ఆస్ట్రేలియాకు మెగాటోర్నీలో ఇప్పటివరకు సరైన సవాలు ఎదురుకాలేదనే చెప్పాలి. తొలి మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్థాన్‌పై అలవోకగా నెగ్గిన ఆసీస్‌కు.. రెండో మ్యాచ్‌లో విండీస్ పోటీనిచ్చేందుకు ప్రయత్నించినా.. కంగారూల అనుభవం ముందు వారి పోరాటం నిలువలేదు. కరీబియన్ పేసర్లను ఎదుర్కోలేక చేతులెత్తేసిన ఆసీస్ ఓపెనర్లు డేవిడ్ వార్నర్, ఆరోన్ ఫించ్.. యార్కర్ కింగ్ జస్ప్రీత్ బుమ్రాను ఎలా ఎదుర్కొంటారనేది ఆసక్తికరం.







### ఆ సమరం.. రసవత్తరం

**2011 ప్రపంచకప్ క్వార్టర్ ఫైనల్..**
**వేదిక: అహ్మదాబాద్‌లోని పటేల్ స్టేడియం..**
**ప్రత్యర్థులు: భారత్, ఆస్ట్రేలియా.**
డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలో దిగిన ఆస్ట్రేలియా మొదట బ్యాటింగ్ చేసి నిర్ణీత ఓవర్లలో 6 వికెట్లకు 260 పరుగులు చేసింది. కెప్టెన్ రికీ పాంటింగ్ (104) శతక్కొట్టాడు. బ్రెట్‌లీ, జాన్సన్, షాన్ టైట్, వాట్సన్ వంటి బౌలర్లను ఎదుర్కొంటూ అంతటి లక్ష్యాన్ని భారత్ ఛేదిస్తుందా అని సర్వత్రా ఉత్కంఠ. ఈ ఒక్క మ్యాచ్ గెలిస్తే చాలు సెమీఫైనల్, ఫైనల్లో ఈజీగా గెలవొచ్చు. కానీ కొరుకుడు పడని ఆసీస్ వారధి దాటడమే మహాకష్టం అనుకుంటున్న తరుణంలో.. ఏ ఒక్కరి ప్రదర్శనపైనో ఆధారపడకుండా.. మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ (53), గంభీర్ (50), యూవరాజ్ సింగ్ (57) సమిష్టిగా అదరగొట్టడంతో టీమ్‌ఇండియా జయభేరి మోగించింది. అనుకున్నట్లే ఆ తర్వాత సెమీస్‌లో పాక్‌ను.. ఫైనల్లో లంకను పడగొట్టి రెండోసారి జగజ్జేతగా నిలిచింది.

### కంగారుల రిటర్న్ గిఫ్ట్

**2015 ప్రపంచకప్ సెమీఫైనల్..**
**వేదిక: సిడ్నీ క్రికెట్ స్టేడియం..**
**ప్రత్యర్థులు: భారత్, ఆస్ట్రేలియా.**
గోడకు కొట్టిన బంతి ఎంత వేగంగా తిరిగొస్తుందో.. అంతే వేగంగా ఆసీస్ రిటర్న్ గిఫ్ట్ ఇచ్చింది. గత ప్రపంచకప్‌లో భారత్ చేతిలో ఎదురైన పరాజయానికి బదులు తీర్చుకోవాలనే కసిమీదున్న కంగారూలకు ధోనీసేన సెమీఫైనల్లో ఎదురుపడింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆసీస్.. స్మిత్ (105), ఫించ్ (81) చెలరేగడంతో 7 వికెట్లకు 328 పరుగుల భారీ స్కోరు చేసింది. లీగ్ దశలో ప్రతి మ్యాచ్‌లోనూ ప్రత్యర్థిని ఆలౌట్ చేసిన భారత బౌలింగ్ దళం ముఖ్యమైన మ్యాచ్‌లో భారీగా పరుగులిచ్చుకుంది. అనంతరం భారీ లక్ష్య ఛేదనలో మన బ్యాట్స్‌మెన్ రోహిత్ (34), ధవన్ (45), రహానే (44), ధోనీ (65)కి మంచి ఆరంభాలు లభించినా కీలక దశల్లో ఒత్తిడికి తలొగ్గి వెనుదిరగడంతో జట్టు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. ఇంకేముంది లీగ్‌లో ఓటమి ఎరుగకుండా నాకౌట్ చేరిన ధోనీ సేన సెమీస్ అడ్డంకి దాటలేక రిక్తహస్తాలతో వెనుదిరిగింది.

### 2003 ప్రపంచకప్

**లీగ్‌దశతో పాటు తుదిపోరులో.. ఆస్ట్రేలియాతో ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ భారత్ ఓటమి పాలైంది. మొదటి మ్యాచ్‌లో బ్యాటింగ్ వైఫల్యంతో 125 పరుగులకే ఆలౌటైన గంగూలీ సేన.. ఫైనల్లో 360 పరుగుల లక్ష్యాన్ని ఛేదించలేక చతికిలబడింది.**

### పిచ్

ప్రపంచకప్ ఆరంభ మ్యాచ్ ఇక్కడే జరిగింది. మ్యాచ్‌కు వర్షం ఆటంకం కలిగించే చాన్స్ లేదు. టాస్ నెగ్గిన జట్టు లక్ష్యఛేదనకు మొగ్గుచూపొచ్చు. ఈ పిచ్‌పైనే చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో భారత్ ఓడింది.

### తుది జట్లు (అంచనా)

**భారత్:** రోహిత్, ధవన్, కోహ్లీ (కెప్టెన్), రాహుల్, ధోనీ, పాండ్యా, జాదవ్, భువనేశ్వర్/షమీ, కుల్దీప్, చహల్, బుమ్రా.

**ఆస్ట్రేలియా:** ఫించ్ (కెప్టెన్), వార్నర్, ఖవాజ, స్మిత్, మ్యాక్స్‌వెల్, స్టాయినిస్, కారీ, కూల్టర్‌నైల్, కమ్మిన్స్, స్టార్క్, జంపా.

**8-3**
**ప్రపంచకప్‌లో భారత్, ఆస్ట్రేలియా 11 సార్లు తలపడగా.. ఆసీస్ 8సార్లు, భారత్ 3 సార్లు గెలిచాయి.**

# కివీస్ హ్యాట్రిక్

- నీషమ్ విజృంభణ
- ఆఫ్ఘన్ 172 ఆలౌట్

**టాంటన్:** ఆల్‌రౌండర్లతో కళకళలాడుతున్న న్యూజిలాండ్ జట్టు ప్రపంచకప్‌లో అదరగొడుతున్నది. ఇప్పటికే శ్రీలంక, బంగ్లాదేశ్‌ను మట్టికరిపించిన కివీస్..ఆఫ్ఘనిస్థాన్ పని పట్టింది. శనివారం జరిగిన మ్యాచ్‌లో హ్యాట్రిక్ గెలుపు దిశగా ముందుకు వెళుతున్నది. ఆఫ్ఘన్ నిర్దేశించిన 173 పరుగుల లక్ష్యఛేదన కోసం బరిలోకి దిగిన కివీస్..కడపటి వార్తలందేసరికి 26 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 130 పరుగులు చేసింది. ఇన్నింగ్స్ తొలి బంతికే ఓపెనర్ మార్టిన్ గప్టిల్(0) డకౌట్‌గా వెనుదిరిగాడు. ఆ తర్వాత కొలిన్ మున్రో(22), కెప్టెన్ విలియమ్సన్(32 నాటౌట్) ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. ఆఫ్ఘన్ బౌలింగ్‌ను సమర్థంగా ఎదుర్కొంటూ స్కోరుబోర్డుకు పరుగులు జతచేశారు. ఆలమ్(3/32) బౌలింగ్‌లో మున్రో ఔట్ కావడంతో రెండో వికెట్‌కు 41 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడింది.



నీషమ్ (5/31)

**నీషమ్ పాంచ్ పటాకా:** తొలుత టాస్ గెలిచిన కివీస్..లక్ష్యఛేదన వైపు మొగ్గుచూపుతూ ఆఫ్ఘన్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. జేమ్స్ నీశమ్(5/31), ఫెర్గుసన్(4/37) ధాటికి ఆఫ్ఘన్ 41.1 ఓవర్లలో 172 పరుగులకు ఆలౌటైంది. జట్టులో హష్మతుల్లా షాహిది (59), హజ్రతుల్లా జజాయ్(34), నూర్ అలీ జద్రాన్(31) ఫర్వాలేదనిపించినా.. మిగతావాళ్లు సింగిల్ డిజిట్ స్కోర్లకే పరిమితం కావడం ఆఫ్ఘన్ కొంప ముంచింది. వచ్చిన బ్యాట్స్‌మెన్ వచ్చినట్లు పెవిలియన్ వెళ్లేందుకు పోటీపడ్డారు. గ్రాండ్‌హోమ్(1/14) ఒక వికెట్ దక్కింది.

**సంక్షిప్త స్కోర్లు: ఆఫ్ఘనిస్థాన్:** 41.1 ఓవర్లలో 172 ఆలౌట్(హస్మతుల్లా 59, హజ్రతుల్లా 34, నీషమ్ 5/31, ఫెర్గుసన్ 4/37), **న్యూజిలాండ్:** 26 ఓవర్లలో 130/3(విలియమ్సన్ 51 నాటౌట్, టేలర్ 48, ఆలమ్ 3/32)



## దవాఖాన పాలైన నెట్ బౌలర్

**లండన్:** భారత్‌తో మ్యాచ్ కోసం సన్నద్ధమవుతున్న ఆస్ట్రేలియా ఓపెనర్ డేవిడ్ వార్నర్ కొట్టిన బంతికి నెట్ బౌలర్ గాయపడ్డాడు. శనివారం ఓవల్ మైదానంలో ప్రాక్టీస్ చేస్తుండగా భారత సంతతికి చెందిని బ్రిటిష్ ఫాస్ట్‌బౌలర్ జై కిషన్ తలకు బంతి బలంగా తాకింది. ఉన్నఫళంగా కుప్పకూలిన కిషన్‌ను ఆస్ట్రేలియా సహాయక బృందంతో పాటు మైదానం సిబ్బంది ప్రాథమిక చికిత్స అందించి హుటాహుటిన దవాఖానకు తరలించారు. నెట్స్‌లో జరిగిన ఘటనతో ఆసీస్ జట్టు సభ్యులు ఒకింత ఆందోళనకు గురై కిషన్ చుట్టూ చేరారు.

# ఏపీలో 25 మంది మంత్రుల ప్రమాణం

- నిరాడంబరంగా ఏపీ మంత్రివర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం
- జగన్ క్యాబినెట్‌లో ఐదుగురు ఉపముఖ్యమంత్రులు
- హోంమంత్రిగా మేకతోటి సుచరిత

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:**

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ ప్రమాణ స్వీకారం శనివారం అమరావతిలోని సచివాలయంలో నిరాడంబరంగా జరిగింది. గవర్నర్ నరసింహన్ 25 మందితో మంత్రులుగా ప్రమాణంచేయించారు. ఉదయం 11.49 గంటలకు ప్రారంభమైన ప్రమాణ స్వీకారోత్సవం మధ్యాహ్నం 12.40 గంటలకు ముగిసింది. అనంతరం కొత్తగా మంత్రి పదవులు చేపట్టిన 25 మందికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శాఖలు కేటాయించారు. దీనికి గవర్నర్ నరసింహన్ ఆమోదముద్ర వేశారు. ఐదుగురు మంత్రులకు డిప్యూటీ సీఎం హోదా కల్పించారు. ఆళ్ల నాని, అంజాద్ భాషా, నారాయణస్వామి, పిల్లి సుభాష్ చంద్రబోస్, పుష్పశ్రీవాణిలకు ఉప ముఖ్యమంత్రి హోదా లభించింది. ఈ మేరకు శనివారం అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి. ఏపీ సీఎం అధికారిక ట్విట్టర్ పేజీలోనూ ఈ వివరాలు పొందుపరిచారు. మేకతోటి సుచరితకు కీలకమైన హోంశాఖను అప్పగించారు.

**ఏపీ ప్రొటెం స్పీకర్‌గా శంబంగి ప్రమాణం**

ఏపీ శాసనసభ ప్రొటెం స్పీకర్‌గా విజయనగరం జిల్లాకు చెందిన వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు శనివారం ప్రమాణం చేశారు. ఆయనకు గవర్నర్ నరసింహన్, సీఎం జగన్ అభినందనలు తెలిపారు. శంబంగి బొబ్బిలి నియోజకవర్గం నుంచి ఆయన నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. శాసనసభ సమావేశాల తొలి రోజున కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో ప్రొటెం స్పీకర్ పదవీ ప్రమాణం చేయిస్తారు. అనంతరం శాసనసభ స్పీకర్ ఎన్నిక నిర్వహించాల్సి ఉంటుంది. కొత్త స్పీకర్‌కు పదవీ బాధ్యతలు అప్పగించిన తర్వాత ఆయన పదవీకాలం ముగుస్తుంది.



శనివారం సచివాలయంలో ఏపీ సీఎంగా బాధ్యతలు స్వీకరించాక సీఎస్ ఎల్వీ సుబ్రమణ్యంకు స్వీటు తినిపిస్తున్న జగన్మోహన్‌రెడ్డి

**సచివాలయంలో అడుగుపెట్టిన జగన్**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తొలిసారిగా సచివాలయంలో అడుగుపెట్టారు. గుంటూరు జిల్లా తాడేపల్లిలోని నివాసం నుంచి నేరుగా సచివాలయానికి చేరుకున్న జగన్.. ఉదయం 8.39 గంటలకు తన చాంబర్‌లోకి కుడిపాదం మోపి లోపలికి ప్రవేశించారు. పూజా కార్యక్రమాలు, వేదపండితుల ఆశీర్వచనం అనంతరం కీలక దస్త్రాలపై సీఎం సంతకం చేశారు. ఆశావర్కర్ల వేతనం రూ.10 వేలకు పెంపు దస్త్రంపై మొదటి సంతకం, అనంతపురం ఎక్స్‌ప్రెస్ హైవేకు ఏపీ నుంచి అంగీకారపత్రంపై రెండో సంతకం, జర్నలిస్టుల సమగ్ర బీమా దస్త్రంపై మూడో సంతకంచేశారు. ఏపీ సీఎస్ ఎల్వీ సుబ్రమణ్యం, ముఖ్యసలహాదారు అజేయ కల్లం, డీజీపీ గౌతం సవాంగ్, మంత్రులుగా ప్రమాణంచేసిన ధర్మాన కృష్ణదాస్, కన్నబాబు, కొడాలి నాని, పేర్ని నాని, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వెల్లంపల్లి శ్రీనివాస్, అనిల్‌కుమార్ యాదవ్ తదితరులు జగన్‌కు అభినందనలు తెలిపారు. అనంతరం మొదటిబ్లాక్‌లో ఉన్నతాధికారులతో ఆయన సమావేశమయ్యారు.

**ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్‌గా శ్రీకాంత్‌రెడ్డి**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్‌విప్‌గా రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి నియమితులయ్యారు. రాష్ట్రంలో ప్రభుత్వ చీఫ్‌విప్‌తోపాటు మరో ఐదుగురు విప్‌లను నియమించారు. విప్‌లుగా కొలుసు పార్థసారథి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, దాడిశెట్టి రాజా, బుడి ముత్యాల నాయుడు, కొరుముట్ల శ్రీనివాసులు ఎంపికయ్యారు. కాగా, తిరుమల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్‌గా చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఏపీ ప్రభుత్వం నియమించింది. ఆయనను ప్రభుత్వ విప్‌గా కూడా నియమించారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో చెవిరెడ్డి టీడీపీ అభ్యర్థి పులివర్తి వెంకట మణిప్రసాద్‌పై గెలుపొందారు.

## మంత్రులు, వారికి కేటాయించిన శాఖలు

| | |
|---|---|
| ధర్మాన కృష్ణదాస్ | – రోడ్లు, భవనాలు |
| బొత్స సత్యనారాయణ | – మున్సిపల్, అర్బన్ డెవలప్‌మెంట్ |
| పాముల పుష్పశ్రీవాణి | – గిరిజన సంక్షేమశాఖ (డిప్యూటీ సీఎం) |
| అవంతి శ్రీనివాస్ | – టూరిజం, సాంస్కృతిక, యువజన వ్యవహారాలు |
| కురసాల కన్నబాబు | – వ్యవసాయం, సహకారశాఖ |
| పిల్లి సుభాష్ చంద్రబోస్ | – రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంపులు (డిప్యూటీ సీఎం) |
| పినిపే విశ్వరూప్ | – సాంఘిక సంక్షేమం |
| ఆళ్ల నాని | – ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్య విద్య (డిప్యూటీ సీఎం) |
| సీహెచ్ శ్రీరంగనాథరాజు | – గృహ నిర్మాణం |
| తానేటి వనిత | – మహిళా, శిశు సంక్షేమం |
| కొడాలి నాని | – పౌర సరఫరా, వినియోగదారులశాఖ |
| పేర్ని నాని | – రవాణా, సమాచారశాఖ |
| వెల్లంపల్లి శ్రీనివాస్ | – దేవాదాయ |
| మేకతోటి సుచరిత | – హోం, విపత్తు నిర్వహణ |
| మోపిదేవి వెంకటరమణ | – పశు సంవర్ధకం, మత్స్య, మార్కెటింగ్ |
| బాలినేని శ్రీనివాస్‌రెడ్డి | – అటవీ, పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ |
| ఆదిమూలపు సురేశ్ | – విద్యాశాఖ |
| అనిల్‌కుమార్ యాదవ్ | – ఇరిగేషన్ |
| మేకపాటి గౌతమ్‌రెడ్డి | – పరిశ్రమలు, వాణిజ్యం, ఐటీ |
| పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి | – పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గనులు |
| కళత్తూరు నారాయణస్వామి | – ఎక్సైజ్, వాణిజ్య పన్నులు (డిప్యూటీ సీఎం) |
| బుగ్గన రాజేంద్రనాథ్ | – ఆర్థిక, ప్రణాళిక, అసెంబ్లీ వ్యవహారాలు |
| గుమ్మనూరు జయరామ్ | – కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు |
| షేక్ అంజాద్‌బాషా | – మైనార్టీ సంక్షేమం (డిప్యూటీ సీఎం) |
| ఎం శంకర్‌నారాయణ | – బీసీ సంక్షేమం |
















నమస్తే తెలంగాణ
# జిందగీ
ఆదివారం 9 జూన్ 2019 | WWW. NTNEWS.COM | /nt.zindagi




# మల్లేశం ఓ గొప్ప మజిలీ

ప్రియదర్శి

**విలన్‌గా ప్రయాణం మొదలుపెట్టి హాస్యనటుడిగా రాణిస్తున్నారు. ఇప్పుడు 'మల్లేశం' ద్వారా సరికొత్త ప్రయోగానికి తెర దీశారు?**
నటుడిగా అరంగేట్రం చేసినప్పుడు ఏదో ఒక మూసకు పరిమితమైపోదామని ఎప్పుడూ అనుకోలేదు. నేను హీరో మెటీరియల్ కాదని తెలుసు. అయితే నవ్యమైన ఇతివృత్తాల ద్వారా నన్ను నేను కొత్త పంథాలో ఆవిష్కరించుకోవాలనే తపన మాత్రం ఉండేది. దాంతో వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ కెరీర్‌ను తీర్చిదిద్దుకున్నాను. 'బొమ్మల రామారం', 'టెర్రర్' చిత్రాల్లో ప్రతినాయకుడి పాత్రలు పోషించాను. ఆ తర్వాత 'పెళ్లిచూపులు' చిత్రంతో కమెడియన్‌గా మారాను. ఈ ప్రయాణంలో 'మల్లేశం' ఓ గొప్ప మజిలీ.

**'మల్లేశం' చిత్రంతో మీ ప్రయాణం ఎలా మొదలైంది?**
'పెళ్లిచూపులు' సినిమా ప్రచార కార్యక్రమాల్లో ఉన్నప్పుడు అజయ్ అనే రచయిత మల్లేశం కథ గురించి చెప్పాడు. టెడెక్స్ టాక్స్‌లో మల్లేశం ప్రసంగించిన వీడియో చూసినప్పుడు భావోద్వేగం ఆపుకోలేక ఏడ్చాను. ఇలాంటి గొప్ప వ్యక్తులు మన మధ్యే ఉన్నారా అనిపించింది. ఇంతటి సృజనశీలురకు సమాజపరంగా ఆశించిన గౌరవ మర్యాదలు దక్కుతున్నాయా? లేదా? అనే సంఘర్షణకు లోనయ్యా. ఆ తర్వాత ఒక ఏడాది పాటు ఈ సినిమాకు సంబంధించిన ఎలాంటి చర్చ జరుగలేదు. తిరిగి దర్శకుడు రాజ్ ఆర్ నన్ను సంప్రదించడం, మల్లేశం బయోపిక్‌ను తీద్దామనడంతో సినిమా పట్టాలెక్కింది.

**దర్శకుడు రాజ్ ఆర్ 'మల్లేశం' సబ్జెక్ట్ చెప్పినప్పుడు మీ ఆలోచనాస్రవంతి ఎలా సాగింది?**
అసలు ఈ కథకు నేను న్యాయం చేస్తానా? అనవసరంగా చెడగొడతానేమో? అనే సందేహాలొచ్చాయి. మల్లేశం వంటి స్ఫూర్తివంతమైన పాత్రలు చేయాలని ప్రతి నటుడు కోరుకుంటాడు. అదే సమయంలో లోలోన భయం కూడా ఉంటుంది. ఎందుకంటే హాస్యనటుడిగా చాలా సినిమాలు చేయడం వల్ల ఒక మీటర్‌కు అలవాటుపడిపోయాను. ప్రేక్షకులు కూడా మనల్ని అదే ఇమేజ్‌తో స్వీకరిస్తారు. ఇన్ని సందేహాలు ఉన్నా కథలోని మానవీయత, సాంస్కృతిక సౌందర్యం వంటి అంశాలు నచ్చడంతో ముందడుగు వేశాను.

**కెరీర్ తొలినాళ్లలోనే బయోపిక్ చేయడం ఎలా అనిపిస్తున్నది?**
ఇత్తడి కోసం అన్వేషిస్తున్న క్రమంలో బంగారం దొరికితే ఆనంద పారవశ్యాన్ని మాటల్లో వర్ణించలేం. ఈ సినిమా అవకాశం విషయంలో కూడా అదే భావన కలిగింది. బయోపిక్ అంటే తొలుత ఆ వ్యక్తి పాత్రకు పరిపూర్ణంగా న్యాయం చేయాలి. అప్పటి స్థలకాలమాన పరిస్థితుల్ని ప్రతిబింబిస్తూ సాంస్కృతికపరమైన ప్రామాణికతల్ని పాటించాలి. ఈ అంశాలన్నింటిని మా చిత్ర బృందం ఓ సవాలుగా స్వీకరించింది.

**సినిమా చిత్రీకరణకు ముందు చింతకింది మల్లేశంను కలిశారా? ఆయన ఏమైనా సలహాలిచ్చారా?**
షూటింగ్‌కు ముందు మల్లేశం ఇంటికి వెళ్లాను. ఆయన ప్రవర్తన, హావభావాలు, ఆహార్యం, శారీరకభాష.. ఇలా ప్రతి విషయాన్ని నిశితంగా గమనించాను. మగ్గం, ఆసు యంత్రం ఎలా పనిచేస్తుందో అడిగి తెలుసుకున్నాను. మల్లేశం వ్యక్తిత్వం, సహృదయత బాగా నచ్చాయి. ముఖ్యంగా తల్లిపై మమకారంతో ఆసు యంత్రం ఆవిష్కరణకు ఆయన చేసిన సుదీర్ఘ ప్రయాణం గురించి తెలుసుకొని కండ్లు చెమ్మగిల్లాయి.

**మల్లేశం పాత్ర పోషణ కోసం మీరు వ్యక్తిగతంగా ఎలాంటి కసరత్తు చేశారు?**
మల్లేశం జీవిత చరిత్రను సమగ్రంగా ఆకళింపు చేసుకున్నాను. ఆయన జీవన విధానం, ప్రభావితం చేసిన సాంఘిక పరిస్థితులపై దృష్టిపెట్టాను. 80, 90 దశకాలలో కంట్రోల్ బియ్యం ఎక్కువగా తినేవారట. ఈ విషయం మల్లేశం గురించి పరిశోధిస్తున్నప్పుడు తెలిసింది. సినిమా ట్రైలర్‌లో కంట్రోల్ బియ్యం గురించి చెప్పాం. సృజనాత్మకంగా కొంత స్వేచ్ఛ తీసుకున్నప్పటికీ ఎక్కడా వాస్తవికత మిస్ కాకుండా జాగ్రత్త పడ్డాం. 'మల్లేశం' సినిమా చేయడంతో నా కల నిజమైంది. 90వ దశకాన్ని పునఃప్రతిష్ట చేస్తూ అప్పటికాలంలోకి పరుగులు పెట్టడం ఈ సినిమా కథలోని బ్యూటీగా అభివర్ణించవొచ్చు.

- మల్లేశం తొలుత ఆసు యంత్రాన్ని తన మాతృమూర్తి కోసం తయారుచేశాడు. ఆ తర్వాత సమాజహితాన్ని కాంక్షిస్తూ దానిని ప్రజలకు చేరువ చేశాడు. మల్లేశం అమ్మ ప్రేమ, సాటి మనుషుల కోసం తపన, కొత్త ఆవిష్కరణ పట్ల దృఢసంకల్పం నన్ను ఎంతగానో ప్రభావితం చేశాయి. 'మల్లేశం'ని చూశాక మనం కూడా అమ్మను ఇంతగొప్పగా ప్రేమించాలనిపించింది.
- ప్రస్తుతం సినిమా చూసే మాధ్యమాలు పెరిగిపోయాయి. అనేక డిజిటల్ వేదికలు వచ్చాయి. విడుదలైన నెలరోజుల్లోనే సినిమాను ఇతర ప్లాట్‌ఫామ్స్‌పై వీక్షిస్తున్నారు. కాబట్టి నేడు ప్రేక్షకుల్ని థియేటర్లకు రప్పించడం మామూలు విషయం కాదు. అయితే 'మల్లేశం' లాంటి సినిమాల్ని తప్పకుండా థియేటర్ లోనే చూడాలని కోరుకుంటున్నాను. రేపు డిజిటల్ వేదికలపై చూసినా మంచిదే. ఎందుకంటే ఇలాంటి చరిత్ర, సంస్కృతిని తెలియజెప్పే కథలు ఈ తరానికి తెలియాలి. సమాజం పురోభివృద్ధి సాధించాలంటే స్ఫూర్తివంతమైన కథల అవకశ్యత ఉంది.
- నేటి సినిమా మారుతున్నది. ప్రజలు మంచి కథలు కావాలని అడుగుతున్నారు. విలువల్ని ఇనుమడింపజేసే కథాంశాలు వెండితెరకెక్కాలని తపిస్తున్నారు. అందుకే 'మల్లేశం' సినిమా విషయంలో ఓ నటుడిగా నేనెక్కడా ఫెయిల్ కాలేదనిపించింది. మంచి సినిమాలు చేస్తే డబ్బులు వాటంతటవే వస్తాయనే విశ్వాసం ఏర్పడింది.

**'మల్లేశం' నటుడిగా మీ ఇమేజ్‌ను ఎంతవరకు ప్రభావితం చేస్తుందనుకుంటున్నారు?**
ఆర్భాటాలు, సెలబ్రిటీ హోదా, ఇమేజ్ గురించి నేనెప్పుడు ఆలోచించను. ఏదైనా ప్రయోగం చేస్తే నా మార్కెట్ తగ్గిపోయి డబ్బులు తక్కువ ఇస్తారు అనే భయాలు పెట్టుకోను. 'నీలో కమెడియన్ మించిన నటుడున్నాడు' అని చాలామంది నాతో అంటుంటారు. కానీ ఎవరూ వెలికితీసే ప్రయత్నం చేయలేదు. దర్శకుడు రాజ్ 'ఈ కథ నీకోసమే రాశాను. నువ్వు మాత్రమే చేయగలవు' అని ప్రేరణనిచ్చాడు.

**'మల్లేశం' సినిమా ప్రయాణంలో మీకు అత్యంత కష్టమనిపించిన అంశాలేమిటి?**
కామెడీ సినిమాలు చేస్తున్నప్పుడు నాకు పెద్దగా కష్టపడాల్సిన అవసరం ఉండదు. ఎందుకంటే అక్కడ మన ప్రతిభను ప్రదర్శించడానికి అంతగా ఆస్కారం ఉండదు. కానీ 'మల్లేశం' సినిమా అలా కాదు. గొప్ప ఎమోషనల్ స్టోరీ ఇది. 'నువ్వు మల్లేశం పాత్రను యథాతథంగా అనుసరించకు. అలా ఇమిటేట్ చేస్తే బాగుండదు. నీ సహజసిద్ధమైన నటనలో మల్లేశాన్ని ఆవాహన చేసుకో' అని దర్శకుడు రాజ్ సూచించాడు. ఒక కొత్త ప్రదేశానికి వెళ్లినప్పుడు మనం ప్రకృతిసౌందర్యాన్ని డిస్కవర్ చేస్తాం. 'మల్లేశం' సినిమా నటుడిగా నాకు కొత్త అందాన్ని పరిచయం చేసిందని చెప్పొచ్చు.



**పరిశ్రమలో మీ పాత్ర గురించి ఏమంటున్నారు?**
నాతో పనిచేసిన యువ హీరోలు అఖిల్, నిఖిల్, విజయ్ దేవరకొండ.. ఇలా చాలామంది నా పాత్ర అద్భుతంగా ఉందని ప్రశంసించారు. ఇలాంటి కథలు మరిన్ని చేయాలని ఇంట్లో వాళ్లు కూడా చెప్పారు. షూటింగ్ జరుగుతున్నప్పుడు మీడియా వారెందరో పోచంపల్లికి వచ్చి ఇంటర్వ్యూలు తీసుకున్నారు. షూటింగ్ ప్రారంభమైనప్పుడు కేటీఆర్‌గారు ట్వీట్ చేశారు. ఇలా ఈ సినిమా విషయంలో ప్రతిదీ పాజిటివ్‌గా అనిపించింది. మల్లేశం మీద ఉన్న ప్రేమే వల్లే ఈ సినిమాకు ఈ స్థాయిలో ప్రాచుర్యం లభించిందని చెప్పాలి.

ఒక్కో దారపు పోగుని ఊపిరి తీగలుగా మలుచుకొని బతుకు యవనికపై అందమైన రంగుల చిత్రాల్ని వే(నే)స్తారు చేనేతకారులు. పత్తిపువ్వు విచ్చుకొని మగ్గంలో వస్త్రంగా రూపాంతరం చెంది దేహాలపై ఆచ్ఛాదనగా మారేక్రమం శ్రమసౌందర్యాన్ని ప్రతిబింబించే ఓ సృజనాత్మక ఘట్టం. అయితే తరాలు మారినా నేతన్నల తలరాతలు మారని వైనం, ఆసు పోస్తూ రెక్కలు అరిగిపోయిన తల్లిదైన్యం చింతకింది మల్లేశం అనే మామూలు వ్యక్తిని మహోన్నత లక్ష్యం వైపునకు నడిపించాయి. ఆరో తరగతిలోనే చదువుకు స్వస్తి పలికిన మల్లేశం మొక్కవోని సంకల్పబలంతో ఆసు యంత్రానికి రూపకల్పన చేసి సంచలనం సృష్టించాడు. అసాధారణ ప్రతిభకు పద్మశ్రీ పురస్కారాన్ని స్వీకరించాడు. చేనేత పరిశ్రమలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన ఆసు యంత్రం రూపకర్త చింతకింది మల్లేశం జీవిత కథ 'మల్లేశం'గా వెండితెరపై దృశ్యమానం అవుతున్నది. ఈ నెల 21న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మల్లేశం పాత్రధారి ప్రియదర్శి, చిత్ర దర్శకుడు రాజ్ ఆర్ 'నమస్తే తెలంగాణ'తో ప్రత్యేకంగా సంభాషించారు. 'మల్లేశం' చిత్రానుభవాల్ని పంచుకున్నారు..

# ఒక్క రూపాయి రాదన్నారు!

దర్శక, నిర్మాత- రాజ్ ఆర్

**'మల్లేశం' సినిమాకు అంకురార్పణ ఎలా జరిగింది?**
రెండున్నర ఏళ్ల క్రితం హైదరాబాద్ టెడ్ టాక్స్‌లో మల్లేశం వీడియా చూశాను. నాకు వ్యక్తిగతంగా ఎంతో కనెక్ట్ అయింది. ఏడేళ్ల పాటు ఒకే లక్ష్యంతో కొనసాగుతూ, ఎన్ని అవాంతరాలు వచ్చిన అస్త్రసన్యాసం చేయకపోవడమనే అంశం నన్ను బాగా ఆకట్టుకుంది. అదీగాక మల్లేశం చదువుకుంది ఆరో తరగతి. 90వ దశకంలో ఇంటర్నెట్, గూగుల్ వంటివి లేవు. ఆ టైమ్‌లో గొప్ప ఆవిష్కరణకు పూనుకోవడం స్ఫూర్తివంతంగా అనిపించింది. మదర్ సెంటిమెంట్‌తో ఆయన జీవితంలో స్ట్రాంగ్ ఎమోషనల్ ఎలిమెంట్ ఉంది. ఈ అంశాలన్ని నచ్చడంతో 'మల్లేశం' బయోపిక్ తెరకెక్కించాలని నిర్ణయించుకున్నాను. చింతకింది 'మల్లేశం'ను కలిసి ఆయన అనుమతితోనే సినిమాను మొదలుపెట్టాను. 1992 నుంచి 1999 వరకు ఏడేళ్ల మల్లేశం జీవితాన్ని చూపించాను.

**మీ నేపథ్యమేమిటి? సినీరంగంలోకి ఎలా ప్రవేశించారు?**
కరీంనగర్ జిల్లా మా స్వస్థలం. అయితే మా నాన్న ఉద్యోగరీత్యా రామగుండంలో పనిచేయడం వల్ల నేను అక్కడే పుట్టిపెరిగాను. 1995లో ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఇంజినీరింగ్ పూర్తి చేశాను. ఆ తర్వాత సత్యం ఐటీ కంపెనీలో జాయిన్ అయ్యాను. అనంతరం 1998లో అమెరికా వెళ్లాను. అక్కడ సిలికాన్ వ్యాలీ ఉన్నప్పుడు షార్ట్‌ఫిల్మ్‌లకు రచన చేస్తుండేవాణ్ణి. అక్కడ పరిచయమైన ఓ మిత్రుడి ప్రోత్సాహంతో 2007లో ఓ తమిళ థ్రిల్లర్ చిత్రాన్ని నిర్మించాను. జయరాజ్ దర్శకత్వం వహించాడు. అయితే అది ఆశించిన ఫలితాన్ని సాధించలేదు. ఆ తర్వాత నాలుగేళ్ల పాటు సినిమాల జోలికి వెళ్లలేదు. మధ్యలో కొన్ని స్క్రిప్ట్‌లు రాసుకున్నా కానీ ఏదీ ఎక్సైట్ అనిపించలేదు. 'మల్లేశం' కథ విన్న తర్వాత తప్పకుండా సినిమా చేయాలని సంకల్పించాను.

> ఈ సినిమాకోసం సింక్‌సౌండ్ సాంకేతికతను ఉపయోగించాం. కేవలం దానికోసమే 25 లక్షలు వ్యయం చేశాం. ఎందుకంటే డబ్బింగ్ చెబితే వాస్తవికత, నేటివిటీ ఫీల్ మిస్సవుతుందని భావించాను. ఆన్‌లొకేషన్‌లోనే సింక్‌సౌండ్ చేశాం. ఈ సినిమా విషయంలో సాంకేతికంగా ఎక్కడా రాజీపడలేదు.



**'మల్లేశం' పాత్రకు ప్రియదర్శిని ఎంచుకోవడానికి కారణం?**
స్క్రిప్ట్ వర్క్ పూర్తయిన తర్వాత నటీనటుల గురించి ఆలోచించాను. 'మల్లేశం' పాత్రకు నాని, తెలంగాణ యాసను బాగా పలికించే విజయ్ దేవరకొండ.. ఇలా కొంతమంది హీరోల పేర్లు అనుకున్నాను. అయితే పెద్ద హీరోలు మూడేళ్ల వరకు ఖాళీగా లేరని అర్థమైంది. 'ఈ సినిమాకు ప్రియదర్శి అయితే బాగుంటుంది' అని ఓ మిత్రుడు సలహా ఇచ్చాడు. 'బొమ్మలరామారం' అనే సినిమాలో దర్శి విలన్‌గా చేశాడు. కొన్ని షార్ట్‌ఫిల్మ్స్‌లో విభిన్న పాత్రల్ని పోషించాడు. ఇవన్నీ చూసిన తర్వాత ప్రియదర్శి 'మల్లేశం' సినిమాను తన భుజాల మీద నడిపిస్తాడనే నమ్మకం కలిగింది.

**బయోపిక్‌లకు విషయ ప్రామాణికత ముఖ్యం. ఈ అంశంలో మీరు ఎలాంటి జాగ్రత్తలు తీసకున్నారు?**
నల్గొండ జిల్లాలోనే రియల్ లొకేషన్లలో చిత్రీకరణ జరిపాం. యూనిట్ అంతా అక్కడే బస చేశాం. అక్కడి జనజీవన పరిస్థితులు , సాంస్కృతిక వైవిధ్యం యథార్థంగా ఆవిష్కృతం కావాలని నిశ్చయించుకున్నాను. ఎక్కడా వాస్తవికతకు దూరంగా జరక్కుండా నాటి 90వ దశకం పరిస్థితుల్ని యథాతథంగా తెరపైకి తీసుకొచ్చే ప్రయత్నం చేశాను. స్క్రీన్‌ప్లే, సంభాషణలు నేను రాసుకున్నాను. రచయిత పెద్దింటి అశోక్‌కుమార్‌గారి సహకారంతో డైలాగ్స్ మరింత ఉన్నతీకరించబడ్డాయి. సిసలైన తెలంగాణ సొబగు వచ్చేలా అశోక్‌కుమార్‌గారు సహాయపడ్డారు. లక్ష్మణ్ ఏలే కళా దర్శకత్వం సినిమా సహజంగా రావడానికి తోడ్పడింది.

**స్క్రిప్ట్ రూపకల్పనలో ఎవరి సహాయం తీసుకున్నారు. చింతకింది మల్లేశం చెప్పిన సంఘటనల్నే కథలో చూపించారా?**
ఈ సినిమా కోసం చింతకింది మల్లేశంను చాలాసార్లు ఇంటర్వ్యూ చేశాం. మల్లేశం జీవిత కథలోని ఆత్మను ఏమాత్రం మిస్ చేయకుండా అవసరమైనచోట్ల సృజనాత్మక స్వేచ్ఛ తీసుకున్నాను.

**మల్లేశం పాత్రకు ప్రియదర్శి ఎంతవరకు న్యాయం చేశాడనిపించింది?**
వంద శాతం న్యాయం చేశాడు. మల్లేశం అంటే సాధారణ వ్యక్తిగా కనిపిస్తూ అసాధారణ అభినయం ప్రదర్శించాలి. ప్రియదర్శి తన పాత్రకు పరిపూర్ణంగా న్యాయం చేశాడు. కేవలం ప్రియదర్శి పాత్రే కాదు.. ఆయన తల్లి పాత్ర చేసిన ఝాన్సీ, భార్య పాత్ర పోషించిన అనన్య కూడా అద్భుతమైన అభినయాన్ని ప్రదర్శించారు.

**ఈ తరహా సినిమాలకు కమర్షియల్ సక్సెస్ తక్కువగా ఉంటుంది. ఆ విషయంలో ఏమైనా భయపడ్డారా?**
ఈ సినిమా తీస్తున్నాననే చెప్పగానే 'ఒక్క రూపాయి కూడా రాదు. ఎందుకు తీస్తున్నావు' అని ప్రతి ఒక్కరు భయపెట్టారు. సినిమా అస్సలు తీయకు అని సలహాలిచ్చారు. అయితే వారేమీ తప్పుగా చెప్పారనుకోను. పూర్తి ఆర్ట్ ఫిల్మ్‌లా కాకుండా కొన్ని వాణిజ్య అంశాల్ని కలబోసి ఈ సినిమాను తెరకెక్కించాను. ఈ సినిమా కోసం పోచంపల్లి రేవన్‌పల్లిలో దాదాపు సంవత్సరం పాటు ఉన్నాను.

...✍ కళాధర్ రావు
📷 సీఎం ప్రవీణ్‌కుమార్






II. నమస్తే తెలంగాణ
# సింగిడి
[ కరీంనగర్ ]
ఆదివారం 9 జూన్ 2019

## సాల్సా నృత్యంతో ఖ్యాతి!

ముంబైకి చెందిన ఇద్దరు నృత్యకారులు అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. ఎక్కడో విదేశాల్లో పుట్టిన సాల్సా డ్యాన్స్ నేర్చుకొని మన దేశానికే ఖ్యాతి తెచ్చారు.



ముంబైకి చెందిన ఎల్విస్ మస్కరెన్హాస్, నమ్రతా విట్కేలిద్దరూ డ్యాన్సర్లు. వీరు ప్రపంచస్థాయిలో జరిగిన అతిపెద్ద డ్యాన్స్ చాంపియన్‌షిప్ పోటీల్లో భారతదేశం తరపున విజయం సాధించారు. దేశమంతా గర్వపడే విధంగా కీర్తిప్రతిష్ఠలు తీసుకొచ్చారు. ఎల్విస్ మస్కరెన్హాస్ అనే సామాన్య మధ్యతరగతి కుర్రాడికి మొదట్లో సల్సా డ్యాన్స్ తెలియదు. గణపతి నిమజ్జన కార్యక్రమంలో భాగంగా ఎల్విస్ ఉండే కాలనీలో 'యు గాట్ సర్వ్' అనే నాటకం వేశారు. అందులో ఓ సన్నివేశంలో సాల్సా డ్యాన్స్ వేయడం చూశాడు. అప్పటి నుంచి సాల్సా డ్యాన్స్ నేర్చుకోవాలనే ఆసక్తి పెరిగింది. కాలేజ్‌లో హిప్‌హాప్ నేర్చుకొని డ్యాన్స్ పోటీల్లో చాలా బహుమతులు గెలుపొందాడు. కొద్దిరోజుల తర్వాత నమ్రతా విట్కే అనే డ్యాన్సర్.. ఎల్విస్ మస్కరెన్హాస్‌తో చేయి కలిపింది. దాదాపు ఎనిమిదేండ్ల పాటు ఇద్దరూ కలిసి సాల్సా డ్యాన్స్ బాగా ప్రాక్టీస్ చేశారు. మియామీలో వరల్డ్ డ్యాన్స్ సమ్మిట్ జరిగింది. ఇందులో 45 దేశాల నుంచి వచ్చిన టాప్ డ్యాన్సర్లు పాల్గొన్నారు. భారత దేశం తరపున మెన్స్ సోలో రైజింగ్ స్టార్ విభాగంలో ఎల్విస్ మస్కరెన్హాస్ బంగారు పతకాన్ని సాధించాడు. నమ్రతా విట్కే ఫ్రీస్టైల్ విభాగంలో రన్నరప్‌గా నిలిచింది. వీరిద్దరూ తొలిసారిగా భారతదేశానికి వన్నె తెచ్చారు.

## చెట్లకింద జీవిత పాఠాలు!

పదవీ విరమణ పొందిన తర్వాత అందరిలాగే ఇతను రెస్ట్ తీసుకోలేదు. నిరుపేద పిల్లలకోసం చెట్ల కింద పాఠశాలను ఏర్పాటు చేసి, ఉచితంగా విద్యాబుద్ధులు నేర్పిస్తున్నాడు. పదేండ్ల నుంచి 700మంది పిల్లలకు చదువు చెప్పాడు.



హర్యానాకు చెందిన 66 ఏండ్ల గోపాల్ కృష్ణ భట్నాగర్ ఓ బ్యాంకులో ప్రిన్సిపల్ కన్సల్టెంట్‌గా పనిచేసి రిటైర్డ్ అయ్యాడు. తన వంతుగా సమాజానికి సేవ చేయాలనే ఆలోచనతో ఉచితంగా పాఠశాలను ఏర్పాటు చేశాడు. 2009లో చెట్ల కింద 70మంది పిల్లలతో పాఠశాలను ప్రారంభించాడు. ఇందులో మురికివాడల్లోని పేద పిల్లలకు, యాచకవృత్తిలో ఉన్న చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పుతున్నాడు. మొదట్లో భిక్షాటన చేసేవారి పిల్లలను స్కూల్‌కు పంపమని కోరినప్పుడు ఆయన్ను చాలామంది వ్యతిరేకించారు. దీంతో చదువుకోవడం వల్ల కలిగే లాభాలను గురించి వారికి అవగాహన కల్పించాడు. అలా అవగాహన కల్పిస్తూ వారిలో సరికొత్త మార్పును తీసుకువచ్చాడు. పిల్లలందరికీ చదువుకోవడానికి అవసరమైన సౌకర్యాలను సమకూర్చాడు. కొద్దిరోజుల తర్వాత తన కుమార్తెను ఆ స్కూల్‌కు టీచర్‌గా నియమించాడు. తండ్రి, కూతురు కలిసి 'సుధా సొసైటీ' అనే స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేశారు. ఆ సంస్థ సహకారంతో అక్కడి విద్యార్థులకు హిందీ, ఇంగ్లిష్, గణితంపై శిక్షణ ఇస్తున్నారు. అంతేకాకుండా సమాజంలో అణగారిన వర్గాలకు ఆర్థిక భరోసా ఇస్తూ ఉపాధి కల్పిస్తున్నారు. పలు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి సేవలందిస్తున్నారు. సామాజిక రుగ్మతలను రూపుమాపుతూ ప్రజల్లో చైతన్యం కలిగిస్తూ ప్రగతిపథంలో నడిపిస్తున్నాడు భట్నాగర్.

## సలామ్ సర్దార్ జీ!



ఢిల్లీకి చెందిన ఈ వృద్ధుడి ప్రయాస చూస్తే.. ఎవరైనా సలామ్ కొట్టాల్సిందే. కాలానికిస్తున్న ఎండలకు బయటికి రావాలంటేనే జనం భయపడుతున్నారు. అలాంటిది ఈ వృద్ధుడు మండుటెండల్లో కూడా ప్రయాణికుల దాహం తీర్చుతున్నాడు.

ఢిల్లీలో ప్రతీ రోజు 40 డిగ్రీలకు పైగానే ఉష్ణోగ్రత నమోదవుతుంది. ఈ క్రమంలో స్థానికుడైన సర్దార్ మొబైల్ చలివేంద్రం ఒకటి ఏర్పాటు చేశాడు. స్కూటీపై నీళ్ల డబ్బాలు పెట్టుకొని జనం ఉన్నచోటికే వెళ్లి నీళ్లు అందిస్తున్నాడు. సర్దార్ రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి. ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టాడు. స్కూటీపై జనం సంచరించే స్థలాల్లో, ప్రధాన వీధుల్లో తిరిగి నీటిని అందిస్తున్నాడు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు గల్లీ గల్లీ తిరుగుతాడు. దాహం అన్న వారి గొంతు తడుపుతాడు. రోజుకు వంద రూపాయల పెట్రోలు ఖర్చు పెట్టుకొని మరీ మొబైల్ చలివేంద్రాన్ని నిర్వహిస్తున్నాడు. ఇదంతా ఎందుకు చేస్తున్నావని స్థానిక యువకుడు సర్దార్‌ను ప్రశ్నిస్తే.. 'ఎండాకాలంలో సమయానికి నీళ్లు అందక ఏటా వందల మంది చనిపోతున్నారు. నేను చేసే ఈ కార్యక్రమం ద్వారా ఒక్కరు బతికినా చాలు' అని చెబుతున్నాడు సర్దార్. ఇతని సేవలను వీడియో తీసిన ఓ యువకుడు సోషల్ మీడియాలో షేర్ చెయ్యడంతో.. నెటిజన్లు సలాం కొడుతున్నారు.

## ఎండ నుంచి 'ఫేస్‌కిని' రక్ష!

ఈ చిత్రంలో కనిపిస్తున్నది గ్రహాంతరవాసులు కాదు, అలాగని అక్కడ ఫ్యాషన్ షో కూడా జరగడం లేదు. వారు సీరియస్‌గానే ఆ మాస్కులు, దుస్తులు ధరించారు. ఎందుకని ప్రశ్నిస్తే.. ఎండ తీవ్రత వల్ల చర్మంపై బొబ్బలు రాకుండా ఉండేందుకు అంటున్నారు.



ప్రస్తుతం చాలా దేశాల్లో 'ఫేస్‌కిని' ట్రెండ్ నడుస్తున్నది. వేసవి నుంచి చర్మాన్ని కాపాడుకునేందుకు ఈ తరహా దుస్తులను వినియోగిస్తున్నారు. ఇవి చూడటానికి స్విమ్‌సూట్స్‌లా కనిపిస్తున్నా.. కొన్ని దశాబ్దాల నుంచి వాడుతున్నారట. చైనాలోని కింగ్‌దావో నగరంలో ఎక్కడ చూసినా ప్రజలు ఇలాంటి మాస్కుల్లోనే కనిపిస్తారు. తల మీద నుంచి మొత్తం ముఖాన్ని కవర్ చేసే ఈ మాస్కులు ఒకప్పుడు సాధారణ రంగుల్లోనే లభించేవట. కాలక్రమేనా రూపు రేఖలు మార్చుకుని ఇప్పుడు రంగురంగుల్లో లభ్యమవుతున్నాయి. బీచ్‌లో వేసుకునే ఈ మాస్కు డ్రస్‌లను రబ్బర్ లేదా లైక్రాతో తయారు చేస్తారు. జెల్లీ ఫిష్, నెమలి, డ్రాగాన్ ఇలా రకరకలా డిజైన్లతో ఈ సన్‌బర్న్ మాస్కులు, డ్రస్‌లు లభ్యమవుతున్నాయి. వీటిని చైనాలో మాత్రమే కాదు.. ఆస్ట్రేలియా, ఆగ్నేయ ఆసియాల్లో కూడా ఈ తరహా మాస్క్ డ్రస్‌లను ధరిస్తున్నారు. కావాలంటే వీటిని ఆన్‌లైన్‌లో కూడా కొనుగోలు చేయొచ్చు.

# విశ్వవేదికపై 3 స్వరాలు!

**ప్రపంచం క్రికెట్ ఫీవర్‌తో ఊగిపోతున్నది. విశ్వవేదికలపై నువ్వానేనా అన్నట్లు సాగుతున్నది వరల్డ్‌కప్ సమరం. ఆ యుద్ధాన్ని ఒకరు మాటలతో రేకెత్తిస్తుంటే.. మరొకరు తన వాక్చాతుర్యంతో హుషారెత్తిస్తున్నారు. ఇంకొకరు ఆ హోరాహోరీ పోరును ఉచ్ఛస్థితికి తీసుకెళ్తున్నారు. ఆ ముగ్గురూ మాటలతో మాయ చేయగలరు. తియ్యటి స్వరాలతో ప్రేక్షకుల గుండెల్లో గుబులు పుట్టించగలరు. వారే వరల్డ్‌కప్ మహిళా కామెంటేటర్స్.**

ఇంగ్లండ్ వేదికగా జరుగుతున్న క్రికెట్ యుద్ధంలో మహిళా కామెంటేటర్స్ తమ సత్తా చాటుతున్నారు. ఈసారి క్రికెట్ ప్రపంచకప్‌లో వ్యాఖ్యాతలలో ముగ్గురు మహిళలు కూడా ఉన్నారు. వారిలో భారత సంతతికి చెందిన ఇంగ్లండ్ మాజీ ఫాస్ట్ బౌలర్ ఇషా గుహ, ఇంగ్లండ్ హాకీ క్రీడాకారిణి అలీసన్ మిషెల్, ఆస్ట్రేలియా మాజీ ఉమెన్ క్రికెటర్ మెల్ జోన్స్ ఉన్నారు. 11 వేదికల్లో 46 రోజులపాటు 48 మ్యాచ్‌లుగా సాగే ఈ టోర్నీ కోసం.. మొత్తం 10 దేశాలకు చెందిన 24 మంది కామెంటీటర్ల జట్టును స్టార్ నెట్‌వర్క్ ఎంపిక చేసింది. వీరిలో భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ, సంజయ్ మంజ్రేకర్, హర్షా బోగ్లే చోటు దక్కించుకొన్నారు. మైకేల్ క్లార్క్, మైకేల్ స్లేటర్, వసీం అక్రం, రమీజ్ రాజా, కుమార సంగక్కర, పామీ ఎంబాగ్వా, అతర్ అలీ ఖాన్, మైకేల్ హోల్డింగ్, ఇయాన్ బిషప్, మైకేల్ అథర్టన్, నాసిర్ హుస్సేన్, ఇయాన్ వార్డ్, సైమన్ డూల్, మార్క్ నికోలస్, ఇయాన్ స్మిత్, బ్రెండన్ మెకల్లమ్, గ్రీమ్ స్మిత్, షాన్ పోలాక్ ఉన్నారు. ఈ సందర్భంగా ఆ ముగ్గురి మహిళా వ్యాఖ్యాతల ప్రొఫైల్స్ మీ కోసం.



...✍ డప్పు రవి



### ఇషా గుహ

భారత సంతతికి చెందిన ఇషాగుహ ఇంగ్లండ్ మహిళా క్రికెట్‌లో ఒకప్పుడు సంచలనం. తన 16వ యేటనే అంటే 2001లో అంతర్జాతీయ మహిళా క్రికెట్‌లో అరంగ్రేటం చేసింది. కుడిచేతివాటం మీడియం పేస్‌తో బౌలింగ్‌లో రాణించింది ఇషా. 2009లో మహిళా క్రికెట్ వరల్డ్ కప్ ఆస్ట్రేలియాలో జరిగింది. ఆ టోర్నీ మొదటి నుంచి చివరి వరకూ తనదైన శైలిలో బౌలింగ్‌లోనూ, బ్యాటింగ్‌లో రాణించింది ఇషా. వరల్డ్‌కప్‌ను ఫైనల్‌లోనూ సత్తా చాటింది. ఇంగ్లండ్ మహిళల జట్టు కప్పు గెలిచేందుకు తనదైన పాత్ర వహించింది. తన క్రికెట్ కెరీర్‌లో 2009 వరల్డ్‌కప్ ది బెస్ట్ అంటున్నది ఇషా. ఆ తర్వాత ఇంగ్లండ్ మహిళా క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత బ్రాడ్‌క్యాస్టింగ్‌లో రాణించింది. ఐటీవీ, స్కైస్పోర్ట్స్ పేరుతో టీవీ, రేడియో ప్రసారాలు ప్రారంభించింది. ప్రస్తుతం వ్యాఖ్యాతగా ఉంటూనే బీబీసీ స్పోర్ట్స్‌కు కాలమ్స్ రాస్తున్నది ఇషా. తన క్రికెట్ కెరీర్‌లో 8 టెస్టులు, 83 వన్డేలు, 22 టీ-20లు ఆడింది. అన్ని ఫార్మెట్లలో కలిపి 1,218 పరుగులు, 234 వికెట్లు తీసింది ఇషా. మెరుపు వేగంతో బంతులు సంధించి.. ప్రత్యర్థిని ఇక్కట్లు పెట్టగల సామర్థ్యం ఆమెది. అంతేకాకుదు మైక్ పట్టుకుంటే గలగలా మాట్లాడగలదు. గతంతో ఆస్ట్రేలియాకు చెందిన ఫాక్స్ క్రికెట్ చానెల్‌కు కామెంటేటర్‌గా వ్యవహరించింది. గతంలోనూ పలు క్రికెట్ టోర్నీలకు వ్యాఖ్యాతగా వ్యవహరించింది ఇషా గుహ. బ్రిటీష్ ఏషియన్ ట్రస్ట్‌కు అంబాసిడర్‌గా కూడా వ్యవహరించింది. గతేడాది సెప్టెంబర్‌లో మ్యుజీషియన్ రిచార్డ్ థామస్‌ను వివాహం చేసుకున్నది. వీరిద్దరు చాలాకాలంగా ప్రేమలో ఉన్నారు. ఆమె పూర్తిపేరు ఇషా తారా గుహ. ఇటు క్రికెట్ రంగంలోనూ, ఫ్యాషన్ ప్రపంచంలోనూ తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నది ఇషా. ఇప్పుడు ఐసీసీ క్రికెట్ వరల్డ్ కప్‌నకు పురుష వ్యాఖ్యాతలతో దీటుగా రాణిస్తున్నది.



### అలీసన్ మిషెల్

ఇంగ్లండ్ స్పోర్ట్స్‌లో పరిచయం అక్కర్లేని పేరు అలీసన్ మిషెల్. చిన్నప్పటి నుంచి క్రీడలపై ఆసక్తి పెంచుకున్న మిషెల్.. హాకీలో యూనివర్సిటీ లెవల్లో ఆడింది. స్పోర్ట్స్ జర్నలిజం చేసి పలు చానెళ్లలో యాంకర్‌గా వ్యవహరించింది. కెరీర్ మొదట్లోనే బీబీసీ స్పోర్ట్స్‌లో చేరి రేడియో యాంకర్‌గా ప్రేక్షకులను ఆకట్టుకున్నది. హైస్కూల్ నుంచే తనకు రేడియోలో జాకీగా అనుభవం ఉండడంతో ఎలాంటి క్రీడ అయినా చాలా సులువుగా, ప్రేక్షకులకు అర్థమయ్యేలా మాట్లాడేది. బీబీసీ రేడియోలో పనిచేస్తున్నప్పుడే ఒలింపిక్, కామన్‌వెల్త్, వింబుల్డన్, ఆస్ట్రేలియా ఓపెన్, ఫ్రెంచ్ ఓపెన్, ఓపెన్ గోల్ఫ్‌లకు వ్యాఖ్యాతగా వ్యవహరించింది. ఈ క్రమంలో హాకీ, క్రికెట్, ఫుట్‌బాల్ వంటి క్రీడల కామెంటరీపై దృష్టి పెట్టి, అన్ని విషయాలు అవగాహన చేసుకొని బెస్ట్ లేడీ కామెంటేటర్‌గా దూసుకుపోతున్నది మిషెల్. 2007లో అంతర్జాతీయ మహిళా క్రికెట్‌కు వ్యాఖ్యతగా పరిచయం అయింది. ఎస్‌జేఏ స్పోర్ట్స్ బ్రాడ్‌క్యాస్టర్-2013గా ఎంపికైంది మిషెల్. ఆస్ట్రేలియాలోని ఏబీసీ రేడియో గ్రాండ్‌స్టాండ్‌లో బాల్ బై బాల్ కార్యక్రమంలో వ్యాఖ్యాతగా వ్యవహరించిన మొట్టమొదటి మహిళ మిషెల్. బీబీసీ చానెల్‌లోనే కాకుండా ఈఎస్‌పీఎన్, చానెల్-4, చానెల్-9, చానెల్-5, స్కై స్పోర్ట్స్, బీటీ స్పోర్ట్స్ వంటి చానెళ్లలో యాంకర్‌గా వ్యవహరిస్తున్నది. 2014 ఈబీసీ ఇంగ్లండ్ క్రికెటర్ అవార్డు అందుకున్నది. వ్యాఖ్యాతగా వ్యవహరిస్తూ ప్రపంచంలోని టాప్ క్రీడాకారులను ఇంటర్వ్యూ చేసింది మిషెల్. క్రికెట్ నేపథ్యం లేకపోయినా తన మాటలతో క్రీడాభిమానులను మాయ చేయగలదు మిషెల్. ప్రస్తుతం ఈ వరల్డ్ కప్‌నకు వ్యాఖ్యాతలుగా వ్యవహరిస్తున్న వారందరికీ క్రికెట్ నేపథ్యం ఉన్నది. ఒక్క అలీసన్ మిషెల్‌కు తప్ప. అయినా తనను ఎంపిక చేశారు. అదీ టాలెంట్ అంటే.



### మెలానీ జోన్స్

ఆస్ట్రేలియాకు చెందిన మెలానీ జోన్స్ మహిళా క్రికెట్‌కు ఎన్నో సేవలు అందించింది. కుడిచేతి వాటం కలిగిన జోన్స్ 5 టెస్ట్ మ్యాచ్‌లు, 61 వన్డేలు ఆడింది. 1998లో క్రికెట్ కెరీర్ ప్రారంభించి 2003 లో ముగించింది. అంతర్జాతీయ మ్యాచ్‌లే కాకుండా విక్టోరియన్ స్పిరిట్, టస్మనియన్ రోర్ లీగ్‌లు ఆడింది. 2007లో క్రికెట్ కామెంటేటర్‌గా కొత్త కెరీర్‌ని ప్రారంభించింది జోన్స్. అంతేకాకుండా ఆస్ట్రేలియా చానెల్9, ఏబీసీ రేడియోలో స్పోర్ట్స్ రిపోర్టర్‌గా పనిచేసింది. ఆటలో ఎంత చురుగ్గా ఉంటుందో.. సామాజిక కార్యక్రమాల్లో కూడా అంతే చురుగ్గా ఉంటుంది జోన్స్. ఆస్ట్రేలియాకు చెందిన 'రెడ్‌డస్ట్' అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా ఆ దేశంలోని ఆదిమ వాసీల ఆరోగ్యం కోసం కృషి చేస్తున్నది. ఈ సంస్థకు తాను అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నది. తనకు వచ్చిన డబ్బులో చాలా వరకు ఎన్జీఓకు విరాళంగా ఇస్తూ మానవతను చాటుకుంటున్నది. ఈ క్రమంలో 'విక్టోరియన్ హానర్ రోల్ ఆఫ్ ఉమెన్-2017'గా ఎంపికైంది. ఇక వ్యాఖ్యాతగా మైక్ పట్టుకుంటే మాటల్లో వేగం అందుకోలేరు. మన దేశంలో జరిగిన ఐపీఎల్ లీగ్‌లలో వ్యాఖ్యాతగా వ్యవహరించింది జోన్స్. దీంతోపాటుగా బిగ్‌బాష్ లీగ్, పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో, యాషెష్ ట్రోఫీకి కూడా కామెంటరీ చేసి ప్రేక్షకులను అలరించింది. పీటర్ హ్యాండ్స్‌కోంబ్ సారథ్యంలో కోచింగ్ తీసుకొని క్రికెట్‌లోకి అడుగుపెట్టింది జోన్స్. ఈమెని అంతా ముద్దుగా మెల్ జోన్స్ అని పిలుస్తుంటారు. జోన్స్ తన వాక్చాతుర్యంతో ప్రేక్షకులను మెప్పించగలదు.

## సుడోకు

**డైలీ సుడోకు 57 సమాధానం**

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 7 | 3 | 5 | 8 | 1 | 2 | 4 | 9 | 6 |
| 9 | 8 | 2 | 5 | 6 | 4 | 7 | 3 | 1 |
| 6 | 1 | 4 | 7 | 9 | 3 | 2 | 8 | 5 |
| 2 | 6 | 9 | 1 | 7 | 5 | 8 | 4 | 3 |
| 3 | 5 | 8 | 2 | 4 | 6 | 1 | 7 | 9 |
| 1 | 4 | 7 | 9 | 3 | 8 | 6 | 5 | 2 |
| 5 | 2 | 1 | 4 | 8 | 9 | 3 | 6 | 7 |
| 8 | 7 | 6 | 3 | 5 | 1 | 9 | 2 | 4 |
| 4 | 9 | 3 | 6 | 2 | 7 | 5 | 1 | 8 |

**డైలీ సుడోకు -58**

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 9 | | | | 1 | 5 | 3 | | |
| 6 | | | 4 | | | | | |
| | | | 9 | | | 5 | | 4 |
| 5 | 4 | | 1 | | | 6 | | |
| 7 | | | | | | | | 5 |
| | | 3 | | | 8 | | 4 | 2 |
| 4 | | 8 | | | 3 | | | |
| | | | | | 1 | | | 9 |
| | | 9 | 5 | 6 | | | | 1 |

1. నిలువుగా, అడ్డంగా ప్రతివరుసలోనూ 1 నుంచి 9 వరకు అంకెలను నింపాలి.
2. ఒకసారి రాసిన అంకెను మరోసారి నింపకూడదు.
3. ప్రతి గడిలోనూ నింపిన అంకెను మళ్లీ నింపకూడదు.

సమాధానం రేపటి సంచికలో

## ట్వీట్



కొన్నిసార్లు బయటికొచ్చినప్పుడు, బయటి గాలి పీల్చడానికి వచ్చినప్పుడు 'నేను ఎవరిని..? నేను ఏం అవ్వాలని ఇక్కడికి వచ్చాను..?' అని గుర్తు చేసుకుంటాను.

మనోజ్ తివారీ
@tiwarymanoj



మనోజ్ తివారీని ట్విట్టర్‌లో ఫాలో అవుతున్న వారి సంఖ్య

28,15,604

## కామన్‌మ్యాన్ వాయిస్

తెలంగాణలో బీజేపీ ఎంపీలు గెలువక ముందు వరకు బీజేపీ కార్యకర్తలు పూర్తి రక్షణతో బతికిర్రు. అదేందో నలుగురు ఎంపీలు గెలువగానే అభద్రతా భావానికి లోనవుతున్నరు. ఏంది ఈ విచిత్రం.

–Tajnoth Raghuveer Rathode

శాస్త్రీయత అంటే నమ్మకాలను దెబ్బతీయడం కాదు. నమ్మకాల్లో ఉన్న నిజాలను వెలికితీయడం.

–Raju Athikam

కఠిన శిక్షలు లేని కారణంగా ప్రతి చిన్నా, పెద్దా వివాదంలో రాజకీయ నాయకుల జోక్యం కారణంగా అవినీతి అధికారులను శిక్షించడంలో జాప్యం జరుగుతున్నది. మానవ మృగాలు చెలరేగిపోతున్నారు.

–Sudheer Jalagam

## వైరల్ వీడియో




**ఇస్మార్ట్ శంకర్ దిమాక్ ఖరాబ్ చెయ్యనీకే వచ్చిన పాట అదిరిపోయింది. ఒక్కరోజులోనే యూట్యూబ్‌లో మిలియన్స్ వ్యూస్ దాటి ట్రెండింగ్‌లో నిలిచింది.**

Dimaak Kharaab - Lyrical | Ismart Shankar | Ram Pothineni, Nidhhi Agerwal & Nabha Natesh

Total views : 1,581,432+

Published on Jun 7, 2019

III. నమస్తే తెలంగాణ

# చిత్రం

[ కరీంనగర్ ]

ఆదివారం 9 జూన్ 2019

## ప్రతి రోజు కొత్తగా...



తమన్నా

'ఒకే తరహా పాత్రలు చేస్తూ పోతే కొన్నాళ్లకు నటన పట్ల ఆసక్తి సన్నగిల్లుతుంది. వృత్తి పరంగా వైవిధ్యతను కోరుకోవడమే కాకుండా ప్రతి రోజును కొత్తగా ప్రారంభించాలని ఎదురుచూస్తుంటాను' అని చెబుతున్నది తమన్నా. సినీ పరిశ్రమలో అడుగు పెట్టి రెండు దశాబ్దాలకు చేరువ అవుతున్నా చక్కటి అవకాశాల్ని సొంతం చేసుకుంటూ దూసుకుపోతున్నది ఈ సొగసరి. తెలుగుతో పాటు తమిళం, హిందీ భాషల్లో వినూత్నమైన ఇతివృత్తాలతో ప్రతిభను చాటుకుంటున్నది. తన సినీ ప్రయాణాన్ని గురించి తమన్నా మాట్లాడుతూ 'అనుభవజ్ఞురాలిని, అన్ని తెలుసు అనే భావనతో ఎప్పుడూ ఆలోచించను. కొత్తగా సినీ ప్రయాణాన్ని ఆరంభిస్తున్నాననే భావనతో సెట్స్‌లో అడుగుపెడతాను. తెలియని అంశాలపై అవగాహన పెంచుకుంటూ నా నటనను నిరంతరం మెరుగుపరుచుకుంటాను. ఎలాంటి భేషజాలు లేకుండా నూతన తారల్ని చూసి నా తప్పొప్పుల్ని సవరించుకుంటాను. అలా ఆలోచిస్తున్నాను కాబట్టే ఇన్నేళ్ల పాటు చిత్రసీమలో ఉండగలిగాను. నేనే నంబర్‌వన్, సక్సెస్‌ఫుల్ హీరోయిన్‌నని అనుకుంటే నా ప్రయాణం ఎప్పుడో ఆగిపోయేది' అని తెలిపింది. ఇటీవల ఎదురైనా పరాజయాల గురించి మాట్లాడుతూ ' పరాజయాలు ఎవరినైనా బాధిస్తాయి. అందుకు నేను అతీతమేమి కాదు. నా పాత్రకు న్యాయం చేశానా లేదా అని చూసుకుంటాను. ఆ సంతృప్తే నాకు ముఖ్యం' అని చెబుతున్నది.



స్వరూప్ రాజ్, నాగ్ అశ్విన్, నవీన్ పొలిశెట్టి, రాహుల్ యాదవ్, శ్రీధర్‌రెడ్డి

## లండన్‌లో ఉద్యోగం వదిలేశా!

నవీన్ పొలిశెట్టి కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ'. స్వరూప్ రాజ్ దర్శకుడు. శృతిశర్మ కథానాయిక. రాహుల్ యాదవ్ నక్క నిర్మిస్తున్న ఈ చిత్ర ట్రైలర్‌ను శుక్రవారం రాత్రి యువ దర్శకుడు నాగ్ అశ్విన్, మధుర శ్రీధర్‌రెడ్డి సంయుక్తంగా విడుదల చేశారు. అనంతరం నాగ్ అశ్విన్ మాట్లాడుతూ 'నవీన్ నాకు 'లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్' సినిమా నుంచి తెలుసు. తనలో మంచి నటుడున్నాడు. కొత్త పంథాలో ప్రచారం చేస్తే సినిమాపై ఆసక్తిని రేకెత్తించవచ్చు. అలాంటి ప్రచారంతోనే ఈ చిత్ర టీమ్ వస్తోంది. ట్రైలర్‌లో కామెడీ, థ్రిల్లర్ అంశాలు కనిపిస్తున్నాయి. ట్రైలర్ చూస్తుంటే మంచి కథతో వస్తున్నారని అర్థమవుతోంది' అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ 'ఏజెంట్ అనే పదం పక్కన ఇంగ్లీష్ పేర్లతో వున్న టైటిల్స్ చాలా కనిపిస్తాయి. అందుకు భిన్నంగా ఏజెంట్ పక్కన స్వచ్ఛమైన తెలుగు పేరు వుంటే ఎలా వుంటుంది అనే ఆలోచనతో ఈ చిత్రానికి 'ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ' అని పెట్టాం. ఆత్రేయ ప్రేక్షకుల్ని నవ్విస్తాడు, ఏడిపిస్తాడు, థ్రిల్‌కు గురిచేస్తాడు. సినిమా చూసిన ప్రతి ఒక్కరు మంచి ఫీల్‌తో బయటికి వస్తారు' అని తెలిపారు. 'యూట్యూబ్‌లో కొన్ని లఘు చిత్రాలు చేశాను. ఈ సినిమాతో హీరోగా పరిచయం అవుతున్నాను. లండన్‌లో ఉద్యోగం మానేసి ఇక్కడి వచ్చి స్క్రిప్ట్ రైటర్‌గా కెరీర్ ప్రారంభించాను. బాలీవుడ్‌లో కొన్ని వెబ్ సిరీస్‌లు కూడా చేశాను. ఏడాది పాటు శ్రమించి ఈ చిత్ర కథని సిద్ధం చేశాం. ఈ నెల 21న మీ ముందుకు రాబోతున్నాం. తప్పకుండా ఆకట్టుకుందనే నమ్మకంతో వున్నాం' అన్నారు.



జీవీఎస్ రెడ్డి, సప్తగిరి, నరేంద్ర యెండెల, అరుణ్ పవార్

## దేవుడితో గోవిందుడి ఆట!

సప్తగిరి కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'వజ్రకవచధర గోవింద'. అరుణ్ పవార్ దర్శకుడు. శివ శివమ్ ఫిలిమ్స్ పతాకంపై నరేంద్ర యెండల, జీవీఎస్ రెడ్డి సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తయింది. ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. శనివారం హైదరాబాద్‌లో చిత్ర బృందం పాత్రికేయులు సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ 'మనం చేసే పని సరైనదైతే వెళ్లేదారి కూడా సరైనదై వుండాలి. ఇదే అంశం నేపథ్యంలో సినిమా సాగుతుంది. జబర్దస్త్ కమెడియన్స్ ఇరవై మంది కలిస్తే ఎంత ఎంటర్‌టైన్‌మెంట్ వుంటుందో ఈ సినిమాలోనూ అదే స్థాయి వినోదం వుంటుంది' అన్నారు. సప్తగిరి మాట్లాడుతూ 'చిన్న బడ్జెట్ సినిమా ఇది. గతంలో నేను నటించిన 'సప్తగిరి ఎక్స్‌ప్రెస్', సప్తగిరి ఎల్ ఎల్‌బి చిత్రాలు ఒకటి డబ్బుని తెచ్చిపెడితే ఈ సినిమా డబ్బుతో పాటు పేరుని తెచ్చిపెడుతుంది. దేవుడికి గోవిందుడికి మధ్య జరిగే ఆట నేపథ్యంలో ఆద్యంతం ఆసక్తికరంగా సాగే సినిమా ఇది. తప్పకుండా ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుందనే నమ్మకముంది' అన్నారు. 'వజ్రాన్ని అమ్మి తన గ్రామాన్ని ఓ యువకుడు ఎలా కాపాడుకున్నాడు అన్నదే ఈ చిత్ర కథ. ఈ నెల 14న విడుదల చేస్తున్నాం' అని నిర్మాతలు తెలిపారు. వైభవీ జోషి, అర్చనా వేద, టెంపర్ వంశీ, అప్పారావు, అవినాష్, రాజేంద్ర జాన్ కొట్టోలి, వీరేన్ తంబిదొరై తదితరులు నటిస్తున్నారు.

## చదువులో ఫస్ట్.. బుద్ధిలో లాస్ట్



కాశివోరా, చేతన్ మద్దినేని

చేతన్ మద్దినేని కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'ఫస్ట్ ర్యాంక్ రాజు' నరేష్‌కుమార్ హెచ్.ఎన్ దర్శకుడు. కాశివోరా కథానాయిక. డాల్ఫిన్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై మంజునాథ్ వి కందుకూర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శనివారం చిత్ర బృందం హైదరాబాద్‌లో పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ 'చదువుల్లో ఫస్ట్ వున్న రాజు బుద్ధిలో మాత్రం వెనుకబడిపోతాడు. అలాంటి వ్యక్తికి అనుకోని పరిస్థితులు ఎదురైనప్పుడు వాటిని ఎలా ఎదుర్కొన్నాడు?. వాటి నుంచి ఎలా బయటపడ్డాడు? ఈ నేపథ్యంలో చోటు చేసుకునే వినోదభరిత సన్నివేశాల సమాహారమే ఈ చిత్ర కథ. ఇటీవల విడుదలైన టీజర్‌కి మంచి స్పందన లభిస్తోంది. త్వరలో ట్రైలర్‌ని విడుదల చేస్తాం. సినిమాలో ప్రకాష్‌రాజ్, నరేష్, రావు రమేష్, వెన్నెల కిషోర్, బ్రహ్మానందం, ప్రియదర్శి, తనికెళ్లభరణి వంటి పేరున్న నటీనటులు నటించారు' అన్నారు. 'త్వరలో ట్రైలర్‌తో రాజు పాత్రకు సంబంధించి బిగ్ సర్‌ప్రైజ్ ఇవ్వబోతున్నాం. ఈ చిత్రాన్ని గీతా ఆర్ట్స్ సంస్థ విడుదల చేస్తోంది' అని చేతన్ తెలిపారు. కన్నడంలో భారీ విజయాన్ని సాధించిన చిత్రానికిది రీమేక్. సినిమా చాలా బాగా వచ్చింది. ఈ నెల 21న విడుదల చేస్తున్నాం' అని నిర్మాత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాశివోరా, అమిత్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## 'రాజ్‌దూత్' వచ్చేస్తున్నాడు!



శశాంక్, శాంతి శ్రీహరి, మేఘాంశ్

దివంగత నటుడు శ్రీహరి తనయుడు మేఘాంశ్ కథానాయకుడిగా పరిచయమవుతున్న చిత్రం 'రాజ్‌దూత్'. అర్జున్-కార్తీక్ దర్శకులు. నక్షత్ర, ప్రియాంక కథనాయికలు. ఎం.ఎల్.వి సత్యనారాయణ నిర్మిస్తున్న ఈ చిత్ర టీజర్‌ని శుక్రవారం రాత్రి హైదరాబాద్‌లో జీవిత రాజశేఖర్ విడుదల చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 'శ్రీహరి, శాంతి కుమారులు చిన్ననాటి నుంచే తెలుసు. తల్లిదండ్రుల్లాగే వారిలో మంచి వ్యక్తిత్వం వుంది. నా ఇద్దరు అమ్మాయిల్లా వారూ బిడ్డల్లాంటి వారే. మేఘాంశ్, శివాత్మిక ఒకే వయసు వారు. ఇద్దరు క్లాస్‌మేట్స్ కూడా. మేఘాంశ్ ఈ సినిమాతో హీరోగా పరిచయమవుతున్నందుకు ఆనందంగా వుంది. సినిమా టీజర్, రషెస్ చూశాను. మేఘాంశ్‌లో మంచి ఈజ్ కనిపిస్తోంది. శ్రీహరికన్నా పదిరెట్లు మంచి పేరు సంపాదిస్తాడన్న నమ్మకం వుంది. శ్రీహరి మన మధ్య లేరన్న లోటును మేఘాంశ్ తీర్చేశాడు. తను పెద్ద స్టార్ కావాలని కోరుకుంటున్నాను. దర్శకుల పనితనం ప్రశంసనీయం. ఈ సినిమా రిలీజ్ వరకు నేను, రాజశేఖర్ ప్రచారానికి పూర్తిగా సహకరిస్తాం' అన్నారు. శాంతి శ్రీహరి మాట్లాడుతూ 'తెలుగు ప్రేక్షకులు బావ(శ్రీహరి)ని గుండెల్లో పెట్టుకుని చూసుకున్నట్లే నా బిడ్డని చూసుకుంటారని ఆశిస్తున్నా' అన్నారు. రాజ్‌దూత్ మంచి కథ. సుదర్శన్, నాకు మధ్య వచ్చే సన్నివేశాలు నవ్వు తెప్పిస్తాయి. దర్శకులిద్దరూ చిత్రాన్ని పూర్తి స్పష్టతతో రూపొందించారు. టెక్నికల్‌గానూ సినిమా హైలైట్‌గా వుంటుంది. మాటలు, పాటలు, సంగీతం బాగా కుదిరాయి. వచ్చే నెలలో చిత్రాన్ని విడుదల చేయాలనుకుంటున్నాం' అన్నారు.

## నూతన చిత్రాలకు శ్రీకారం!



చంటి అడ్డాల

నవ్యమైన కథ,కథనాలతో రెండు నూతన చిత్రాల నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నట్లు ప్రముఖ నిర్మాత చంటి అడ్డాల తెలిపారు. కళా దర్శకుడిగా కెరీర్‌ను ఆరంభించిన ఆయన ఆ తర్వాత నిర్మాతగా మారి ప్రభాస్‌తో 'అడవిరాముడు', ఎన్టీఆర్‌తో 'అల్లరిరాముడు' వంటి భారీ చిత్రాలతో పాటు పలు చిత్రాలను నిర్మించారు. కాగా ఆదివారం (నేడు) ఆయన జన్మదినం. ఈ సందర్భంగా నూతన చిత్రాల విశేషాలను తెలియజేస్తూ 'త్రివిక్రమ్ శ్రీనివాస్ దగ్గర శిష్యరికం చేసిన హరిహరన్‌ను పరిచయ చేస్తూ ఓ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రాన్ని నిర్మించబోతున్నాను. అలాగే 'బొమ్మరిల్లు' భాస్కర్ దగ్గర పనిచేసిన సుబ్బు దర్శకత్వంలో మరో చిత్రాన్ని ప్లాన్ చేస్తున్నాను. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని విశేషాలు త్వరలోనే తెలియజేస్తాను' అని తెలిపారు.



మోహన్‌కృష్ణ

## 'చిరు' పుట్టినరోజున..

మోహన్‌కృష్ణ, హరిణిరెడ్డి జంటగా నటిస్తున్న చిత్రం 'గ్యాంగ్‌లీడర్'. 'మళ్ళీ మొదలవుతుంది రచ్చ' అని ఉపశీర్షిక. సీహెచ్ రవి కిషోర్ బాబు దర్శకత్వంలో సింగులూరి మోహన్‌రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మనీషా ఆర్ట్స్ అధినేతలు కిషోర్ రాఠీ, మహేష్ రాఠీ సమర్పణలో రూపుదిద్దుకుంటోన్న ఈ చిత్రం ఫస్ట్‌లుక్, మోహన్‌పోస్టర్‌లను ఇటీవల విడుదల చేశారు. ఈ సందర్భంగా కథానాయకుడు మోహన్‌కృష్ణ మాట్లాడుతూ 'నా పుట్టినరోజు సందర్భంగా సినిమా ఫస్ట్‌లుక్, మోషన్‌పోస్టర్‌ను విడుదల చేయడం సంతోషంగా వుంది. తప్పకుండా చిత్రం మెగాస్టార్ చిరంజీవి 'గ్యాంగ్ లీడర్'లా విజయం సాధిస్తుందనే నమ్మకం వుంది. ఆయన పుట్టినరోజు నాడు ఆగస్టు 22న చిత్రాన్ని విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నాం' అని తెలిపారు. సుమన్, తనికెళ్ల భరణి, 'రంగస్థలం' మహేష్, తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: మురళి, ఎడిటర్: నందమూరి హరి.

## ప్రేమ అంత ఈజీ కాదు



రవిచంద్ర, సాయి శ్రీవి, యుగా యుగేష్

రవిచంద్ర, యుగా యుగేష్, సాయి శ్రీవి నాయికానాయికలుగా నటిస్తున్న చిత్రం 'ఇష్క్ ఈజ్ రిస్క్'. రాజ్ కింగ్ దర్శకుడు. శేఖర్ మూవీస్ పతాకంపై ఎస్. చంద్రశేఖర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో చిత్రీకరణ జరుగుతోంది. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ 'హాస్యానికి పెద్దపీట వేస్తూ ఆద్యంతం వినోదాత్మకంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం. ప్రేమ రిస్క్ అని అనుకున్నత సులువు కాదని చెబుతూనే దానికి వినోదాన్ని మేళవించి చెప్పే ప్రయత్నం చేస్తున్నాం. మంచి టీమ్ కుదిరింది. సినిమా బాగా వస్తుందని, అందరిని ఆకట్టుకుంటుందనే నమ్మకంతో వున్నాం' అన్నారు. నిర్మాత మాట్లాడుతూ 'ఓ విభిన్నమైన కథకు హాస్యాన్ని జోడించి నిర్మిస్తున్నాం. ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంటుందనే నమ్మకముంది' అన్నారు. జీవా, చమ్మక్‌చంద్ర, తాగుబోతు రమేష్, నల్ల వేణు, బండ రఘు, మాధవి, జబర్దస్త్ పవన్ తదితరులు నటిస్తున్నారు.

# నిపుణ — విద్య ఉద్యోగ సమాచారం —

## బీఆర్‌వోలో 778 ఖాళీలు

పుణెలోని బోర్డర్ రోడ్డు ఆర్గనైజేషన్ (బీఆర్‌వో) వివిధ రీజియన్లలో ఖాళీగా ఉన్న మల్టీ స్కిల్డ్ వర్కర్ తదితర టెక్నికల్ పోస్టుల భర్తీకి అర్హులైన పురుష అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది.




- **పోస్టు పేరు:** మల్టీ స్కిల్డ్ వర్కర్
- **మొత్తం ఖాళీలు:** 778
- **విభాగాలవారీగా ఖాళీలు:** డ్రైవర్ మెకానికల్ ట్రాన్స్‌పోర్ట్-388, ఎలక్ట్రీషియన్-101, వెహికిల్ మెకానిక్-92, మల్టీ స్కిల్డ్ వర్కర్-197
- **సదరన్ రీజియన్‌లోని ప్రాంతాలు:** తెలంగాణ, ఏపీ, కర్ణాటక, తమిళనాడు, కేరళ, గోవా, పాండిచ్చేరి.
- **అర్హత:** గుర్తింపు పొందిన బోర్డు/సంస్థ నుంచి మల్టీ స్కిల్డ్ వర్కర్ పోస్టులకు పదో తరగతి, మిగతా కేటగిరి పోస్టులకు పదోతరగతితోపాటు ఆటో ఎలక్ట్రీషియన్, మెకానిక్ సర్టిఫికెట్ ఉండాలి. డ్రైవర్ మెకానికల్ ట్రాన్స్‌పోర్ట్ పోస్టులకు పదోతరగతి+ డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలి. నిర్దేశించిన శారీరక ప్రమాణాలు కలిగి ఉండాలి.
- **వయస్సు:** మల్టీ స్కిల్డ్ వర్కర్‌కు 25 ఏండ్లు, మిగతా కేటగిరిలకు 27 ఏండ్లకు మించరాదు. రిజర్వేషన్ అభ్యర్థులకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
- **పేస్కేల్:** మల్టీస్కిల్డ్ వర్కర్ పోస్టులకు లెవల్-1 ప్రకారం రూ. 18,000-39,900/-, మిగతా పోస్టులకు లెవల్-2 ప్రకారం రూ. 19,900-44,400/-
- **అప్లికేషన్ ఫీజు:** రూ. 50/-, ఎస్సీ/ఎస్టీ, పీహెచ్‌సీలకు ఫీజు లేదు
- **ఎంపిక:** ఫిజికల్ టెస్ట్, ప్రాక్టికల్ టెస్ట్, రాతపరీక్ష ద్వారా
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- **చిరునామా:** Commandant, GREF centre, Dighi camp, Pune - 411015
- **దరఖాస్తులకు చివరితేదీ:** జూలై 15
- **వెబ్‌సైట్:** www.bro.gov.in

## ఏఐఈఎస్ఎల్‌లో

**ముంబై (వెస్ట్రన్ రీజియన్)లోని ఎయిర్ ఇండియా ఇంజినీరింగ్ సర్వీసెస్ లిమిటెడ్ (ఏఐఈఎస్ఎల్) ఖాళీగా ఉన్న కింది పోస్టుల (తాత్కాలిక ప్రాతిపదిన) భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.**

- **పోస్టు పేరు:** యుటిలిటీ హ్యాండ్స్
- **మొత్తం ఖాళీలు:** 40 (జనరల్-23, ఓబీసీ-10, ఎస్సీ-4, ఎస్టీ-3)
- **అర్హత:** గుర్తింపు పొందిన బోర్డు నుంచి పదోతరగతితోపాటు లైట్ కమర్షియల్ ట్రాన్స్‌పోర్ట్ వెహికిల్ లైసెన్స్ ఉండాలి. ఎయిర్‌లైన్ ఇండస్ట్రీ/ఏవియేషన్ సెక్టార్‌లో పనిచేసిన అనుభవం ఉండాలి.
- **వయస్సు:** 2019 మార్చి 31 నాటికి 33 ఏండ్లకు మించరాదు.
- **పే స్కేల్:** రూ. 15,418/- (కన్సాలిడేటెడ్ పే)
- **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ద్వారా
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- **దరఖాస్తులకు చివరితేదీ:** జూన్ 24
- **వెబ్‌సైట్:** www.airindia.in

## సెయిల్‌లో మెడికల్ ఆఫీసర్లు

**స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సెయిల్) వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న మెడికల్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.**



- **మొత్తం ఖాళీలు:** 129 (మెడికల్ ఆఫీసర్/మెడికల్ ఆఫీసర్ (ఓహెచ్‌ఎస్)-70, మెడికల్ స్పెషలిస్ట్-59)
- **విభాగాలు:** పిడియాట్రిక్స్, ఆర్థోపెడిక్స్, జనరల్ మెడిసిన్, సర్జరీ, ఈఎన్‌టీ, స్కిన్ అండ్ వీడీ, రేడియాలజీ, పాథలాజీ, అనెస్థీషియా, సైకియాట్రీ, బ్లండ్ బ్యాంక్, పల్మనరీ మెడిసిన్, బయోకెమిస్ట్రీ, ఆప్తాల్మాలజీ, ప్లాస్టిక్ సర్జరీ, మైక్రోబయాలజీ.
- **అర్హత:** గుర్తింపు పొందిన యూనివర్సిటీ/సంస్థ నుంచి ఎంబీబీఎస్, సంబంధిత విభాగంలో డిప్లొమా/డిగ్రీ లేదా సర్టిఫికెట్, పీజీ డిగ్రీ/డీఎన్‌బీ ఉత్తీర్ణత. మెడికల్ ఫీల్డ్‌లో అనుభవం ఉండాలి. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాలో సభ్యత్వం నమోదు చేసుకోవాలి.
- **వయస్సు:** 2019 జూన్ 26 నాటికి 30 ఏండ్లు (మెడికల్ స్పెషలిస్ట్‌కు 37 ఏండ్లు) మించరాదు.
- **పే స్కేల్:** మెడికల్ ఆఫీసర్ పోస్టులకు రూ. 20,600-46,500/-, మెడికల్ స్పెషలిస్ట్‌లకు రూ. 32,900-58,000/-
- **దరఖాస్తు ఫీజు:** రూ. 700/-, ఎస్సీ/ఎస్టీ, పీహెచ్‌సీలకు రూ. 100/-
- **ఎంపిక:** ఆన్‌లైన్ టెస్ట్, ఇంటర్వ్యూ
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **దరఖాస్తులకు చివరితేదీ:** జూన్ 26
- **ఆన్‌లైన్ టెస్ట్:** జూలై 21
- **వెబ్‌సైట్:** www.sail.co.in

## బార్క్‌లో వర్క్ అసిస్టెంట్లు

**డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ పరిధిలోని బాబా అటామిక్ రిసెర్చ్ సెంటర్ (బార్క్) ఖాళీగా ఉన్న వర్క్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.**



- **మొత్తం పోస్టులు:** 74 (జనరల్-8, ఓబీసీ-62, ఎస్సీ-1, ఎస్టీ-1)
- **అర్హత:** పదోతరగతిలో ఉత్తీర్ణత.
- **వయస్సు:** 18 నుంచి 27 ఏండ్ల మధ్య ఉండాలి.
- **అప్లికేషన్ ఫీజు:** రూ. 100/-
- **ఎంపిక:** ప్రిలిమినరీ, అడ్వాన్స్‌డ్ పరీక్ష
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూలై 1
- **వెబ్‌సైట్:** https://recruit.barc.gov.in

## సదరన్ రైల్వేలో కొలువులు

**చెన్నై ప్రధాన కార్యాలయంగా పనిచేస్తున్న సదరన్ రైల్వే తాత్కాలిక ప్రాతిపదికన ఖాళీగా ఉన్న ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.**




- ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్/డీఈవో & డిజిటల్ ఆఫీస్ అసిస్టెంట్
- **మొత్తం పోస్టులు:** 95 (జనరల్-48, ఓబీసీ-26, ఎస్సీ-14, ఎస్టీ-7)
- **అర్హత:** బీసీఏ లేదా బీఎస్సీ (కంప్యూటర్ సైన్స్/ఐటీ) లేదా బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణత. ఎంఎస్ ఆఫీస్‌లో పరిజ్ఞానం ఉండాలి.
- **వయస్సు:** 18 నుంచి 28 ఏండ్ల మధ్య ఉండాలి. రిజర్వేషన్ అభ్యర్థులకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
- **దరఖాస్తు ఫీజు:** రూ. 500/- మహిళలు, ఎస్సీ/ఎస్టీ, పీహెచ్‌సీలకు రూ. 250/-
- **ఎంపిక విధానం:** కంప్యూటర్ బేస్డ్ టెస్ట్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **దరఖాస్తులకు చివరితేదీ:** జూన్ 30
- **వెబ్‌సైట్:**http://rrcmas.in


MYTHRI MOVIE MAKERS
8 వసంతాలు పూర్తి చేసుకున్న నమస్తే తెలంగాణ దినపత్రికకు
మా హృదయపూర్వక శుభాకాంక్షలు
BIG BEN CINEMAS
VIJAY DEVERAKONDA IN
Dear Comrade
Fight for what you Love
WRITTEN & DIRECTED BY BHARAT KAMMA
NAVEEN YERNENI Y RAVI SHANKAR MOHAN (CVM) YASH RANGINENI
SUJITH SARANG JUSTIN PRABHAKARAN SREEJITH SARANG RAMANJANEYULU
CHALASANI RAMARAO CHERRY ANIL YERNENI BALASUBRAMANYAM K V V
JAY KRISHNA G (MURALI) ASHWANTH RAJINI VAMSI SHEKAR
RELEASING ON 26TH JULY


INSPIRED BY TRUE EVENTS
MADHURAM MOVIE KREATIONS
జూన్ 14 విడుదల
విశ్వామిత్ర
రాజకిరణ్


RELIANCE
జూన్ 14 విడుదల
GAME OVER
(TELUGU)
#YouHaveSeenNothingLikeThis


DOLPHIN ENTERTAINMENT
A GEETHA FILM DISTRIBUTION RELEASE
WORLDWIDE RELEASE ON
JUNE 21ST
ఫస్ట్ ర్యాంక్ రాజు
విద్య 100% బుద్ధి 0%
PRODUCED BY MANJUNATH V KANDKUR
DIRECTED BY NARESH KUMAR HN (HOSAHALLI)
Cushy.com